




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 341 పేజీలు: 10+4 వెల: 6.50









## ప్రగతి ప్రదాతకు స్వాగతం

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఇంధన, రైల్వే, రోడ్లు, ఔషధ & పారిశ్రామిక రంగాలకు సంబంధించి **రూ. 2 లక్షల కోట్లకు పైగా** విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు & జాతికి అంకితం చేస్తున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈరోజు విశాఖకు విచ్చేస్తున్న...

## గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి

### ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి తరపున స్వాగతం!... సుస్వాగతం!!

### శంకుస్థాపన ప్రాజెక్టులు - అంచనా వ్యయం




పూడిమడక దగ్గర NTPC గ్రీన్ హైడ్రోజన్ హబ్
రూ. 1,85,000 కోట్లు



విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం - రూ. 149 కోట్లు



రోడ్ల నిర్మాణం/విస్తరణ (10 ప్రాజెక్టులు)
రూ. 4,593 కోట్లు




కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్
రూ. 2,139 కోట్లు

### ప్రారంభోత్సవం/జాతికి అంకితం



6 రైల్వే ప్రాజెక్టులు
రూ. 6,028 కోట్లు



నక్కపల్లి దగ్గర బల్క్ డ్రగ్ పార్క్
రూ. 1,877 కోట్లు



234.28 కి.మీ.ల రోడ్లు (7 ప్రాజెక్టులు)
రూ. 3,044 కోట్లు




323 కి.మీ.ల - 3 రైల్వే లైన్లు (2 రాయలసీమ ప్రాజెక్టులు)
రూ. 5,718 కోట్లు

**సాయంత్రం 4:45 గంటలకు**

విశాఖపట్నంలోని వేంకటాద్రి వంటిల్లు రెస్టారెంట్ నుండి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వరకు **రోడ్ షో**

**సాయంత్రం 5:30 గంటలకు**

ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో **భారీ బహిరంగ సభ**



## ప్రగతి బాటలో కలిసి నడుద్దాం... స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుకుందాం



మంగళవారం ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్

## పుస్తకాల బరువు తగ్గించండి..నాణ్యత పెంచండి!

### రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్య స్థాయిలో బాలలకు పుస్తకాల భారం తగ్గించి నాణ్యత పెంచేలా నూతన పాఠ్య ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. 2025-26 విద్యాసంవత్సరంలో కెజి నుంచి పిజివరకు పాఠ్యప్రణాళిక సమూల ప్రక్షాళనపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖాధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో 4గంటలకుపైగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఏపి మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యాలకనుగుణంగా సంస్కరణలు చేపట్టాలని అన్నారు. యూనివర్సిటీల్లో క్యూ ఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా, క్రెడిట్ ఫ్రేమ్ వర్క్, ఇంటర్న్ షిప్ లు ఉండాలన్నారు. యూనివర్సిటీల విసిల నియామకంలో అకడమిక్ ఎచీవ్ మెంట్స్, కరిక్యులమ్ డెవలప్ మెంట్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ స్ట్రాటజీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటయ్యే అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుల ఎంపికలో విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్లు, పాలసీ ఎక్స్ పర్ట్స్, రీసెర్చి నిపుణులకు స్థానం కల్పించాలన్నారు. విసిలు, అడ్వయిజరీ కౌన్సిల్ నియామకాలను మార్చినాటికి పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కరిక్యులమ్ రీస్ట్రక్చర్ సమయంలో సమర్థ ప్లాట్ ఫాం సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

వర్సిటీల్లో హాస్టళ్ల పనితీరును మెరుగుపర్చేందుకు వెబ్ బేస్డ్ మెనూ, సజెషన్ బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ, ఇన్నోవేషన్ యూనివర్సిటీ, ఐఐయుఎల్ఇఆర్ ల ఏర్పాటుపై చర్చ జరిగింది. యూనివర్సిటీల్లో ప్రస్తుతం 36శాతంగా ఉన్న గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియను 50శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని, చెలెనింగ్ స్కాలర్ షిప్ లకోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపికచేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ లో అకడమిక్ రోడ్ మ్యాప్, రివైజ్డ్ సిలబస్ - టెక్స్ట్ బుక్స్, అకడమి క్యాలండర్ రూపకల్పన న్యూ సబ్జెక్ట్ కాంబినేషన్, మార్కింగ్ ప్యాట్రన్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్లుగా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదన్నారు. మ్యాథ్య్ లో ఒకే పేపర్, బాటనీ, జువాలజీలు కలిపి ఒకేపేపర్ ఉండేలా మార్పులు చేయడంపై చర్చ సాగింది.

అదేవిధంగా సిబిఎస్ఇలో మాదిరి ఇంటర్నల్ మార్కుల విధానం అమలుపై చర్చించారు. అదేవిధంగా ప్రిఫైనల్ ఎగ్జామ్స్ ను జనవరికల్లా పూర్తిచేసేలా క్యాలండర్ రూపొందించాలన్నారు. సంస్కరణలు తెచ్చేటప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి విద్యారంగ నిపుణులు, ప్రజాప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. స్కూలు ఎడ్యుకేషన్ లో ఇప్పటివరకు అమలుచేస్తున్న ఓఎంఆర్ షీట్స్ ద్వారా కాకుండా డిజిటల్ ఎసెస్ మెంట్ విధానం అమలుకు అవకాశాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు.

దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరగడమేగాక ఖర్చు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిఓ నెం. 117కు ప్రత్యామ్నాయం విషయంలో ఎమ్మెల్యేలు, స్కూలు మేనేజ్ మెంట్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

ప్లేస్కూలు పాలసీపై కూడా సమావేశంలో చర్చసాగింది. పాఠ్యాంశాల్లో నైతికవిలువల అంశాలను ప్రవేశపెట్టడంతోపాటు సెమిస్టర్ వైజ్ గా వేర్వేరు టెక్స్ట్ బుక్స్ కాకుండా ఒకే పుస్తకాలు రెండుసెమిస్టర్ల పాఠ్యాంశాలు ఉండేలా రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించవచ్చని సూచించారు.

ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా డిఎస్సీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో విధివిధానాలపై సమావేశంలో చర్చించారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర పాఠశాల, ఉన్నత విద్య కార్యదర్శి కోన శశిధర్, కాలేజి ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కొత్త మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులూ! తప్పు చేయొద్దు

>> సోమశిల, కండలేరు జలాశయాలకు సైతం నీరు చేరుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలో కరువు ఉండదని పేర్కొన్నారు. ఒకప్పటి కరువు ప్రాంతంగా ఉన్న అనంతపురం నేడు కోనసీమ కంటే మెరుగ్గా ఉందని చెప్పారు.

**పార్టీకి సేవ చేసిన వారికే పదవులు:** తెలుగుదేశం పార్టీకి సేవ చేసిన వారికే తాను పదవులు కేటాయిస్తానని సిఎం చంద్రబాబునాయుడు సుస్పష్టం చేశారు. కార్యకర్తలకు ఆమోదయోగ్యమైన వారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు. పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేయడం తన బాధ్యత అన్నారు. పార్టీ పరంగా క్యూఆర్స్ విధానం అమలు చేశామని వారిలో బాగా పనిచేసిన వారికి తగు గుర్తింపు ఇవ్వడంతో పాటు కార్యకర్తలు ఆర్థికంగా బలోపేతం చెంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలుగుదేశంపార్టీ చరిత్రలో తొలిసారి కోటి సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. వీరందరికీ 5లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తాను కూడా పార్టీ అధినేతగా ఓ పక్కపార్టీని, మరోపక్క ముఖ్యమంత్రిగా పాలనను బ్యాలెన్స్ చేస్తున్నానని పేర్కొన్నారు.

**ప్రజలు ప్రయోగాలు చేయరాదు:** రాష్ట్ర ప్రజలు బాగా పనిచేసే నాయకుడిని అట్టిపెట్టుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అలా కాకుండా ప్రయోగాలు చేయరాదని సూచించారు. ప్రజలు ప్రయోగం చేసిన వైఎస్సార్సీపీ పాలనలో ఎలా విధ్వంసం జరిగిందో చూశారన్నారు. గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో రెండుసార్లు ముఖ్యమంత్రులను, దేశ ప్రధాని మోడీని సైతం ప్రజలు మూడోసారి గెలిపించారని గుర్తు చేశారు.

**కుప్పంపై ప్రత్యేక బాధ్యత:** ఎనిమిదిసార్లు తనను గెలిపించిన కుప్పంపై తనకు ప్రత్యేక బాధ్యత ఉందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పాన్ని దేశంలోనే మోడల్ చేయాలనేదే తన లక్ష్యమన్నారు. కుప్పం అభివృద్ధికి విజన్ 2029కు శ్రీకారం చుట్టామన్నారు. కుప్పం ప్రజల సమస్యల పరిష్కారంకై జన నాయకుడు పోర్టల్‌కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఎవరైనా సరే ఈ పోర్టల్‌కు సమస్యలు తీసుకొస్తే నమోదు చేసుకుని ఏ అర్జీని ఎన్నిరోజుల్లో పరిష్కరిస్తామో చెప్పేలా టెక్నాలజీ ద్వారా విస్తృతంగా వేదుడుతున్నట్లు పేర్కొన్నారు. తాము చేయగలిగిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కుప్పం ప్రజలకు విద్య, ఆరోగ్యంకై సాయం అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబంతోను మంచి సంబంధాలు పెట్టుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పార్టీల వివక్ష చూపమని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు,ఆర్టీసీవైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## ‘కృత్రిమ మేధ’లో కోటిమందికి శిక్షణ

>> ఇచ్చే శిక్షణ అడ్వాంటేజ్ ఇండియా పథకంలో రెండో విడతగా ఉంటుందని సత్యానాదెళ్ల స్పష్టం చేశారు. గత ఏడాదే కంపెనీ అడ్వాంటేజ్‌ను ప్రారంభించింది. 20 లక్షలమందికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై 2025 కల్లా శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించింది. ఇప్పటివరకూ 2.4 మిలియన్లమందికి శిక్షణ పూర్తిచేసామని, మిగిలినవారికి కూడా ఏడాదిలోపే శిక్షణ పూర్తిచేస్తామన్నారు. 65 శాతం శిక్షణ పొందినవారు మహిళలే ఉన్నారని, 74శాతం రెండు,మూడోశ్రేణి నగరాలనుండే వచ్చారన్నారు. భారత్‌లోని డేటాసెంటర్లలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్, ఎఐ ఇన్‌ఫ్రాను అభివృద్ధిచేస్తుందని, మొత్తం మూడు డేటాసెంటర్ రీజియన్లు ఉన్నాయని 2026 నాటికి నాలుగో కేంద్రం కూడా వాడుకలోకి వస్తుందన్నారు. దేశీయమైండ్‌స్ బట్టి కంపెనీ ఎఐ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తున్నదన్నారు. గిట్‌హబ్ ప్లాట్‌ఫామ్‌పై మాట్లాడుతూ ఆ హబ్‌లో 2028 నాటికి అతిపెద్ద డెవలపర్ కమ్యూనిటీని ఏర్పాటుచేసుకుంటామన్నారు. జెన్ఏఐ ప్రాజెక్టులు ఇప్పటివరకూ 30,594ప్రాజెక్టులకు సేవలందించామని,అమెరికా తర్వాత భారత్ మాకు అతిపెద్దప్రాజెక్టులున్న దేశం అని సత్యానాదెళ్ల అన్నారు.

## 10 నుంచి 19దాకా బడులకు సెలవులు

>> ఇతరకార్యక్రమాల హుషారు వాతావరణం ఉంటుంది.దేవాలయాలన్నీ భక్తజనంతో కోలాహలం ఉంటాయి.ఊరూ, వాడా పండుగ సందడి కన్పిస్తుంది.ఈ వాతావరణంలో స్కూల్ పిల్లలు తన్మయం చెందుతారు.అందుకే సంక్రాంతి సెలవుల కోసం ఎదురు చూసారు.అయితే ఈ ఏడాది సంక్రాంతి 10 రోజుల సెలవులు ఇవ్వనున్నారు.అందులో సాధారణ సెలవులున్నాయని విద్యార్థులు అంటున్నారు.వీటిని మరో రెండు,మూడు రోజులు పెంచాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.మరో పక్క ఈ నెల 20న బడులు తెరుచుకుంటాయి.2025 విద్యా సంవత్సరం సెలవుల జాబితాను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి ఇటీవలే విడుదల చేశారు. ఆ ప్రకారం 2025లో సెలవులు మొత్తం 23 సాధారణ, 21 ఆప్షనల్ (ఐచ్ఛిక) సెలవులు ఉన్నాయి. అవన్నీ కలిపితే మెత్తం ఈ ఏడాది 44 రోజులు సెలవులు రానున్నాయి. ఇదిలా ఉంటే ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్లో 4 ఆదివారం కావడం గమనార్హం. గణతంత్ర్య దినోత్సవంతో పాటు ఉగాది, శ్రీరామనవమి, మొహర్రం పండుగలు ఆదివారం వస్తుండడం విశేషం.



టిబెట్ సరిహద్దులో నేలమట్టమైన నిర్మాణాలు

## నేపాల్-టిబెట్ సరిహద్దులో వణికించిన భూకంపం

**కఠ్మాండు, జనవరి 7:** హిమాలయ దేశాలు నేపాల్-టిబెట్ సరిహద్దులను భారీ భూకంపం వణికించింది. మంగళవారం ఉదయం ఇక్కడ 7.1 తీవ్రతతో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ విపత్తు కారణంగా టిబెట్‌లో ఇప్పటివరకు కనీసం 126 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. మరో 130 మంది గాయపడినట్లు తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిమీ దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిమీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. కొన్ని క్షణాలుపాటు తీవ్రస్థాయిలో ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం తర్వాత టిబెట్ రీజియన్‌లో మరో రెండుసార్లు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటి తీవ్రత 4.7, 4.9గా నమోదనట్లు అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్రం ఉన్న టిబెట్ ప్రాంతంలో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం.

ఈ ప్రకంపనల ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపైనా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్, పశ్చిమబెంగాల్, బీహార్‌సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు సమాచారం. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. చైనాలో భూకంప తీవ్రత 6.8గా నమోదయింది. నేపాల్‌లో భారీ భూకంపాలు తరచూసంభవిస్తాయి. 2015ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా సుమారు 9 వేలమందిప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత భూకంప తీవ్రత రిక్టర్‌స్కేలుపై 7.1గా ఉందని అమెరికా జియాలాజికల్‌సర్వే సెంటర్ వెల్లడించింది. భూకంపం ఉదయం స్థానిక కాలమానంప్రకారం 9.5 గంటలకు సంభవించింది. 6.2 మైళ్లలోతున వచ్చిందని అంచనావేసారు. నేపాల్ రాజధాని ఖాట్మండుతోపాటు ఉత్తరభారతావనిలోని పలు ప్రాంతాల్లోప్రత్యేకించి బీహార్‌లోపలు ప్రాంతాలు వణికాయి. బీహార్‌లోని పాట్నా, మధుబని, షియోహార్, ముంగేర్, సమస్తిపూర్, ముజఫరాపూర్, కటిహార్, దర్భంగా, పశ్చిమ చెంపారన్, తూర్పు చంపారన్, మరికొన్ని జిల్లాలో భారత్‌నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో తీవ్రస్థాయి ప్రకంపనలు సంభవించాయి. ప్రత్యేకించి కతిహార్, పూర్నియా, షియోహార్, దర్భంగా సమస్తిపూర్‌లలోని ప్రజలు వీధుల్లోకి పరుగులు తీసారు. ఎవరెస్ట్ పర్వత ప్రాంతాలకు సంబందించి ఉన్న టిబెట్‌ప్రాంతంలోని అత్యున్నతస్థాయిలో ఇక్కడ 62 వేలమంది నివసిస్తున్నారు. ఇది చైనావైపునకు ఉంది. మంగళవారం సంభవించిన భూకంపం 200 కిలోమీటర్లమేర ప్రభావంచూపించింది. ఈభూకంపంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పూర్తిస్థాయిలో అన్వేషణ, రక్షణ చర్యలు జరగాలని ఆదేశించారు.

## నేడు ప్రధాని మోడీ విశాఖకు రాక

>> విశాఖ విమానాశ్రయానికి చేరుకొని రాత్రి 7.15గంటలకు విశాఖ నుండి విమానంలో భువనేశ్వర్ బయలుదేరి వెళతారని సీఎస్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 3గంటల పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ముఖ్యంగా వెంకటాద్రి వంటిళ్ళు రెస్టారెంగ్ ప్రాంతం నుండి సుమారు కిలోమీటర్ పొడవునా రోడ్డుషోలో పాల్గొని ఆం ధ్రా యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభావేదిక వరకు చేరుకుంటారని సిఎస్ తెలిపారు. అక్కడినుండే వర్చువల్‌గా విశాఖపట్నం రైల్వే జోన్ ప్రధాన కేంద్రం సహా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు, కృష్ణపట్నం ఇండస్ట్రీయల్ నోడ్, గుంటూరు-బిబినగర్, గుత్తి -పెండేకళ్ళు రైల్వే లైన్ల డబ్లింగ్ పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారన్నారు. 16వ నంబర్ జాతీయ రహదారిలో చిలకలూరిపేట 6లైన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేయడంతోపాటు పలుజాతీయ రహదార్లు, రైల్వే లైన్లను వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ వెల్లడించారు. వీడియో సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న డిజిపి ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఎస్పీజి సమన్వయంతో పోలీసు శాఖ తరపున కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ విశాఖనగరంలో ప్రధాని రోడ్డు షోలో సుమారు 80వేల మంది పాల్గొనేలా ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సభలో లక్షా 80వేల మంది పాల్గొనేలా ఏరా ట్లు చేస్తున్నట్లు వివరించారు. విశాఖ పోలీస్ కమీషనర్ ఎస్.బాగ్చి మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, ఇంటెలి జన్స్ ఐజి పిహెచ్‌డి రామకృష్ణ పాల్గొనగా వర్చువల్‌గా పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 769407
2nd Prize Rs.7000/- 02059
3rd Prize Rs.3500/-
07088 16968 18114 18663 45664
46873 57778 78346 82667 83060
4th Prize Rs.200/-
1819 2459 2831 3721 4523
5588 7171 8957 9154 9892
5th Prize Rs.100/-
0810 1193 1562 5052 5574
6306 6784 7960 8428 8474
6th Prize Rs.50/-
0162 1563 4345 5598 7439 9183
0171 1836 4392 5783 7499 9219
0176 1948 4439 5822 7537 9295
0181 2150 4502 5843 7553 9421
0182 2159 4515 6003 7901 9438
0277 2541 4598 6212 7907 9454
0382 2702 4614 6255 7924 9518
0716 2857 4738 6345 8033 9639
0767 2924 4896 6428 8044 9680
0783 2945 4938 6664 8087 9710
0831 3115 4969 6748 8127 9723
1042 3295 5180 6756 8142 9792
1290 3401 5221 6757 8691 9805
1411 3515 5242 6822 8699 9904
1421 3591 5301 7028 8733 9973
1480 3642 5329 7210 8811
1560 3752 5490 7265 8894

KUIL SERIES Dr No:28
1st Prize Rs.100000/- 339162
2nd Prize Rs.7000/- 00356
3rd Prize Rs.3500/-
33137 43444 44967 46054 54382
65819 70981 79886 90070 93206
4th Prize Rs.200/-
0014 0952 1130 1182 1234
1299 3064 3364 4979 5417
5th Prize Rs.100/-
0005 1712 2346 4817 4944
6306 6310 7457 8301 8777
6th Prize Rs.50/-
0139 1691 3171 4847 6241 8367
0239 1694 3201 4916 6319 8729
0317 1795 3384 4989 6779 8762
0495 1837 3433 4994 6845 8960
0535 1869 3596 5047 6855 9102
0555 1969 3617 5061 6859 9126
0703 2312 3747 5115 6972 9198
0744 2500 3882 5157 7119 9334
0835 2581 4075 5206 7131 9582
0908 2627 4100 5299 7501 9591
0956 2635 4132 5307 7615 9669
1122 2646 4154 5397 7683 9757
1345 2689 4424 5457 7871 9812
1558 2882 4450 5625 8030 9856
1634 2980 4465 5878 8079 9906
1655 3125 4501 5880 8197
1656 3145 4523 6045 8223

DEAR SERIES Dr No:28
1st Prize Rs.100000/- 982462
2nd Prize Rs.7000/- 81629
3rd Prize Rs.3500/-
05026 29494 38104 38282 43442
66186 78028 85739 99135 99572
4th Prize Rs.200/-
0184 1111 1727 4003 4877
7135 7143 7408 7455 9529
5th Prize Rs.100/-
0046 3061 3671 3810 4074
6054 7973 7985 8075 8498
6th Prize Rs.50/-
0121 1967 3403 5139 7108 8904
0231 2079 3510 5147 7112 8948
0264 2130 3634 5184 7173 8958
0551 2222 3893 5236 7252 9019
0590 2434 4036 5467 7485 9198
0681 2436 4106 5503 7569 9242
0725 2507 4119 5552 7807 9385
0800 2520 4145 5724 7832 9422
0871 2622 4155 5750 7964 9534
0931 2804 4182 5844 7968 9540
0942 2855 4233 5963 8292 9605
1140 2914 4330 6245 8473 9612
1266 2958 4503 6538 8516 9726
1415 3099 4813 6680 8537 9982
1518 3105 4890 6797 8592 9988
1552 3172 4993 6805 8765
1564 3186 5030 6989 8791

SINGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 735130
2nd Prize Rs.7000/- 68879
3rd Prize Rs.3500/-
03418 04283 16417 19558 28495
48421 55873 71827 81619 93396
4th Prize Rs.200/-
0547 1633 2520 3047 4071
5268 6132 8549 9525 9686
5th Prize Rs.100/-
0186 0574 1051 3915 4344
4365 4579 6900 7344 9783
6th Prize Rs.50/-
0085 1281 3206 4609 6268 8337
0165 1364 3370 4711 6284 8354
0259 1413 3521 4986 6322 8419
0338 1461 3563 5146 6484 8576
0369 1498 3760 5181 6603 8842
0416 1602 3788 5206 6680 9038
0451 1656 3819 5290 6875 9049
0476 1750 3837 5637 6908 9064
0504 1887 3879 5713 7311 9142
0759 1896 3966 5739 7376 9201
0847 2242 4021 5743 7459 9249
0852 2552 4087 5866 7846 9347
0856 2606 4092 5912 7948 9487
0985 2654 4176 6116 7964 9875
1023 2769 4264 6128 7974 9889
1122 3169 4339 6187 8035
1171 3174 4511 6236 8064

ROSA SERIES Dr No:28
1st Prize Rs.100000/- 477240
2nd Prize Rs.7000/- 71767
3rd Prize Rs.3500/-
03562 10650 17251 26452 27539
49528 58308 72190 90261 93710
4th Prize Rs.200/-
0456 1102 3096 3545 4874
5033 5535 5729 6746 7659
5th Prize Rs.100/-
0823 2608 2684 3856 5582
7198 7664 8860 9658 9740
6th Prize Rs.50/-
0108 1973 3732 5688 6936 8311
0137 2082 3769 5749 6957 8318
0174 2157 3791 5806 6964 8341
0277 2244 3915 5885 7224 8560
0352 2524 3943 6021 7256 8572
0494 2537 4061 6026 7303 8669
0495 2658 4155 6041 7391 8992
0626 2758 4379 6060 7418 9321
0940 2864 4475 6064 7519 9484
1287 3006 4651 6113 7533 9592
1448 3287 4784 6131 7572 9651
1520 3291 5068 6139 7583 9690
1562 3295 5104 6211 7668 9710
1674 3484 5110 6244 7839 9782
1825 3616 5223 6340 7871 9944
1848 3628 5300 6501 8109
1874 3722 5660 6755 8200

THANGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 314747
2nd Prize Rs.7000/- 50374
3rd Prize Rs.3500/-
05344 39965 43199 47362 73866
76413 79000 79195 89217 90241
4th Prize Rs.200/-
1657 1890 3000 3513 4915
5708 7690 8254 9107 9753
5th Prize Rs.100/-
0857 1231 2223 3672 3821
4831 5202 5358 7814 9689
6th Prize Rs.50/-
0103 1206 3552 4903 6402 7970
0208 1278 3585 4905 6460 7981
0273 1348 3942 5095 6492 8053
0347 2124 4085 5125 6574 8305
0422 2486 4139 5142 6684 8406
0446 2596 4225 5194 6732 8416
0470 2667 4315 5546 6803 8590
0512 2752 4378 5717 6816 8632
0552 3017 4404 5727 7033 9102
0554 3094 4436 5804 7288 9114
0612 3131 4537 6039 7289 9176
0805 3198 4588 6131 7291 9563
0919 3298 4596 6225 7454 9755
1020 3351 4654 6281 7701 9862
1069 3358 4666 6297 7719 9945
1134 3433 4687 6300 7740
1165 3539 4881 6372 7759

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 843266
2nd Prize Rs.7000/- 47135
3rd Prize Rs.3500/-
02094 12372 15457 49340 51366
51919 58019 64120 76495 78620
4th Prize Rs.200/-
0000 0014 0874 1589 2024
2295 3009 8115 8659 8783
5th Prize Rs.100/-
0456 0502 1309 1838 5004
5015 5978 7080 7634 9273
6th Prize Rs.50/-
0035 1492 2968 4787 6691 7880
0147 1496 3011 4885 6694 7922
0294 1542 3065 5083 6780 8028
0296 1688 3355 5159 6830 8101
0361 1736 3380 5200 6961 8262
0378 1878 3440 5491 6964 8466
0471 2013 3563 5764 7226 8469
0647 2108 3602 5821 7351 8503
0683 2116 3620 5980 7395 8624
0738 2122 3858 5992 7432 8842
0915 2202 3921 6018 7441 9016
0927 2285 3937 6033 7470 9306
1134 2365 3947 6169 7650 9351
1172 2545 4071 6244 7690 9544
1301 2587 4206 6314 7784 9947
1397 2635 4310 6507 7854
1421 2891 4628 6598 7861

KUMARAN SERIES Dr No:28
1st Prize Rs.100000/- 136671
2nd Prize Rs.7000/- 27191
3rd Prize Rs.3500/-
09954 19233 48281 49485 59168
59430 61880 75464 78883 99091
4th Prize Rs.200/-
0815 0983 1344 1450 1785
1812 4309 6214 7882 8372
5th Prize Rs.100/-
1933 2534 5179 6270 6884
7228 7719 8794 9796 9896
6th Prize Rs.50/-
0067 1502 2699 4434 6388 8102
0109 1592 2765 4607 6410 8157
0329 1611 2924 4751 6412 8199
0438 1614 2989 4791 6502 8217
0448 1705 3100 4828 6509 8229
0522 1710 3145 5012 6717 8390
0734 1958 3165 5071 6780 8632
0774 2021 3176 5121 7072 8679
0972 2122 3245 5339 7114 8716
0986 2133 3387 5401 7141 8726
1077 2154 3472 5506 7253 8896
1105 2402 3525 5673 7317 9256
1161 2404 3603 5818 7606 9833
1235 2418 3802 6049 7757 9863
1243 2419 3862 6145 7828 9965
1348 2603 4301 6250 7976
1495 2607 4407 6334 8066

SWARNALAXMI SERIES Dr No:28
1st Prize Rs.100000/- 449243
2nd Prize Rs.7000/- 84310
3rd Prize Rs.3500/-
16424 27712 38299 49682 51483
62631 73359 84946 95294 95740
4th Prize Rs.200/-
0576 1571 4916 5565 6171
6272 7063 8579 9071 9585
5th Prize Rs.100/-
0021 0462 0562 2246 3346
4189 6358 6388 8028 9100
6th Prize Rs.50/-
0107 1789 3517 5080 6826 8433
0231 1811 3569 5222 6891 8582
0245 2042 3611 5311 6897 8618
0361 2440 3613 5393 6976 8815
0410 2509 3634 5446 7059 8929
0520 2608 3805 5559 7123 9067
0566 2678 3891 5755 7148 9089
0696 2751 3977 5949 7210 9286
0702 2899 3987 6140 7321 9363
1073 2953 4449 6187 7551 9378
1163 2970 4600 6194 7575 9529
1250 2985 4612 6280 7802 9535
1311 2988 4677 6339 7929 9580
1449 3116 4770 6447 7982 9872
1731 3129 4803 6543 8182 9878
1738 3167 4950 6551 8285
1748 3263 5055 6814 8292

NALLANERAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 465717
2nd Prize Rs.7000/- 16771
3rd Prize Rs.3500/-
08972 29797 37587 43948 66727
68493 73179 77186 79600 92879
4th Prize Rs.200/-
0705 0736 1109 1672 2838
3459 5792 6230 6602 9211
5th Prize Rs.100/-
0918 1404 2663 5333 5353
5437 5790 6353 7232 9264
6th Prize Rs.50/-
0087 2212 3715 4889 6633 8440
0178 2368 3719 4944 6969 8548
0274 2375 4075 5080 7126 8751
0356 2404 4116 5151 7148 8892
0360 2505 4297 5287 7150 8897
0565 2572 4323 5317 7151 9015
0791 2578 4356 5563 7176 9027
0978 2652 4366 5672 7375 9225
1280 2931 4383 5744 7429 9435
1415 2968 4417 6007 7440 9477
1428 2980 4434 6044 7595 9729
1439 3107 4465 6206 7617 9747
1519 3480 4496 6293 7726 9817
1615 3523 4511 6344 7872 9884
1872 3526 4584 6435 8265 9958
1888 3607 4618 6455 8325
2122 3669 4786 6552 8344

VISHNU SERIES Dr No:28
1st Prize Rs.100000/- 642294
2nd Prize Rs.7000/- 53263
3rd Prize Rs.3500/-
06239 11751 14633 38402 54142
71523 74380 83120 93338 98089
4th Prize Rs.200/-
1109 1232 2194 3197 4386
4953 6050 7735 9676 9784
5th Prize Rs.100/-
0530 1266 1473 4679 4812
5684 8755 9183 9796 9828
6th Prize Rs.50/-
0006 1205 3735 5526 6817 8420
0035 1256 3826 5870 6820 8486
0243 1269 3847 5924 6959 8571
0253 1544 4005 6043 7115 8603
0264 1549 4075 6268 7243 8606
0273 1810 4233 6287 7451 8880
0312 1815 4260 6392 7499 8887
0399 2143 4359 6433 7651 8903
0402 2349 4550 6479 7656 9024
0532 2438 4593 6538 7721 9067
0635 2853 4598 6556 7733 9094
0774 2860 4630 6587 7751 9157
0799 2929 4839 6647 7901 9229
0878 3036 5202 6658 7956 9816
1054 3046 5207 6728 8248 9951
1071 3069 5250 6749 8285
1193 3730 5472 6761 8299

LION SERIES Dr No:28
1st Prize Rs.100000/- 859797
2nd Prize Rs.7000/- 61532
3rd Prize Rs.3500/-
15535 26268 37788 48227 48784
59482 72635 83686 94500 94697
4th Prize Rs.200/-
1892 2146 2909 4265 4373
5361 5455 6627 9460 9748
5th Prize Rs.100/-
1780 2147 2227 2428 4790
4853 4921 5106 7610 8353
6th Prize Rs.50/-
0033 1400 3146 4364 6779 8534
0041 1426 3156 4616 7001 8541
0194 1576 3320 4634 7018 8559
0197 1684 3495 4766 7033 8906
0247 2066 3644 5069 7080 8913
0475 2100 3663 5138 7092 9168
0503 2176 3669 5215 7414 9184
0605 2253 3675 5317 7522 9236
0610 2629 3750 5544 7632 9467
0806 2703 3773 5704 7720 9489
1003 2727 3788 5729 7749 9690
1238 2812 4036 5943 8052 9741
1242 2910 4059 6040 8146 9907
1253 3015 4103 6078 8379 9947
1268 3019 4208 6363 8385 9959
1283 3068 4274 6593 8513
1344 3120 4341 6741 8519



## రాష్ట్రానికి కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లు !

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండు రైళ్ల ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్ర మంత్రి పరిశీలనలో ఉన్నట్లు కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ “ ఎక్స్ ”వేదికగా వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త రైలు మార్గాల అంశంపై స్పందిస్తూ వచ్చే బడ్జెట్‌లో మచిలీపట్నం నరసాపురం, నరసాపురం కోటిపల్లి కొత్త రైల్వే లైన్లకు నిధులు కేటాయించే అవకాశం ఉందని పేర్కొన్నారు..వారణాసికి కొత్త రైలు ఏర్పాటు అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల మీదుగా ఇప్పటికే వందేభారత్ రైళ్లు సేవలు అందిస్తున్నాయి. ప్రయాణికుల నుంచి స్పందన మేరకు ఇటీవల మరికొన్ని కొత్త వందేభారత్ రైళ్ల కోసం ఏపీకి చెందిన ఎంపీలు రైల్వేమంత్రికి విన్నవించారన్నారు. దీంతో కూడా ప్రతిపాదనల్ని పరిశీలిస్తామని ఎంపీలకు హామీ ఇచ్చిన నేపథ్యంలో తాజాగా కొత్తగా మరో రెండు వందేభారత్ రైళ్లు తెరపైకి వచ్చాయి. నరసాపురం వారణాశి మధ్య కొత్త రైలు వచ్చే అవకాశం ఉందంటూ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ రైల్వే లైన్‌లతో పాటుగా వందేభారత్ రైళ్ల ప్రతిపాదనలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం నరసాపురం సికింద్రాబాద్ మధ్య వందేభారత్ రైలు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. త్వరలో భీమవరం -చెన్నై మధ్య మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. నరసాపురం మచిలీపట్నం మధ్య నడపనున్న కొత్త రైలు మార్గం పనులకు సంబంధించి డీపీఆర్ ఇప్పటికే సిద్ధంగా ఉందని వెల్లడించారు. పారిశ్రామిక అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా వందేభారత్ రైళ్లు నడపాలని రాష్ట్రానికి చెందిన ఎంపీలు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి విన్నవించారు. విజయవాడ నుంచి బెంగళూరు, విశాఖపట్నం నుంచి చెన్నై నగరాలకు వందేభారత్ రైళ్లను నడపాలని కోరగా ఈ మేరకు రైల్వేశాఖ కూడా ఆలోచన చేస్తోందని, వందేభారత్ స్లీపర్ రైళ్లను కూడా ఏపీలో నడిపే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైలు మార్గాలకు నిధులు మంజూరు చేయడంతో పాటు ఇప్పటికే ప్రారంభమైన పనులు వేగవంతం చేయాలని రైల్వేమంత్రిని కోరారు. ఈ సారి బడ్జెట్‌లో మరికొన్ని రైలు మార్గాలకు నిధులు కేటాయించే అవకాశం ఉందంటున్నారు.

## ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

>> 2.08 లక్షలమంది తొలి ఓటర్లు ఉన్నారు. జనవరి 17వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం ఉపసంహారణకు జనవరి 20వ తేదీగా నిర్ణయించింది. మంగళవారం నుంచే దేశరాజధానిలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నట్లు తెలుస్తోంది. రెండులక్షల యువ ఓటర్లు మొదటిసారి ఢిల్లీ ఎన్నికల్లో పాల్గొంటున్నారని సిఇసి తెలిపారు. పోలింగ్ మొత్తం ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అనేక కార్యాచరణలు అమలుచేస్తున్నామన్నారు. వయోవృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లుచేసామన్నారు. వారు ఎలాంటికష్టం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. 85 ఏళ్లకుపైబడిన వారు మాత్రం తమ ఓటు హక్కును ఇంటినుంచి వేసుకోవచ్చన్నారు. అప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తమ పార్టీ కార్యకర్తలందరినీ వారివారి ఏర్పాట్లలో ఉండాలని సూచించారు. కార్యకర్తలే మాకు కొండంత బలం అని ఇదే మనకు కీలకమైన సమయం అని ఆయన అన్నారు. ఈ ఎన్నికలు అభివృద్ధిపనులు, దూషణలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని కేజ్రీవాల్‌పేర్కొన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా మాట్లాడుతూ పోలింగ్ తేదీలను ఆయన స్వాగతించారు. అభివృద్ధిచెందిన ఢిల్లీని సృష్టించే పార్టీకి వేస్తారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ మహానగరం అన్నిరంగాల్లో అభివృద్ధిచెందేందుకు వీలుగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో శరవేగంగా కృషిజరుగుతున్నదన్నారు. కాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ తన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈవీఎంలలో అవకతవకలు ఉండవని కొట్టిపారేసారు. ఈవీఎంలు హ్యాకింగ్‌చేయడం అసంభవమని స్పష్టంచేసారు. అవకతవకలు జరుగుతున్నాయన్న ప్రతి ఫిర్యాదుపైనా విచారణ జరిపామని అవన్నీ నిరాధారమైనవేనని తేలిందన్నారు. ఇప్పటికే కోర్టులు 42సార్లు తీర్పులు చెప్పాయని సిఇసి ఈ సందర్భంగా గుర్తుచేసారు. ఈవీఎంలకు ఉపయోగించిన టెక్నాలజీ హ్యాకింగ్‌కు వీలులేని టెకాననలజీ అని ఆయన అన్నారు. అలాగే ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైనా సిఇసి స్పందించారు. ఆప్ బిజెపిలు రెండూ కూడా ఓటర్ల జాబితాలపై విమర్శలుచేసుకున్న సంగతి తెలిసిందే. వారికిష్టమైనవారిపేర్లను జోడించి వ్యతిరేకించేవారి పేర్లను తొలగించారని ఒకరిపై ఒకరు ఫిర్యాదులుచేసుకున్నారు. వీటిపైనా వచ్చిన ఫిర్యాదుల్లో వాస్తవం లేదని సిఇసి స్పష్టంచేసారు. ఓటర్లజాబితాలపరంగా ఎన్నికలసంఘం అత్యంత సంక్లిష్టమైన విధానాలను ఆచరిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ మూడోసారి ఎన్నికయిపాలన పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతుంటే కాంగ్రెస్, బిజెపిలు ఈసారి ఎలాగైనా పాగా వేయాలన్నలక్ష్యంతో ఎన్నికల్లో పోటీపడు తున్నారు. ఈఎన్నికల్లో ఇండియాకూటమి భాగస్వామే అయినప్పటికీ ఆప్, బిజెపిలపై కాంగ్రెస్ ఒంటరి పోరు చేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
నవమి మ.2.26
అశ్విని సా.4.29
వర్జ్యం : మ.1.32-3.02
దు.ఉ.11.59-12.44
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మీలో నిలకడ లోపించకుండా జాగ్రత్తలు తీసుకోండి. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**వృషభం :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు ఏవీ ఏర్పడవు. ధనలాభం.

**మిథునం:** కొత్త కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**కర్కాటకం :** చతురోక్తులతో సాగే కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**సింహం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఊహించని అవకాశాలు లాభిస్తాయి.

**కన్య :** కోర్టుకేసులు కీలకమైన మలుపు తిరుగుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**తుల :** ప్రముఖులను కలుసుకుని ఉపలబ్ధిని పొందుతారు. ఆరోగ్యం మెరుగు అవుతుంది.

**వృశ్చికం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. అన్నివిధాలుగా ప్రోత్సాహకరంగా వుంటుంది.

**ధనుస్సు:** చేపట్టిన పనులు చాలా వరకు విజయవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** ఆలోచనాధోరణిలో మంచి మార్పులు ఏర్పడుతాయి. వ్యాపారస్థులకు ఊరట లభిస్తుంది.

**కుంభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. శక్తికి మించి కష్టిస్తారు.

**మీనం :** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ ఉపయుక్తమైన ఖర్చులు కనబడుతున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

తాపులెట్ గతి గారందిలపై టెరిటరీస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 341 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్ ఆర్థికవృద్ధి 6.4శాతం మాత్రమే 5లో

కెనడా ప్రధాని రేసులో భారత్ సంతతి నేతలు




## ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

### 8న ఓట్ల లెక్కింపు

### షెడ్యూలు నప్రకటించిన సిఇసి

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీఅసెంబ్లీకి ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. బహుశా ఇవే నా చివరి ఎన్నికల నోటిఫికేషన్ అంటూ సిఇసి రాజీవ్‌కుమార్ ఛలోక్తులతో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును ప్రకటించారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5వ తేదీ పోలింగ్ జరుగుతుందని, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. ఫలితాలు కూడా వెనువెంటనే ప్రకటిస్తారు. మొత్తం 70 నియోజకవర్గాల్లో 12 నియోజకవర్గాలు రిజర్వుకేటగిరీలో ఉన్నాయి. మొత్తం 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. మొత్తం 1.55 కోట్లమంది ఓటర్లకు ఒకేదశలో పోలింగ్‌ను నిర్వహిస్తున్నారు. వీరిలో >>2

# అధికారులూ! తప్పు చేయొద్దు

### ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతా..

### రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

### పార్టీకి సేవ చేసిన వారికే పదవులు

### మేలోగా సంస్థాగత ఎన్నికలు: సిఎం చంద్రబాబు



మంగళవారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**కుప్పం, జనవరి 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకమైన సుపరిపాలన అందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో తాము హామీలు ఇచ్చామని, కార్యకర్తలు తమకు ఓట్లు వేయించారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని పేర్కొన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన అరాచకాలు, విధ్వంసాలకు పరాకాష్టగా నిలిచిందన్నారు. ఒక్కొక్కరిపై ఇరవై నుంచి ముప్పై అక్రమ కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో భూకబ్జాలు, 22ఎలో చేర్చడం, రికార్డులు తారుమారు చేశారన్నారు. తమ ప్రభుత్వం రీసర్వే ద్వారా రైతుల భూ సమస్యల కుపరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. త్వరలోనే తాను ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడ్తానని ప్రకటించారు. అధికారులు తప్పు చేయవద్దని సూచించారు.

**నదుల అనుసంధానం గేమ్ ఛేంజర్ :** రాష్ట్రంలో నదుల అనుసంధానం గేమ్ ఛేంజర్‌గా మారబోతోందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నీళ్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నదుల అనుసంధానంతో వృధాగా సముద్రానికి వెళ్లే 300టిఎంసిల నీటిని అందుబాటులో తేవాలనే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి - పెన్నా నదుల అనుసంధానం చేస్తే బలికచర్ల ద్వారా రాయలసీమలోని హంద్రీ-నీవా, గాలేరు-నగరి, నెల్లూరు జిల్లాలోని >>2



టిబెట్ ప్రాంతంలో భూకంపానికి పలు ఇళ్లు ధ్వంసమైన దృశ్యం

### నేపాల్-టిబెట్ సరిహద్దులో

# వణికించిన భూకంపం

### 126మంది మృతి, 130 మందికిపైగా తీవ్ర గాయాలు

### వందలాది ఇళ్లు నేలమట్టం

2లో



## 'కృత్రిమ మేథ'లో కోటిమందికి శిక్షణ

### భారత్‌లో భారీగా పెట్టుబడులు

### మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల

**బెంగళూరు, జనవరి 7:** భారత్‌లో టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధపై కోటిమందికి శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల స్పష్టంచేసారు. భారత్‌లో వచ్చే రెండేళ్లలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడులుపెడతామని, అలాగే 2030 నాటికి కోటిమందికిపైగా కృత్రిమ మేధపై శిక్షణ ఇస్తామని అంతేకాకుండా క్లౌడ్, యెఐ ఇన్ఫ్రాలపైనే తమ పెట్టుబడులు ఉంటాయని ఆయన స్పష్టంచేసారు. స్థానికంగా కంపెనీ కృత్రిమ మేధపై నిర్వహించిన ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భారత్‌ఎఐ ఫస్ట్ అన్న లక్ష్యంతో ఈపెట్టుబడులతో ముందుకు వచ్చామన్నారు. దీనివల్లప్రజలు, సంస్థలు కూడా దేశవ్యాప్తంగా విస్తృత ప్రయోజనాలు పొందగలుగుతాయన్నారు. భారత్ ఇపుడు శరవేగంగా కృత్రిమ మేధలో అభివృద్ధి చెందుతోందన్నారు. కంపెనీ >>2

## నేడు ప్రధాని మోడీ విశాఖకు రాక

### విశాఖ రైల్వేజోన్, గ్రీన్‌హైడ్రోజన్ హబ్ తదితర ప్రాజెక్టులకు శంకుస్థాపన

### ఎయు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సభ



**సచివాలయం, జనవరి 7,ప్రభాత వార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు విశాఖ పట్నం రానుండగా అందుకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు.ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు మంగళవారం మరోసారి రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన వీడియో సమావేశం ద్వారా సంబందిత శాఖాధి కారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన పటిష్టమైన ఏరాపట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విశాఖ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి వర్చువల్ గా సుమారు 20వరకు వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను చేయనున్నారని కావున సంబంధిత శాఖాధికారులు వారి వారి శాఖకు సంబంధించిన ఏర్పాట్లన్నింటిని పటిష్టంగా నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు.8వ తేది బుధవారం సాయంత్రం 4.15గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ విమానంలో విశాఖపట్నం చేరుకుని సాయంత్రం 4.45నుంచి 5.30గంటల వరక రోడ్డుషో లో పాల్గొంటారని సిఎస్ విజయానంద్ వెల్లడించారు.అనంతరం సాయంత్రం 5.30నుండి 6.45గంటల వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం సభా వేదిక వద్దనుండి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి సభలో మాట్లాడతారని తెలిపారు.సాయంత్రం 6.50 గంటలకు సభావేదిక నుండి బయలుదేరి >>2

## అదనంగా 7,200 సంక్రాంతి బస్సులు



### ఆర్టీసీ నిర్ణయం

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణీకులకు ఏపీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది.తెలంగాణ ,ఇతర ప్రాంతాల నుంచి ఏపీలోని వివిధ గ్రామాలకు వచ్చే ప్రయాణీకుల కోసం ప్రత్యేకంగా బస్సు సర్వీసులు నడుపుతుంది.పండుగ రద్దీ దృష్ట్యా 7,200 అదనపు బస్సులు నడపాలని ఏపీఎస్ ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నారు. బుధవారం నుంచి ఈ నెల 13వ తేదీ వరకు అదనపు బస్సులు నడపనున్నారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులను ఆర్టీసీ నడపనుంది.

బెంగళూరు నుంచి పలుచోట్లకు 375 బస్సులను తిప్పనున్నారు. విజయవాడ నుంచి 300 అదనపు బస్సులు నడపనున్నారు. తిరుగు ప్రయాణాలకు ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలు ఉండవని ఆర్టీసీ ఎండీ తెలిపారు. సాధారణ బస్సు ఛార్జీలే ప్రత్యేక బస్సుల్లో ఉంటాయన్నారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉందని, ఒకేసారి రెండువైపులా టికెట్ బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ ఇస్తామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేశామన్నారు. ఇదే సందర్భంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. గత ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా 4,484 ప్రత్యేక బస్సులను ప్లాన్ చేయగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా 5,246 బస్సులను సంస్థ నడిపింది. గత సంక్రాంతి అనుభవం దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ యాజ మాన్యం వెల్లడించింది. జనవరి 9వ తేది నుంచి 15వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ తెలిపింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ప్రధానంగా అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమండ్రి, రాజోలు,ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు,గుంటూరు,విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి.

## జెత్వానీ కేసు.. ఐపిఎస్‌లకు హైకోర్టులో ఊరట



**విజయవాడ,జనవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారులకు ఏపీ హైకోర్టు భారీ ఊరటను కల్పించింది. ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా తాతా, విశాల్ గున్నీలతో పాటు ఇబ్రహీంపట్నం మాజీ సీఐ హనుమంతరావు, అడ్వొకేట్ వెంకటేశ్వర్లుకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.ఈ కేసులో ఐపిఎస్ అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టివేయండ్ఠి అని సీఐడీ న్యాయస్థానాన్ని కోరింది. జెత్వానీ కేసులో ముందస్తు బెయిల్ ఇస్తే నిందితులు తమ అధికార బలంతో కేసులో సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని సీఐడీ హైకోర్టులో వాదించింది,ఈ క్రమంలో కాంతిరాణా తాతా,పీఎస్సార్ అంజనేయులు తదితరులు వేసిన పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. దీంతో సీఐడీ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ సరిత వేర్వేరుగా కౌంటర్లు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన హైకోర్టు నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ ముగ్గురు ఐపీఎస్ లను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

## 10 నుంచి 19దాకా బడులకు సెలవులు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాలల విద్యార్థులకు సంక్రాంతి పండుగ సంతోషాన్ని రాష్ట్ర ప్రభుత్వంతీసుకుని వచ్చింది.విద్యాసంస్థలకు 10 రోజులు సెలవులు ప్రకటించింది. 10నుంచి 19 వరకు పండుగ సెలవులు ఉంటాయని , పదిరోజులపాటు సెలవులు ప్రకటిస్తూ జనవరి 20న సోమవారం తిరిగి స్కూళ్లు ప్రారంభం అవుతాయని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో అతి పెద్ద పండుగ కావడంతో దేశ విదేశాల్లో స్థిర పడిన వారంతా సంక్రాంతికి స్వస్థలానికి రావడం ఆనవాయితీ. ఉద్యోగం, ఉపాధి, వ్యాపార రీత్యా ఎక్కడెక్కడో స్థిర పడిన వారంతా తిరిగి ఒక్క చోట కలుసుకుంటుంటారు. అందుకు తగ్గట్లుగానే బంధుమిత్రులంతా దాదాపు పదిరోజుల పాటు ఇక్కడే ఉండేలా ప్రణాళిక సిద్ధంచేసుకుంటారు. కోడిపందాలు, ఎడ్లపందాలు, గానభజనా >>2

## 18 నుంచి అట్టహాసంగా పక్షుల పండుగ

### మూడు రోజులు నిపుణులతో ప్రత్యేక సెమినార్లు, పారిశ్రామికవాడ శ్రీసిటీలో సమావేశాలు

**తడ, జనవరి 7 ప్రభాతవార్త:** నాలుగేళ్ల తర్వాత పులికాట్ సరస్సు తీరంలో పక్షుల పండుగ జరుపుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 పేరిట విదేశీ వలస విహంగాలపై విస్తృత ప్రచారం చేయడానికి పండగ నిర్వహిస్తోంది. 2001లో ఫ్లెమింగో ఫెస్టివల్ మొదలయింది. 20 ఏళ్ల పాటు జరిగిన ఈ పండగ గత నాలుగేళ్లుగా నిలిచిపోయింది. ప్రస్తుతం 2025లో రజతోత్సవ సంవత్సరంగా ఫ్లెమింగో ఫెస్టివల్ నిలిచిపోనుంది. ఒకప్పటి నెల్లూరు జిల్లాలో ఉన్న సూళ్లూరుపేట, పులికాట్ సరస్సు ప్రాంతాలు ప్రస్తుతం తిరుపతి జిల్లాలో కలిసి ఉన్నాయి. తిరుపతి జిల్లా అధికారుల ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి ఫ్లెమింగో ఫెస్టివల్ జరుపుతున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని దొరవారిసత్రం మండలం నేలపట్టు, సూళ్లూరుపేట మండలం అటకానితిప్ప, తడ మండలం భీములవారిపాలెం సందర్శకుల విహార కేంద్రాలు, సూళ్లూరుపేట పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ స్టాళ్ల ఏర్పాటుతో ఈ పండగ జరిపేవారు. అటు పక్షుల సందర్శన, బోటు షికారు, ప్రకృతి అందాలు తిలకించడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం, ఈ కారణంగా పులికాట్ సరస్సు, నేలపట్టు చెరువుల విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పడం ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రధాన ఉద్దేశాలుగా ఉన్నాయి.



ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను మంగళవారం పరిశీలిస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ తదితరులు

**ఈ సారి శ్రీసిటీలో కూడా..** తిరుపతి జిల్లా పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈసారి ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాలు విస్తృతం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌లు ఇప్పటికే శ్రీసిటీలోని పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. కేవలం వినోదం, విహారం, ఆహ్లాదం మాత్రమే కాకుండా విజ్ఞాన కార్యక్రమాలు, పులికాట్, నేలపట్టును సంరక్షించుకునే విధానంపై ప్రత్యేక సెమినార్లు నిర్వహించనున్నట్లు మంగళ వారం జిల్లా కలెక్టర్ తెలిపారు. తిరుపతిజిల్లా పరిధిలోని ఐఐటి, ఐసంల సహకారంతో ముంబాయిలోని పర్యావరణ శాస్త్రవేత్తలు, ఇతర ప్రముఖులను రప్పించి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో హెచ్‌ఎంపివి వైరస్ విస్తరించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఫ్లెమింగో ఫెస్టివల్‌కు అది అడ్డంకి కాబోదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. దాన్ని ఒక పాత వైరస్‌గానే భావించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ఈసారి ఫ్లెమింగో ఫెస్టివల్ జరుపతున్నామని, పర్యావరణం పరిరక్షణకు ప్రజలు సహకరించాలని పండగ జరుపుకోవాలని, అదేవిధంగా పులికాట్ సరస్సు, నేలపట్టులకు రక్షణగా తీర ప్రాంత గ్రామాల పరిష్కార వేదికగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ఉండబోతుందని స్పష్టం చేశారు.

## ఇరాన్‌లో 901 మందికి మరణ శిక్ష అమలు

5లో

## ఐదు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతి

**విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఐదు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఆ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఈ ప్రాజెక్టులను ఆమోదించింది. అనుసరణగా ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. దీంతో వీటికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కాకినాడ లో ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏఎం గ్రీన్ అమ్మోనియా లిమిటెడ్ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత అమ్మోనియా ఉత్పత్త ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది.

కాకినాడలో జాన్ కాకెరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ రెండు గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు అనుమతి. నంద్యాల వైఎస్సార్ జిల్లాల్లో 119 మెగావాట్ల పవన, 130 మెగావాట్ల సౌర, హైబ్రీడ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ఏర్పాటుకు క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్ కు అనుమతి. కర్నూలు జిల్లా పత్తికొండ వద్ద టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ 400 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అనుమతిని ఇచ్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

-జార్జి ఎలియట్

# వైరస్ కలవరం!

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. ఏ వైరస్ ప్రజారోగ్యంపై దాడి చేసేందుకు వస్తుందన్నా దాన్ని నియంత్రించేందుకు, నిరోధించేందుకు చర్యలు తీసుకోవాల్సిందే. ప్రభుత్వంసహా వైద్యనిపుణులు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాల్సిందే. కానీ జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. ప్రస్తుతం చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమో వైరస్) భారత్‌లోకి ప్రవేశించిందనే వార్తలు కలవరపరుస్తున్నాయి. చైనా పొరుగుననే ఉన్న మరికొన్ని దేశాలకు కూడా ఇది విస్తరిస్తున్నట్లు చెబుతున్నారు. శీతలప్రాంతం ఉన్న దేశాల్లో ఈ వైరస్ ఎక్కువగా విస్తరిస్తుందని, చైనాలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినప్పటికీ వైరస్ సోకుతూనే ఉన్నది. అదే వైరస్ తాజాగా భారత్‌లోకి విస్తరించింది. గుజరాత్, కర్ణాటక, తమిళనాడుల్లో తొలికేసులు గుర్తించారు. దీంతో దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. అయితే దీనిపైప్రజలు ఎంతమాత్రం ఆందోళన చెందవద్దని కేంద్రప్రభుత్వం చెప్తున్నది. బెంగళూరులోని ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకినట్లు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుర్తించారు. వాస్తవంగా మూడు నెలల ఆడశిశువును తొమ్మిది నెలల మగశిశువును శ్వాసకోశ సంబంధిత సమస్యలతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో హెచ్ఎంపీవీ ఉన్నట్లు సాధారణ ఆరోగ్య పరీక్షల్లో వెలుగుచూసింది. అయితేఅందులో మూడు నెలల చిన్నారి అప్పటికే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా మరొకరు కోలుకుంటున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. దేశంలో తొలి హెచ్ఎంపీవీ కేసులు ఇవేనని భారతీయ వైద్య పరిశోధనామండలి (ఐసిఎంఆర్) ప్రకటించింది. చెన్నైలో మరో ఇద్దరు శిశువులకు ఈ వైరస్ సోకినట్లు గుర్తించారు. జలుబు, జ్వరం,దగ్గు,తదితర అస్వస్థతలతో ఆస్పత్రిలో చేరినావీరికి నమూనాలు సేకరించి పరీక్షించగా బయటపడింది. ఇక రాజస్థాన్‌కు సంబంధించిన రెండు నెలల శిశువును గుజరాత్, అహ్మదాబాద్‌లో గత నెల చివరి వారంలో ఆస్పత్రిలో చేర్చగా నిన్నసోమవారం ఈవ్యాధి ఆ శిశువుకు సోకినట్లు వెలుగు చూసింది. ఈ శిశువుల కుటుంబ సభ్యులు ఎవరూ విదేశాల్లో పర్యటించిన దాఖలాలు లేవు. అయితే వీరికి ఈ వ్యాధి ఎలా? ఎక్కడ నుంచి సోకిందనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోతున్నది. వైద్యనిపుణులు కూడా దీనిపై ఇంకా స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. అయితే ఈ వైరస్ కొత్తదేమీ కాదని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి జెపి నడ్డా సోమవారం ప్రకటించారు. పరిస్థితిని ఆరోగ్యశాఖతోపాటు ఐసీఎమ్ఆర్, ఎన్‌సీడీసీ విభాగాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయని ఆయన వివరించారు. నిజానికి ఈ వైరస్‌ను 2001లోనే గుర్తించారని చాలా యేళ్లుగా ఇది ప్రపంచవ్యాప్తంగా సోకుతూనే ఉందని, గాలి,శ్వాస ప్రక్రియద్వారా వ్యాపిస్తుందని చెప్పారు. వీరూవారు అని లేకుండా అన్ని వయస్సుల వారికి ఇది సోకుతుందన్నారు. ముఖ్యంగా శీతాకాలం, వసంత రుతువు ప్రారంభంలో వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని ఇటీవల చైనాలో పెరుగుతున్నట్లు స్పష్టం చేశారు. కానీ మనదేశంలో శ్వాసకోశ వైరస్‌ల డేటాను సంబంధిత విభాగాలు సమీక్షించగా సాధారణ వ్యాధికారక వైరస్‌లలో ఏ విధమైన పెరుగుదల లేదని స్పష్టంచేశారు. అయినా దేశంలోని ఆరోగ్యవ్యవస్థలు,నిఘా నెట్‌వర్క్‌లు అప్రమత్తంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మరొకపక్క శ్వాసకోశ సంబంధిత సీజనల్ కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామాగ్రి, పడకలు,ఇతర వసతులతో ఆస్పత్రులు సిద్ధంగా ఉన్నాయని, కేంద్రఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ ప్రకటించారు. శీతాకాలంలో తగు జాగ్రత్తలు వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే ఈ వైరస్ గురించి సామాజిక మాధ్యమాల్లో రకరకాల వార్తలు వెలువడుతున్నాయి. కొందరు తెలిసీతెలియని మిడిమిడిజ్ఞానంతో వైద్యులమని చెప్పుకుంటున్నా కొందరు చేస్తున్న ప్రచారం అమాయకులను ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా కరోనా రక్కసి విజృంభించిన కాలంలో మొదట్లో పాలకులు అంతగా శ్రద్ధతీసుకోకపోవడం వల్ల అది విస్తరించి అదుపు తప్పిపోయింది. ఆనాడు ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈ రంగం, ఆ రంగం అని కాదు. అన్ని రంగాలపై ఆ ప్రభావం చూపింది. కరోనాపై యుద్ధం ముగిసిన తర్వాత ఆర్థికసంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలనే ఆందోళన అందరిలోనూ నెలకొన్నది. కరోనా కూడా చైనాలోని వ్యూహాన్ నగరంలో పుట్టి చాపకింద నీరులా ప్రపంచ దేశాలకు విస్తరించింది. 2020 జనవరి 20 నాటికి ఈరక్కసి జనంపై విజృంభించడంతో ప్రపంచానికి తెలిసింది. భారత్‌కు సంబంధించి మొట్టమొదటి కేసు జనవరి చివరి వారం కేరళ రాష్ట్రంలో బయటపడింది. ఇంతటి తీవ్రత చూపుతున్నదని ఆనాడు ఊహించలేకపోయారు. మార్చి మూడోతేదీ నాటికి కానీ ఆ వ్యాధి తీవ్రత గురించి కేంద్రం గుర్తించలేకపోయింది. ఢిల్లీలో జరిగిన సమావేశం తర్వాత నుండే చర్యలు చేపట్టి ఉంటే అంత భారీగా నష్టం జరిగేది కాదని వైద్యరంగనిపుణులు ఆనాడే అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలోకిప్రవేశించిన హెచ్ఎంపీవీ వైరస్ అంత ప్రమాదకారి కాదని వైద్యనిపుణులు పాలక పెద్దలు చెప్తున్నా కరోనా సృష్టించిన బీభత్సంతో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు,నకిలీ వైద్యులు రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. వారి బారినపడి అటు ఆరోగ్యంగా, ఇటు ఆర్థికంగా నష్టపోకుండా కాపాడడమేకాక ప్రభుత్వంలోని వైద్యరంగానికి మౌలిక వసతులను పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది.

> అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.
>
> 
>
> ఆస్కార్‌వైల్డ్

> పది రూపాయల ఆదాయానికి వందరూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.
>
> 
>
> బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు

### బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనాలి. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభదృష్టికి తీసుకురావాలి. సభలో ఎలానడుచుకోవాలో తమ పార్టీసభ్యులకే దిశానిర్దేశం చేయాలి. సభవెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూవారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి. అంతేకాని అధికారం పోగానే డీలా పడిపోయి శాసనసభ మొహం చూడకుండా ప్రజలను పట్టించుకోకుండా ఒక్కమాట మాట్లాడకుండా మౌనంగాఉండకూడదు. గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన వారెవ్వరు ఇలా లేరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సినిమా హీరోలు దేవుళ్లుకాదు

దైవ నామస్మరణ చేసినా గుడికి వెళ్లి ప్రదక్షిణాలు చేసినా పుణ్యం వస్తుంది. గుడిప్రాంగణంలో ప్రాణంవిడిస్తే మోక్షం లభిస్తుంది. అదే సినిమా హీరోలపై వ్యామోహంతో వారి సినిమాని మొదటిరోజే చూడాలని థియేటర్‌కి వెళితే అక్కడ గాయపడవచ్చు ప్రాణాలు పోవచ్చు. ఇప్పుడే కాదు దశాబ్దాల క్రితం కూడా తమ అభిమాన హీరో నటించిన సినిమా మొదటి రోజే చూడాలని థియేటర్‌కి వెళ్లి అక్కడ జరిగిన తొక్కిసలాటలో గాయపడినవారు ప్రాణాలు పోగొట్టుకున్న అభిమానులున్నారు. అంతేకాదు ఇద్దరు అగ్రహీరోలఅభిమానుల మధ్యతరచూగొడవలు జరుగుతుండేవి.

- మిథునం, హైదరాబాద్

### పాఠాలు నేర్చుకోవాలి

మొక్కవోని క్రమశిక్షణ, పట్టినపట్టును విడవకుండా ఉండడం, సినీ నటునిగా తనకు వచ్చిన పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, ఆ పాత్ర పోషణలో గొప్ప ఏకాగ్రతతో నడుచుకోవడం, నటునిగా,దర్శకునిగా ప్రయోగాలకు వెరవకపోవడం, నమ్మిన దానిని చివరికంతా ఆచరించడం, సామాజిక స్పృహను కలిగివుండడం, తనకు ఎంతో ఇచ్చిన సమాజానికి తనవంతుగా కొంతయినా చెల్లు వేయడానికి రాజకీయాలలోకి అడుగు పెట్టి పేద ప్రజలకు సేవ చేయడంఇవి తెలుగువారి ఆరాధ్యనటుడు,ఇదివరకటి అవిభాజ్యఆంధ్రప్రదేశ్‌కు మూడుసార్లుముఖ్యమంత్రి యన్.టి. రామారావు నుండి ఈ తరం నేర్చుకోవలసిన పాఠాలు.

-దిలీప్, మియాపూర్, హైదరాబాద్

### అంబేద్కర్ ఆత్మ క్షోభిస్తుంది

చట్టసభల్లో ఎలా ఉండకూడదో అలాఉంటున్నారు. ఏం చేయాలో అది చేయడంలేదు. సమావేశాలు ఎప్పుడూ జరిగినా సభ్యుల తీరుఇలానే ఉంటోంది. రాజ్యాంగంఏర్పడి 75 సంవత్సరాలు నిండిన శుభ సందర్భంలోనైనా వీరు సంయమనం పాటించలేదు. సభా మర్యాదను కాపాడలేదు. దేశ సమస్యలను ప్రస్తావించలేదు. ఇవేమీ చేయకుండా దశాబ్దాల క్రితం మరణించిన అంబేద్కర్ పేరును చర్చలోకి తెచ్చారు. ఆయన గురించి అవమానకరంగా మాట్లాడారు. ఇది చాలక నెహ్రూనే అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ అంటే గౌరవం లేదని వితండవాదం చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మానవాళి పై మరో వైరస్ ముప్పా?

ఐదేళ్లక్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ నీలినీడలు నేటికీ వెంటాడుతున్న తరుణంలో చైనా లో మరో ప్రాణాంతక వైరస్‌హ్యూమన్ మెటా న్యూమోవైరస్ (హెచ్.ఎం.పివీ) వణికిస్తోందంటూ ప్రచారం సాగుతోంది. ఇది కోవిడ్19 తరహా తీవ్ర ప్రాణాంతకమా లేక సాధారణ వ్యాధేనా అన్నది ఇంకా తేలక ముందే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు మాత్రం భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇది ఒక్క సారిగా ప్రపంచాన్ని చీకట్లోకి నెట్టేస్తున్నది. వ్యాధివ్యాప్తి చెందడం కన్నా దానిపై వదంతులు వ్యాప్తిచెందడమే చాలా గగుర్పాటు కలిగిస్తోంది. ఈ వైరస్ భాదితుల్లో సాధారణ జలుబు లక్షణాలే ఉంటాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు నుంచి స్రావాలు కారడం, గొంతునొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు గోచరిస్తాయి అంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ప్రైవేట్ బాటపడుతున్న విద్యాసంస్థలు

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేట్ బాటపట్టించడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తుండడం బాధాకరం. సర్కారు పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో ప్రమాణాలు క్షీణించేలా చేసి వాటిలో చదువుతున్న పిల్లలను ప్రైవేట్ బాట పట్టించడమే ధ్యేయంగా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది. ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాల్సింది పోయి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కొత్తగా దాదాపు 80 ప్రైవేటు,కార్పొరేట్ కాలేజీల ఏర్పాటుకు అనుమతులివ్వడం విద్యను ప్రైవేట్‌బాట పట్టించడమే ప్రభుత్వ లక్ష్యంగా వుంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

మనవి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పరీక్షలు శిక్ష కాదు.. జీవితంలో భాగమే!

**ఇతర పిల్లలతో పోల్చడం మానే యండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బందిపెట్టకండి. ఉత్తమ పుస్తకాలు, చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచేసౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తి సామర్థ్యా లను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయండి. పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపకశక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలనుచెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితంకాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోద్దాం, వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందిద్దాం.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మార్చి, ఫిబ్రవరి మాసాలు భారత్‌లో వార్షిక పరీక్షల సీజన్‌గా పరిగణించబడుతున్నది. విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మార్కులు, ర్యాం కులవేటలో తమతమ కృషిని కొనసాగిస్తారు. పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడి పెరుగుతుంది. మంచిఫలితాలు సాధిం చాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారు అవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచి స్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన నెగిటివ్ ఒత్తిడులు పరీక్షల్లో ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి. విద్యార్థులపై తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా పరీక్షల ఒత్తి డిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహతుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్న యువతలో 'పరీక్షల ఆందోళన' తార స్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకుల కన్న కొంతైనా మెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణ యోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తిసామర్థ్యాలకు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపై ప్రతికూల ప్రభావాలుపడడంతోపాటు గతంకన్నతక్కు వస్థాయిలో ఫలితాలు వస్తాయి. పరీక్షలంటే అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారితీస్తాయి. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణంగా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరు గుతుంది. పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం, వాంతులు, జీర్ణసంబంధ సమస్యలు, గుండెవేగం పెరగడం, శ్వాస మందగించడం, తలనొప్పి, కోపం పెరగడం, అధికబీపీ, ప్రతికూల ఆలోచ నలు వెంటాడడం, భయం దాడి (పానిక్ అటాక్) లాంటి అవలక్షణాలు కనిపిస్తాయి. భావోద్వేగ ఆందోళనవల్ల అభద్రతా భావం, తనశక్తిమీద నమ్మకం తగ్గడం, నిస్సహాయ స్థితి, ఏదోతెలియని లోపంవెంటాడడం, ప్రతికూలస్వయం భావనలు, అనవసర ఆలోచనలువెంటాడడం, నిరాశ నిస్పృహలు మేలుకొనడం లాంటి మానసిక ప్రతికూల లక్షణాలు బయటపడతాయి. వీటికి తోడుగా ఏకాగ్రతకు భంగం కలగడం, చంచలత్వం, వాయిదా వేసే ప్రవృత్తి పెరగడం, ఇతర సహచరులతో అనవసరంగా పోల్చుకోవ డం, నిద్రలేమి సమస్యలు ఉత్పన్నం కావడం సాధారణంగా కనిపిస్తుంది. రాబోయే పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. ఫలితాల పట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి. సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతాక్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తు ఉన్నాయో తెలుసుకోవడానికి స్వయం పరీక్షలు రాయాలి. చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటలకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘశ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. గత పరీక్షలో పొందిన మార్కుల కన్న ఎక్కువ రావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటి కన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన నడిపినట్లే అని నమ్మాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి. మనం చదివే చదువు



పై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తిపలకాలి. నా శక్తి వంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధింగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగుపరుచుకోగలను లాంటి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి. దినచర్యను నిర్ణయించుకొని, మధ్యమధ్య పాలులేదా టీ లాంటివని తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి. చదవడాన్ని వాయిదా వేయవద్దు. మధ్య మధ్య ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. చదువుతున్న పాఠంలోని ముఖ్యఅంశాలను అండర్‌లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్‌లు, లెక్కలు,దయాగ్రామ్స్, సూత్రాలు, సమీకరణాలు లాంటి అంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడం మంచిది. ఒకసారి రాస్తే పదిసార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి. కఠినమైన అందాలంటూ పక్కన పెట్టడం మంచిది కాదు. ప్రతిరోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి. అవసరమని భావించినప్పుడు మీకు ఇష్టమైన టీచర్ లేదా సలహాదారుతో మాట్లాడండి. చక్కెరలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి. పరీక్ష రోజున కనీసం 15 నుంచి 30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. ప్రోటీన్లు అధికంగా ఉన్న నట్స్,గింజలు, చేపలు లాంటి ఆహారం పరిమితంగా తీసుకోండి. అవసరమనించినప్పుడు కొద్దిపాటి నీరు తాగండి. పరీక్షకు ముందురోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగం కలిగిస్తాయి. పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్‌లు, ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష హాల్‌లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. పరీక్ష హాల్‌లో ఒత్తిడిపెరిగినట్లు అనిపిస్తే ఒకటి రెండు నిమిషాలు కళ్లు మూసుకొని,నిశ్శబ్దం పాటించి, దీర్ఘశ్వాసలుకొన్ని తీసుకొని వదలడం చేసిన తర్వాత మళ్లీ రాయడం మొదలు పెట్టండి. పరీక్షలో సమాధానాలు రాస్తున్నపుడు సమయపాలన పాటించండి. చివరి నిమిషాల్లో ఆందోళనలు పెరిగే పనులు చేయవద్దు. పరీక్షల్లో రాసేటప్పుడు ఇతరసహచరుల వైపు చూడవద్దు. మార్కులను బట్టి ఏప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర్ణయించుకోండి. కనీసం 10 నుంచి 15 నిమిషాల ముందు రాయడం పూర్తిచేసి, ఏం రాసామో, ఎలా రాసామో పేపర్‌ను తిరగేసి పరిశీలించండి. ఒకటి రెండు చిన్నప్రశ్నలకు సమాధానాలు సరిగ్గా రాయకపోయినా దాని గురించి అనవసర ఆందోళన చెందితే రాబోయే పరీక్షలపై దాని ప్రతికూల ప్రభావం పడుతుందని మరువరాదు. నీపై నీకు నియంత్రణ ఉండే విధంగా చూసుకోవాలి. పరీక్ష పూర్తి అయినతర్వాత ఎలా రాసామో అంచనా వేయవచ్చు గాని, అతిగా దాని గూర్చి ఆలోచించవద్దు. పరీక్షల పట్ల ఆశావహ ఆలోచనలు మెరుగైన ఫలితాలను అందిస్తాయని, నేను మంచిగా రాయగలను, ఉత్తమ ఫలితాలను సాధించగలనూ అనే ఆలోచనలు మన ప్రతిభకు ఊతంఇస్తాయి. శక్తి వంచన మేరకు కృషిచేయడం, పరీక్షలను చక్కగారాయడం, ఫలితాల పట్ల ముందే అతిగా ఆశలుపెట్టుకోవడం మానండి. ఆత్మవిశ్వాసం పెంచేవిధంగా మన మీద మనకు నమ్మకం కలిగి ఉండాలి. తల్లితండ్రులు పిల్లలను అనవసర ఆందోళనలకు గురి చేయవద్దు. శక్తికి మించిన భారాన్ని మోపవద్దు. సమతుల ఆహారం ఇవ్వండి. ఇతర పిల్లలతో పోల్చడం మానేయండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బందిపెట్టకండి. ఉత్తమ పుస్తకాలు, చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచేసౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తి సామర్థ్యాలను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయండి. పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపకశక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలనుచెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితంకాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోద్దాం, వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందిద్దాం. ●

# నిరుద్యోగుల సమస్యలు తీర్చలేరా?

శ్రవణ్ కుమార్ నల్ల

మన దేశంలో మిగతా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, నీళ్లు,నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్క చేయకుండా, ప్రాణాలని పనంగా పెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రము ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి,అది వారి హక్కు కూడా. కానీ ఈ పదేళ్లలో సొంత రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, అసంతృప్తినీ, ఆందోళలనీ ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ప్రజాప్రభుత్వం ఉద్యోగాల భర్తీనీ అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, ఉద్యోగాల భర్తీవైపు అడుగులు పడాలని నిరుద్యోగులు ప్రజాప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగులదే కీ రోల్ అని ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కూడా ప్రభుత్వం గుర్తించడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల గౌరవాన్ని పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పదే పదే మాది నిరుద్యోగుల ప్రభుత్వంఅని, మా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2లక్షల ఉద్యోగాలు,జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగా జాబ్ క్యాలెండరు అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. టీజీపిఎస్సీ ఛైర్మన్ పదవీ కాలం పూర్తి కాకముందే కొత్త ఛైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థలకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించడంతో పాటు వసతి సౌకర్యం కల్పించాలి. యేండ్లకేండ్లు ఉద్యోగాల భర్తీ జరగకుండా, ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ కోర్ట్ మెట్లు ఎక్కకుండా, ఎటువంటి పొరపాట్లు లేకుండా, స్పష్టంగా జాబ్ క్యాలెండరులో పెట్టిన తేదీల ప్రకారం వేగంగా ఉద్యోగాలని భర్తీ చేయాలి. అదేవిధంగా నిరుద్యోగులకి ఇచ్చినమాట ప్రకారం నిరుద్యోగభృతి 4000 రూపాయలని వెంటనే ప్రభుత్వం అందివ్వాలి. అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడిబెట్టడం న్యాయమేనా? నిరుద్యోగులంటే అంత చిన్నచూపా, అవమానకారంగా అప్పులతో నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వ గౌరవాన్ని పెంచుతుంది. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పోరాడారు కదా, కొట్లాడారు కదా? అప్పుడు మీరు అప్పులుతో ఉద్యోగాలని ఏందుకు ముడిపెట్టలేదు? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీ చేయాలి. ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యే ముందు రోజు వరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. తెలంగాణ బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలని, ప్రోత్సహాకాలని అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నియామకాల కోసం కాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకి దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమయినా సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందివ్వాలి. పరిశ్రమలు కోరుకుంటున్న, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్య వ్యవస్థని మార్చాలి. అదేవిధంగా బిజినెస్ చేసుకునేందుకు తెలంగాణ బిడ్డలకి ఉదారంగా రుణలని ప్రభుత్వం అందించినప్పుడే కొలువుల తెలంగాణ అవతరిస్తుంది. ●

# సవాళ్ల ఊబిలో వస్త్ర పరిశ్రమ

డా. సునీల్ కుమార్ పోతన

ప్రపంచ, స్థానిక ఆర్థిక రంగాల వృద్ధికి వస్త్ర ఉత్పత్తి రంగం ముఖ్యమైనది. లక్షల కొద్దీ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అధిక ఆదాయాన్ని కలిగిన రంగంగా గుర్తింపుఉంది. సాంకేతిక పురోగతులు,వాతావరణ మార్పులు, మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలతోసహా అనేక సవాళ్లను వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటోంది. ఆర్థిక వృద్ధి, ఉపాధికి గణనీయంగా వస్త్ర పరిశ్రమ దోహదపడుతుంది. సామాజిక, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి వస్త్రపరిశ్రమ సంస్థలపై ఒత్తిడి పెరుగుతోంది. పారిశ్రామిక వ్యూహాలు, విధానాలు, సమ్మిళిత పద్ధతిలో అభివృద్ధి చేసినప్పుడు పెట్టుబడులు పెరుగుతాయి. పని పరిస్థితులు, నైపుణ్యాలు, పర్యావరణ పరిరక్షణ, మానవ, శ్రామిక హక్కుల సాక్షాత్కారాన్ని అభివృద్ధి చేస్తే కొత్త ఆవిష్కరణలను అందుబాటులోకి వస్తాయి. వస్త్రరంగం సమస్యల పరిష్కారానికి సభ్యుల సహకారంతో ప్రపంచ టెక్స్‌టైల్స్ విధానం రూపొందించేందుకు ఐక్యరాజ్య సమితి ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం (యూఎన్ఈపి) ముందుకు వచ్చింది. ప్రతికూల పర్యావరణ ప్రభావాలను ఎదుర్కోవడానికి వనరుల సామర్థ్య వినియోగంలో వృత్తాకార సూత్రాలతో రూపొందించిన విధానాలను అమలు చేయాలి. ఇవి పరిశ్రమకు ఆర్థికంగా లాభదాయకంగా, వినియోగదారులకు తగినంత ఆకర్షణీయంగా ఉండాలి. వినియోగం, ఉత్పత్తిని సమతుల్యం చేయడానికి స్థిరమైన మార్గాలను కనుగొనాలి. మన దైనందిన జీవితంలో వస్త్ర పరిశ్రమ ఇమిడిపోయింది. మానవ సంక్షేమానికి అవసరమైన ఉత్పత్తులను అందిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచంలోని రెండు శాతం నుంచి ఎనిమిది శాతం కర్బన ఉద్గారాలను వస్త్ర పరిశ్రమ రంగం విడుదల చేస్తోంది. మహాసముద్రాలలో తొమ్మిది శాతం మైక్రోప్లాస్టిక్ కాలుష్యానికి బాధ్యత వహిస్తుంది. బట్టలకు రంగువేసే సమయంలో స్థానిక జలమార్గాలలోకి ప్రమాదకర రసాయనాలను విడుదల చేస్తోంది. జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థ నాణ్యతపై ఇది ప్రభావం చూపుతోంది. బట్ట రూపకల్పన, ఫైబర్, ఫాబ్రిక్, వస్త్ర ఉత్పత్తి దశలలో వెలువడే కాలుష్యం, వ్యర్థాల నిర్వహణకు సమగ్ర సమన్వయ విధానం అవసరం. రీసేల్, రెంటల్, రిపేర్, రీమేకింగ్ వస్త్ర వ్యాపార నమూనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 700 బిలియన్ల అమెరికా డాలర్లను పొదుపు చేయవచ్చు. జీవ వైవిధ్య అనుకూల విధానాలను అనుసరిస్తే ప్రమాదకర రసాయన వినియోగంతో సహా కాలుష్య ప్రభావాలను తగ్గించవచ్చు. సంవత్సరానికి 215 ట్రిలియన్ లీటర్ల నీటిని వస్త్ర పరిశ్రమ వినియోగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో చాలామంది మహిళలున్నారు. సామాజిక, పర్యావరణ అభివృద్ధి సూచిక



లపై ఫ్యాషన్ రంగంలోని నిలకడలేని పద్ధతులు ప్రభావాలను చూపుతాయి. మార్కెట్‌లో దాదాపు 30శాతం వస్త్రాలు ఎప్పుడూ అమ్ముడుపోవు. సెకండ్ హ్యాండ్ మార్కెట్లోకి తిరిగి ప్రవేశపెట్టడానికి ఒక మార్గాన్ని కనుగొనగలిగితే లేదా మార్కెట్లో ఉంచిన వస్త్రాల మొత్తాన్ని కూడా తగ్గించగలిగితే, అది తక్కువ ప్రాథమిక వనరుల వినియోగానికి కూడాదోహదం చేస్తుంది. ప్రస్తుతం వృధావస్త్రాలలో 15శాతంమాత్రమే రీసైక్లింగ్ కోసం సేకరిస్తున్నారు. వాటిలో కేవలం ఒకశాతం మాత్రమే కొత్త దుస్తులలో రీసైకిల్ చేయబడుతున్నాయి. భారతదేశ జాతీయ స్థూల ఉత్పత్తిలో రెండుశాతం, ప్రపంచ వాణిజ్యంలో నాలుగుశాతం వాటాను భారత వస్త్ర పరిశ్రమ కలిగి ఉంది. వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్‌తో 2030 నాటికి భారతదేశంలో వస్త్రఉత్పత్తి 7.2 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. ముడి పదార్థాల సరఫరాలో కొరత. కాలుష్య సమస్యల కారణంగా చైనా, యూరప్‌లోని కొన్ని యూనిట్లు మూసివేయబడ్డాయి. దీని కారణంగా ఇతర అంశాలు ముడి పదార్థాలను ప్రభావితం చేస్తున్నాయి. అనూహ్య మార్కెట్ పరిస్థితులు, వాతావరణం, విధానాలు మొదలైనవి ముడిసరుకు ఖర్చులు పెరగడానికి దారితీస్తున్నాయి. భారతదేశంలోని వస్త్ర పరిశ్రమలో మౌలిక సదుపాయాలు తక్కువ ఉన్నాయి. ఇతర ఆసియా దేశాల కంటే వెనుకబడి ఉంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిల్లో మారుతున్న ప్రభుత్వ విధానాలు, వడ్డీ రేట్లు, కార్మికుల జీతాలను పెంచడం వంటివి వస్త్ర పరిశ్రమలో పెను సవాళ్లుగా మారాయి. భారతదేశంలో బెంగళూరు, ముంబై, తిరుపూర్, న్యూఢిల్లీ వంటిప్రదేశాలలో వస్త్ర పరిశ్రమల కేంద్రాలున్నాయి. తక్కువ ధరతో సహేతుకమైనమంచి నాణ్యతతో ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. సాంకేతికత ఉపయోగంలో భారతీయ వస్త్ర పరిశ్రమ వెనుకబడి ఉంది. భారతదేశంలోని వస్త్రపరిశ్రమ విధానం, ప్రణాళిక, అభివృద్ధి, ఎగుమతి, నియంత్రణ మారాలి. అత్యంత పోటీతత్వ ఎగుమతి మార్కెట్‌లో గ్లోబల్ స్టాండర్డ్స్‌నుఅందుకోవడంలో భారతదేశం విఫలమవుతోంది. చైనా, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాలు తక్కువ ధరల వస్త్ర మార్కెట్‌లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన పోటీని ఇస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తయారు చేయబడిన అన్ని రసాయనాలలో, సుమారు 25 శాతం వస్త్రాలలో, వస్త్ర పరిశ్రమలోనే ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోని 42శాతం వస్త్ర రసాయనాలను చైనా ఉపయోగిస్తుంది. రసాయనాలతో టెక్స్‌టైల్ పరిశ్రమలోని కార్మికులు పలు రకాల క్యాన్సర్‌ల బారిన పడుతున్నారు. మెదడు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తోపాటు చర్మానికి, ఇతర తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలకు దారితీస్తుంది. వస్త్రాల నుండి మైక్రోప్లాస్టిక్‌లలో ఎక్కువ భాగం మొదటి కొన్ని వాష్‌ల సమయంలో విడుదలవుతాయి. సింథటిక్ ఉత్పత్తులను కడగడం వల్ల ప్రతి సంవత్సరం సముద్రాల అడుగున అర మిలియన్ టన్నుల కంటే ఎక్కువ మైక్రోప్లాస్టిక్‌లు పేరుకుపోతున్నాయి. కొత్త వ్యూహాలలో వస్త్రాలు అద్దెకు ఇవ్వడానికి కొత్త వ్యాపార నమూనాలను అభివృద్ధిచేయాలి. తిరిగి ఉపయోగించడం,రీసైక్లింగ్‌ను సులభతరం చేసే విధంగా ఉత్పత్తులను రూపొందించాలి. ఎక్కువ కాలం ఉండే మంచి నాణ్యత గల దుస్తులను కొనుగోలు చేసేలా వినియోగదారులను ఒప్పించాలి. ●

## కెనడా ప్రధాని రేసులో

# ఇద్దరు భారత సంతతి నేతలు!



**టొరంటో, జనవరి 7:** కెనడాలో రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామాచేస్తున్నట్లుప్రకటించిన తర్వాత లిబరల్‌పార్టీ నాయకత్వం ఇపుడు కొత్తప్రధాని రేసులో నేతలపేర్లనుపరిశీలిస్తోంది. అలాగే లిబరల్‌పార్టీ అధ్యక్షపదవికి కూడా తాను రాజీనామాచేస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. ఈరేసులు ప్రస్తుతం ఇద్దరు భారతసంతతి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. కొత్తనేతలను పార్టీ ఎన్నుకున్న తర్వాత పార్టీ అధ్యక్షపదవికి, ప్రధాని పదవికి రాజీనామాచేయాలని అనుకుంటున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఆయన సా నంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నం అయింది. ఈ క్రమంలో ప్రధాని రేసులో లిబరల్‌పార్టీ నాయకులు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీబ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీక్లార్క్‌తో పాటు భారత సంతతి ఎంపిలు అనిత ఆనంద్, జార్జ్‌చాహల్‌పేర్లు వినిపిస్తున్నాయి. తమిళ పంజాబీ మూలాలున్న 57 ఏళ్ల అనితా ఆనంద్ ఆక్స్ ఫర్డ్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. 2019లో ఓక్‌విల్లేనుంచి ఎంపిగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్‌లో చోటు సాధించారు. 2019నుంచి 2021 వరకూ ప్రజాసేవల మంత్రిగా పనిచేసారు. ఆ తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగాను పనిచేసారు. ఆమె రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజిని ప్రకటించారు. గతనెలలో మంత్రివర్గ పునర్‌వ్యవస్థీకరణ తర్వాత రవాణా అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు. అనిత తండ్రి తమిళ నాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబీ మూలాలున్నవారు. అలాగే భారత సంతతికి చెందిన జార్జి చాహల్ ప్రస్తుతం హౌస్‌ఆఫ్ కామన్స్ సభ్యుడిగా ఉన్నారు. సహజవనరులపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీకి ఆయనే నాయకత్వం వహించారు. సిక్కుల కాకస్‌కు అధ్యక్షుడిగా ఉన్నారు. చాహల్‌ను లిబరల్‌పార్టీ లెజిస్లేటివ్‌కాకస్ తాత్కాలికనేతగా నియమించింది. దీనితో ఆయన పార్టీనాయకుడిగా గెలిచినా ప్రధాని పదవి ఆధిరోంచేందుకు వీలుండదు. మరి వీరందరిలో లిబరల్‌పార్టీ ఎవరిని నేతగా ఎన్నుకుంటుందనేది ఉత్కంఠగా మారుతోంది.

## ప్రశాంత్‌కిశోర్ ఆసుపత్రికి తరలింపు



**పాట్నా, జనవరి 7:** బీహార్ పబ్లిక్‌సర్వీస్ వ్యవహారంలో ఎన్నికల వ్యూహకర్త జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి అదుపులోకి తీసుకున్న తర్వాత ఆయన్ను షరతులులేని బెయిల్‌పై విడుదలచేసారు. నాలుగురోజులపాటు నిరాహారదీక్ష చేయడంతో ప్రశాంత్‌కిశోర్ ఆరోగ్యంక్షీణించిందని ఆయన్ను పాట్నాలోని ఆసుపత్రికి తరలించినట్లు ఆరోగ్య,పోలీస్ శాఖలుప్రకటించాయి. బిపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆపరీక్షలను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ ప్రశాంత్‌కిశోర్ జనవరి 2నగాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్షచేపట్టారు. గత రెండు వారాలుగా బిపిఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వంలో కదలికరాలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ప్రశాంత్‌కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయన్ను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతోప్రశాంత్ తిరసనకరించారు. దీనితో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. తర్వాత కోర్టు షరతులులేని బెయిల్‌మంజూరు చేయడంతో సోమవారం రాత్రి జైలునుంచి విడుదలయ్యారు. దీక్షను భగ్నం చేసిన తర్వాత ఎక్కడికి తీసుకెళుతున్నారన్న సమాచారం పోలీసులు తనకు చెప్పలేదని ప్రశాంత్‌కిశోర్ ఆరోపించారు. ఉదయం 5నుంచి 11 గంటలవరకూ పోలీస్ వాహనంలోనే కూర్చోబెట్టి వివిధప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టునుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.

# భారత్ ఆర్థికవృద్ధి 6.4% మాత్రమే..



**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత స్థూల దేశీయోత్పత్తి 2024-25 ఆర్థికసంవత్సరానికిగానున 6.4 శాతం మాత్రమే ఉంటుందని కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. మొదటి అర్థభాగంలో అత్యంత మందగమనంతో ఉన్నప్పటికీ వనయవసాయ, పారిశ్రామిక రంగాల కార్యకలాపాలు భారీగాపెరుగుతున్నందున గ్రామీణ డిమాండ్ రెండో అర్థభాగంలో మరింతగా పెరుగుతుందని అంచనావేసింది. దీనివల్ల ఆర్థికవ1ద్ది 6.4 నుంచి 6.8శాతంగా ఉండవచ్చని అంగణాంకశాఖ ప్రకటించింది. వాస్తవ జిడిపి 2024-25 సంవత్సరంలో 6.4శాతంగా ఉంటుందని, అంతకుముందు 2023-24లో ప్రొవిజినల్ అంచనాలపరంగాచూస్తే 8.2శాతం నుంచి తగ్గుతుందని కూడా ప్రకటించింది. నామినల్ జిడిపి 2024-25లో 9.7శాతంగా ఉంటుందని అంచనా. 2023-24 సంవత్సరంలో 25శాతం వృద్ధి ఉంటుందని కేంద్ర అరగణాంకాలు, పథక కార్యాచరణశాఖ తన నివేదికలో వెల్లడించింది. వయవసాయం అనుబంధ రంగాలు చెప్పుకోదగిన విదంగా ఆర్థికవృద్ధి ఉంటుందని తేలింది. వాస్తవ జివిఎ వృద్ధి 3.8శాతంగా ఉంటుందని కూడా తెలిపింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 1.4శాతంగా ఉంది. వనయవసాయ రంగంలోనే భారీ వృద్ధి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో వాస్తవ జివిఎ వృద్ధి అంచనాలు 3.8శాతంగా ఉంది. అంతకుముందు సంవత్సరంలో ఉన్న 1.4శాతంనుంచి గణనీయంగా పెంచుకోగలిగింది. వ్యవసాయరంగం ప్రకారం చూస్తే ఇప్పటివరకూ పటిష్ఠమైన వృద్ధి ఉన్నట్లు తెలుస్తోంది. రుతుపవనాలు సకాలంలో రావడం సాధారణ సగటును మించి వర్షపాతం నమోదుకావడం వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా వర్షపాతం రావడం అనేది వ్యవసాయానికి కలిసొచ్చింది. దీనివల్ల పంట దిగుబడులు పెరిగి వ్యవసాయాదాయం పెరి గింది. ఇక నిర్మాణరంగం, ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవలరంగం కూడా పటిష్టమైన వృద్దిని కనబరిచాయి. నిర్మాణ రంగంలో వాస్తవ జివిఎ 8.6శాతంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న మౌలికవనరుల అభివృద్ధి, హౌసింగ్ డిమాండ్, పట్టణీకరణ దోరణులు కొంత ఆర్థికవృద్ధికి దోహదంచేసాయి. అదే సమయంలో ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగాల్లో 7.3శాతం వృద్ధి కనిపించింది.

## యేడాదిలో 901 మందికి మరణశిక్ష అమలుచేసిన ఇరాన్



**టెహ్రాన్, జనవరి 7:** గల్ఫ్‌దేశం ఇరాన్‌లో ఒక్క ఏడాదికాలంలోనే 901 మందికి మరణశిక్షను అమలుచేసింది. డిసెంబరులో ఒక్క వారంలో అయితే 40 మందికి ఈశిక్ష అమలుచేసినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. మృతుల్లో 31 మంది మహిళలు కూడా ఉన్నారని తెలిపింది. ఈ కఠిన శిక్షకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతుండటం కలవరపరుస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఏటికేటికీ ఈ సంఖ్యలో మరోసారి పెరుగుదల కనిపిస్తోందని తెలిపింది. హత్య మాదకద్రవ్యాల అక్రమరవాణా, అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఇరాన్‌లో మరణదండన అమలుచేస్తుంటారు. చైనా మినహా ఒక ఏడాది కాలంలో ఈరతహా శిక్ష ఎక్కువగా అమలుచేసేదేశం ఇరాన్ కావడం గమనార్హం. అమ్నెస్టీ ఇంటర్నేషనల్‌సహా పలు మానవ హక్కుల గ్రూపుగణాంకాలప్రకారం చైనా పరంగా పూర్తి వివరాలు అందుబాటులో లేవు. ప్రజల్లో భయంపెంచేందుకు ఇరాన్‌ఈ శిక్షను వాడుకుంటున్నదని పలువురు హక్కుల కార్యకర్తలు విమర్శించారు. రెండేళ్ల కితం దేశవ్యాప్తంగా పెల్లుబికిన నిరసనల నేపథ్యంలో ఈదండనను బూచిగా చూపించి భయపెట్టడం ఎక్కువయిందన్న విమర్శలు పెరిగాయి. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లోనే గత ఏడాది మరణశిక్ష ఎక్కువ అమలయినప్పటికీ 2022 నవరసనలతో సంబంధం ఉన్నవారిని కూడా ఉరితీసినట్లు సమితి వెల్లడించింది. మరణశిక్షను పూర్తిగా రద్దుచేసేదిశగా చర్యలు తీసుకోవాలని ఇరాన్ ప్రభుత్వాన్ని కోరింది. 2022లో ఇరాన్‌లో పోలీసు కస్టడీలో ఉన్న ఒక యువతి మృతి చెందడం నిరసనలకు దారితీసింది. హిజాబ్ సరిగ్గా ధరించలేదన్న ఆరోపణలతో మాషా అమ్నీ అనే యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడే ఆమె అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలింది. పోలీసులు ఆమెను తీవ్రంగా హింసించడంవల్లనే మృతిచెందిందని ఆరోపిస్తూ అక్కడి మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. వాటిని ఇరాన్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసిందన్న ఆరోపణలున్నాయి.

# రాష్ట్రీయ స్మృతిస్థల్‌లో ప్రణబ్‌కు స్మారకం

## కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పిన మాజీ రాష్ట్రపతి కుమార్తె శర్మిష్ఠ

## ఇంకా తేలని మన్మోహన్ సింగ్ స్మారకం



**న్యూఢిల్లీ, జనవరి 7:** దివంగతప్రధాని మన్మోహన్ సింగ్ పేరిట స్మృతి వనం ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసిని సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియలను కూడా స్మృతివనంలోనే నిర్వహిస్తామని పట్టుబట్టినా మన్మోహన్ అం త్యక్రియలు నిగమ్‌బోధ్‌లో నిర్వహించారు. ఇదిలా ఉంటే కొత్తగా మరో స్మృతివనం వెలు గులోకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ ్ముఖర్జీకి రాష్ట్రీయ స్మృతి స్థల్‌లో ఒక స్మారకాన్ని ఏర్పాటుచేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈమేరకు ఆయన కుమార్తె శర్మిష్ట ముఖర్జీకి లేఖరాసింది. రాష్ట్రీయ స్మృతి స్థల్‌లోనే మాజీ రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులు, ప్రధాన మంత్రులకు స్మృతి స్థల్‌లు ఏర్పాటుచేస్తారు. రాజ్‌ఘాట్ అని చెప్పే ఈ ప్రాంతాన్ని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రీయ స్మృతి స్థల్‌గా నామకరణం చేసింది. ప్రణబ్‌కుటుంబం తమ తండ్రికి స్మృతివనం నిర్మించాలని కోరనప్పటికీ కేంద్రం ముందుకువచ్చి స్మృతివనం నిర్మించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, తానుకృతజ్ఞతలు చెప్పేందుకు తనకు మాటలు చాలడంలేదని ఈసందర్భంగా ఆమె అన్నారు. ప్రధాని మోడీని కలిసి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డా.మన్మోహన్‌సింగ్ పరమపదించిన తర్వాత గతనెల 26వ తేదీ అంత్యక్రియలను నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఏర్పాటుచేసారు. అయితే ఖర్గే మాత్రం సింగ్ అంత్యక్రియలను ఆయన స్మృతిస్థల్‌లోనే నిర్వహించాలని కోరుతూ లేఖరాసారు. కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడాకేంద్రం వైఖరిని తప్పుపట్టారు. మొట్ట మొదటి సిక్కుప్రధానిని కేంద్రం అవమా నించిందని ఆయన అన్నారు. అయితే బిజెపి కూడా ఇందుకు తగ్గేదిలేదన్నట్లు కాంగ్రెస్ పార్టీ పివినరసింహారావును అవమానించలేదా అని గుర్తుచేసారు. ఆ పార్టీ పీవీకి స్మారకవనం నిర్మించలేకపోయిందని, పీఎం మోడీ మాత్రమే 2015లో స్మృతివనం నిర్మించేందుకు కృషిచే సారని, 2024లో ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించారని బిజెపి ప్రతినిది సిఆర్‌కేశవన్ గుర్తుచేసారు. స్మృతి వనం నిర్మాణంపై శర్మిష్ట మాట్లాడుతూ తన తండ్రి 2020లో చనిపోయారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌కమిటీ సమావేశం కూడా జరగలేదన్నారు. తన తండ్రి చనిపోతే కాంగ్రెస్ పార్టీ కనీసం వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించి సంతాప సభకూడా నిర్వహించలేదని, ఒక సీనియర్ నాయకుడు మాట్లాడుతూ గతంలో నలుగురు అధ్యక్షులకు కూడా ఇదే జరిగిందని చెప్పారన్నారు. కెఆర్ నారాయణన్ చనిపోయినపుడు వర్కింగ్‌కమిటీని సమావేశ పరిచి సంతాప సందేశం కూడా ప్రకటించారని ఆమె గుర్తుచేసారు. ఈ వివాదం రాజుకుంటున్న తరుణంలోనే హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్‌కోసం స్మృతి స్థలాన్ని ఎంపికచేస్తామని ప్రకటించారు. రాష్ట్రీయ స్మృతిస్థల్‌తోపాటు ఇతర అనేక ప్రాంతాలు కూడా చూసినట్లు చెపుతున్నారు. ప్రభుత్వం కూడా ఆయన కుటుంబంతో సంప్రదింపులు జరుపుతూనే ఉందని హోంశాఖ ప్రతినిదులు చెప్పారు. మొత్తంగాచూస్తే దివంగత నేతల స్మృతివనాల ఏర్పాటులో కూడా రాజకీయం రాజుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది.



### కేసుల సత్వర దర్యాప్తుకోసం

## భారత్ పోల్ పోర్టల్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, జనవరి 7:** కేసుల సత్వర విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త వ్యవస్థను ఆవిష్కరించింది. 'భారత్‌పోల్' పేరిట తీసుకొచ్చిన పోర్టల్‌ను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించారు. అంతర్జాతీయ కేసుల పరంగా కొత్తశకం ప్రారంభించి నటయిందని అమిత్‌షా పోర్టల్‌ను ప్రారంభిస్తూ వ్యాఖ్యలుచేసారు. దర్యాప్తుసంస్థలు సరికొతనత సాంకేతిక పద్దతులను వినియోగించుకుని పరారీలో ఉన్న నేరగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు ఇది ఉపకరిస్తుందని ఏజెన్సీలు వేగంగా అంతర్జాతీయ పోలీసుల సహకారం తీసుకునేందుకు సిబిఐ సహకారంతో దీనిని అభివృద్ధిచేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దర్యాప్తు సంస్థలు ఇంటర్ పోల్‌తో సులువుగా కనెక్ట్ అయ్యేందుకు ఇది వీలు కల్పిస్తున్నదని, ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించి మన వ్యవస్థల్లో మార్పులు చేసుకోవాల్సిన ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాల్సిన సమయం ఇదని అన్నారు. ఆదిశగా భారత్‌పోల్ అనేది ఒకముందడుగు అని అమిత్‌షా అన్నారు. ఈ కొత్త వ్యవస్థతోపాటు మూడు నేరచట్టాలగురించి రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతలను సిబిఐ తీసుకోవాలని ఈ సందర్భంగా అమిత్‌షా కోరారు.

## ఢిల్లీ సిఎం నివాసాన్ని రద్దు చేసిన కేంద్రం

### ఆవేదన వ్యక్తం చేసిన అతిశి

**న్యూఢిల్లీ, జనవరి 7:** ముఖ్యమంత్రిగా తనకు కేటాయించిన నివాసాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి రద్దు చేసిందని ఢిల్లీ సిఎం అతిశీ విమర్శించారు. మూడు నెలల వ్యవధిలో ఇలా జరగడం ఇది రెండోసారని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ నివాసాన్ని రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నోటీసులు వచ్చాయని అన్నారు. ఇంటిని ఖాళీ చేయాల్సిందిగా అందులో పేర్కొన్నారని వివరించారు. తన కుటుంబ సభ్యులను బిజెపి లక్ష్యంగా చేసుకుంటోందని అతిశీ ఆరోపించారు. నేను సిఎంగా ఎన్నికైన తరువాత మా వస్తువులన్ని బిజెపి కార్యకర్తలు రోడ్డు మీదకి విసిరేశారు. మా నివాసాలను బిజెపి గుంజుకోవచ్చేమో కానీ, ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం పని చేయకుండా మమ్మల్ని ఆపలేరు. అవసరమయితే ఢిల్లీ ప్రజల ఇళ్లలోలోనే ఉంటూ వాళ్ల కోసం పనిచేస్తా అని అన్నారు. మరోవైపు ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2.08 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి, అన్ని కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. 85 ఏళ్ల పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపింది.

## అసోం బొగ్గుగనిలోకి వరదనీరు: ముగ్గురు కార్మికులు మృతి!

**గౌహతి, జనవరి 7:** ఈశాన్య రాష్ట్రం అస్సాంలోని ఓ గనిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గనిలో నీరు ఉప్పొంగడంలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోపలే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ ఘటన దిమా హసావ్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని బొగ్గు గనిలోకి తొమ్మిది మంది వెళ్లారు. ఈ క్రమంలోనే లోపల నీరు ఉప్పొంగింది. నీటి ప్రవాహం పెరగడంతో గని నుంచి వరద బయటకు వచ్చింది. దీంతో అందులో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. అయితే అందులో ఇప్పటికే ముగ్గురు కార్మికులు చనిపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇంకా మృత దేహాలను మాత్రం స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. మిగిలినవారిని రక్షించేందుకు హెలికాప్టర్లు, ఇంజినీర్ల సహాయంతో చర్యలు చేపట్టారు. నిన్నరాత్రి గని నుంచి ఒక్కసారిగా వరద వచ్చింది. లోపల చిక్కుకున్నవారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. జాతీయ, రాష్ట్ర విపత్తు సహాయక దళాలు, ఆర్మీ నుంచి రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి అని జిల్లా పోలీసు ఉన్నతాధికారి మయాంక్ కుమార్ తెలిపారు. కాగా 2019లో పొరుగు రాష్ట్రం మేఘాలయాలో ఇలాంటి విపత్తే సంభవించింది.

# రిటైరయ్యాక హిమాలయాల్లో సేద తీరుతా

## సిఇసి రాజీవ్‌కుమార్





**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును మంగళవారం విడుదలచేసిన సిఇసి రాజీవ్‌కుమార్ ఈసందర్భంగా ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. పదవీ విరమణ తర్వాత తాను హిమాలయాలకు వెళ్లి కొన్ని నెలలు అక్కడే ఉంటానన్నారు. తాను డీటాక్సిఫై కావాలనిక ఓరుకుంటున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 18న రిటైర్ కానున్న ఆయన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలచేసారు. ఈ సందర్భంగా మీడియా ప్రశ్నలకు ఆయన స్పందించారు. తనకు కొంత ఏకాంతం, స్వీయ అధ్యయనంకోసం సమయం కావాలి. ఇందుకోసం మీ అందరికీ దూరంగా వెళతా. హిమాలయాల్లో సుదూర ప్రాంతానికి వెళ్లి నాలుగైదునెలలు అక్కడే ఉంటా. అనవసర అంవాలనుంచి పూర్తిగా విముక్తుణ్ణి అవుతా అని రాజీవ్‌కుమార్ చెప్పారు. తాను మున్సిపల్ స్కూలులో చదువుకున్నానని చెట్టుకింద తరగతులు విన్నరోజులు గుర్తుచేసుకున్నారు. ఎబిసిడిలను ఆరో తరగతిలో నేర్చుకున్నానని చెప్పారు. అందుకే అణగారిని వర్గాల చిన్నారులకు బోధించడం తనకెంతో ఇష్టమని అన్నారు. రాజీవ్‌కుమార్ బీహార్ కేడర్‌కు చెందిన 1984 ఐఎఎస్ అదికారి. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా సెప్టెంబరు 2020లో బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌కుమార్ మే 15వ తేదీ 2022నుంచి పూర్తికాలపు సిఇసిగా కొనసాగుతున్నారు.


## కస్క్‌లో రష్యా-ఉక్రెయిన్ మధ్య హోరాహోరీ పోరు

## 38 వేల మంది శత్రు సైన్యాన్ని హతమార్చాం: జెలెన్‌స్కీ



**కీవ్, జనవరి 7:** రష్యా భూభాగమైన కస్క్ ప్రాంతంలో కొనసాగిస్తోన్న ఎదురుదాడిలో తాము గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా భూభాగంపై బఫర్ జోన్‌ను సృష్టించి, ఆ దేశానికి చెందిన మిలిటరీ ఆస్తులను ధ్వంసం చేశామని ప్రకటించారు. శత్రు సైన్యంలో 38వేల మంది చనిపోయారని వెల్లడించారు. వారిలో 15 వేల మంది రష్యా సైనికులు ఉన్నట్లు తెలిపారు. రష్యా సైన్యానికి మద్దతుగా పోరాడుతున్న ఉత్తంకొరియా సైనికులు కూడా భారీగా చని పోయినట్లు ఇప్పటికే జెలెన్‌స్కీ ప్రకటించారు. పోక్రోస్క్ ప్రాంతంలో ప్రస్తుతం పోరు తీవ్రంగా సాగుతోందని వెల్లడించారు. ఖర్కివ్, సుమీ ప్రాంతాల్లోని గ్రామాలపై గైడెడ్ బాంబులను రష్యా ప్రయోగిస్తోందని ఆరోపించారు. గగనతల రక్షణ వ్యవస్థల్ని పెంచాల్సిందిగా తమ మిత్రపక్షాలను కోరనున్నామని తెలిపారు. మరో పక్క, కస్క్ ప్రాంతంలో గత 24 గంటల్లో 540 మంది ఉక్రెయిన్ సైనికులను హతమార్చామని ఇదివరకే రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన 8 అమెరికా క్షిపణులు, 72డ్రోన్లను తమ గగనతల వ్యవస్థ కూల్చేసినట్లు పేర్కొంది.

## భారీబాంబుల తయారీకి ఇజ్రాయెల్ నిర్ణయం




**జెరూసలేం, జనవరి 7:** ఆయుధాల కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొనేలా ఇజ్రాయెల్ కీలక నిర్ణయం తీసుకొంది. ఎల్బిట్ సిస్టమ్స్‌తో కలిసి స్థానికంగానే భారీ బాంబులను తయారుచేసేలా రెండు ఒప్పందాలను చేసుకొంది. దీనిలో భాగంగా సరికొత్త ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రక్షణ శాఖ రెండు ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఐడిఎఫ్ కార్యకపాలను బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం చాలా కీలకమైందని ఆ దేశ రక్షణ శాఖ పేర్కొంది. ఇక తొలి ఒప్పందంలో భాగంగా ఎల్బిట్ సంస్థ ఇజ్రాయెల్ వాయుసేనకు వేలకొద్ది భారీ బాంబులను సరఫరా చేస్తుంది. అమెరికా నుంచి ఆయుధ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించుకోవడానికి ఈ నిర్ణయం తీసుకొంది. ఇటీవల ఒక షిప్‌మెంట్‌ను ఇజ్రాయెల్‌కు పంపకుండా నిలిపివేయాలని బైడెన్ సర్కారు నిర్ణయించడం టెల్‌అవీవ్‌ను ఆలోచనలో పడేసింది. ఇక రెండో ఒప్పందం కింద జాతీయ స్థాయిలో వినియోగానికి వీలుగా ముడిపదార్థాల ప్లాంట్‌ను కూడా ఎల్బిట్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు వాటిని విదేశాల నుంచి ఇజ్రాయెల్ దిగుమతి చేసుకొంటోంది. ఈ యేడాది మేలో ఇజ్రాయెల్‌కు సరఫరా చేయాల్సిన ఆయుధాలను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసింది. ఇందులో 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబులు ఉన్నాయి. ఆత్మరక్షణకు అవసరమైన ఆయుధాలను ఇజ్రాయెల్‌కు సరఫరా చేస్తామని, అయితే రఫాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో గత వారం ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ వివరణ ఇచ్చారు.

# అలసందలు పెరుగుతున్నాయ్

### ఎప్పటికప్పుడు చిత్రీకరిస్తున్న కెమెరాలు

### అంతరిక్షంలో ఇస్రో పరిశోధన సక్సెస్



**శ్రీహరికోట (తడ), జనవరి 7 ప్రభాతవార్త:** అంతరిక్షంలో అలసందలు ఎప్పటికప్పుడు సేద్యానికి సిద్ధమవుతున్నాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రోదశిలోకి పంపించిన అలసందలు క్రమేణా ఆకులు తొడిగి శాస్త్రవేత్తల పనితీరుకు నిదర్శనంగా నిలిచాయి. గత నెల 30న పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా ప్రయోగించిన పేలోడ్లలో కంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటల్ లాంచ్ స్టడీ ఒకటి. రాకెట్‌లోని నాలుగవ దశలో అమర్చిన ఈ పేలోడ్‌లో 8 అలసంద గింజలను పంపించారు. వీటికి తగినంత సూక్ష్మ గురుత్వాకర్షణ సౌక ర్యాలు సమకూర్చారు. ఈ వాతావరణంలో ఎప్ప టికప్పుడు వీటిని పరీక్షిస్తున్నారు. అయితే ఈ గింజలు మొక్కలై ఒక్కొక్కటి రెండు ఆకులు చొప్పున రెక్కలు తొడిగి తన పనితనాన్ని నిరూ పించాయి. ఈ ప్రకృతి ప్రభావాన్ని ఎప్పటికప్పుడు రోదశిలో అమర్చిన కెమెరాల ద్వారా భూకేంద్రాలకు సమాచారం అందింది. దానికి సంబంధించి ఒక చిన్న వీడియోను ఇస్రో శాస్త్రవేత్తలు తమ సమాచార మాధ్యమం ద్వారా విడుదల చేశారు. ఇటువంటి క్రాప్స్ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్‌లో వ్యోమగాములకు అంతరిక్షంలోనే ఆహారం లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**డాకింగ్ పరిశోధన ఆలస్యం**

ఇస్రో శాస్త్రవేత్తలు పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం ప్రక్రియ కొంత ఆలస్యమవుతోంది. మంగళవారం ఈ జంట ఉపగ్రహాలు ఒక్కచోటికి చేరి అనుసంధానం కావాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియను రెండురోజులు వాయిదా వేశారు. దీనికి సంబంధించి స్వల్ప సాంకేతిక సమస్య ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇందులో ఉపయోగించిన ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు లింక్ అయ్యే కార్యక్రమాలో సెన్సార్ సమస్య ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించి 48 గంటల వ్యవధిలో పరిశోధన మొదలుపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైతే అమెరికా, చైనా, రష్యాల తర్వాత మనమే ఆ ఘనత సాధించినట్లవుతుంది. ఈ డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు.

## ఆశారాంకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్!

**న్యూఢిల్లీ, జనవరి 7:** అత్యాచార కేసులో జీవి తఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాంకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక ఆశారాం ఆసుపత్రికి వెళ్లేందుకు భద్రత కల్పించాలి తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్ర మంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
వెదురు వేలం ప్రకటన
సంఖ్య : 3037/2024/ఎస్.2, తేది: 06.01.2025
యావన్మంది వేలం పాటదారులకు తెలియజేయునది ఏమనగా, తాత్కాలిక గవర్నమెంట్ టింబర్ డిపో, అమరవరం రేంజ్ కాంపౌండ్, అమరవరములో ప్రతినెలా 5వ తేది మరియు 18వ తేదిన వెదురు వేలము పాటలు నిర్వహించబడును. ఆసక్తి గల పాటదారులు రూ.5000/-లు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు ఈ కార్యాలయము పని వేళలలో ఫోన్: 9494497611 నందు సంప్రదించగలరు.
సం/-. జిల్లా అటవీశాఖాధికారి, ఏలూరు డివిజన్, ఏలూరు.
DIPR.NO. 15075/CL/ADVT/1/1/2022-23 తేదీ: 07.01.2025

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కూతవేటు దూరంలో కాంయ్ రాజా కాంయ్

- ముస్తాబవుతున్న బరులు
- డెల్టా ప్రాంతంలో హెూటల్స్ అన్నింటా అడ్వాన్స్ బుకింగ్
- చేతులు మారనున్న కోట్లు
- ప్రత్యేక బహుమతులుగా విజేతలకు బుల్లెట్లు



**తణుకు (ప్రభాత వార్త) :** సంక్రాంతి అంటే ఆంధ్రప్రదేశ్ లో కోడిపందేలు గుర్తుకు వస్తాయి. ఏపీలో సంక్రాంతి అంటే కోడి పందేలు లేకుండా జరగవు. ఆంధ్రాలో పశ్చిమ గోదావరి జిల్లా గురించి అసలు చెప్పక్కర్లేదు. అప్పుడే పందెం కోళ్లు రెడీ అయిపోయాయి. బరులు కూడా సిద్ధమవుతున్నాయి. గ్రామ స్థాయిలో ఉన్న నేతల నుంచి ఎమ్మెల్యేల వరకూ సొంత బరులను ఏర్పాటు చేసుకుని కోడిపందేలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. సంక్రాంతి అంటేనే ఆంధ్రప్రదేశ్ లో పెద్ద పండగ. మూడు రోజుల పాటు జరిగే ఈ పండగలో అనేక విశిష్టతలున్నప్పటికీ సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. పందె కోళ్లు కాలు దువ్వుతుంటే మీసం మీద మెలేసిన చేయి దించకుండా ఎన్నికల్లో గెలిచినట్లే ఫీలవుతారు చాలా మంది. కోడి పందేలు లేకుండా పండగ లేదు. పండగ అంటేనే కోడి పందేలు అనే రకంగా మారింది.

**ఉభయ గోదావరి జిల్లాలు :**
కోడిపందేలకు ఉభయ గోదావరి జిల్లాల ప్రసిద్ధి. ప్రత్యేకంగా ఇందుకోసం బరులను తయారు చేస్తారు. ఎలా ఉంటాయంటే.. ఖరీదైన కార్లు.. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ ఈ కోడిపందేలకు హాజరవుతారు. కేవలం ఏపీ నుంచి మాత్రమే కాదు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో ఉన్న వారితో పాటు విదేశాల్లో ఉన్న తెలుగు వాళ్లు సయితం కోడిపందేలు చూసేందుకు తరలి వస్తారు. కోడిపందేలు చూడకపోతే పండగ సక్రమంగా జరగనట్టేనని భావిస్తారు. అందుకే సంక్రాంతి పండగ వేళ జరుగుతున్న కోడి పందేల కోసం వేల సంఖ్యలో జనం ఎదురు చూస్తుంటారు. కోడి పందేల కోసం ఏడాదంతా కోడి పుంజులను బరిలోకి దింపేందుకు సన్నద్ధం చేస్తుంటారు. వాటికి బలిష్టమైన ఆహారం ఇవ్వడంతో పాటు వివిధ రకాల ఎక్సర్‌సైజులు కూడా చేయిస్తారు. స్విమ్మింగ్ కూడా చేయిస్తారు. పందెం కోళ్లను సిద్ధం చేయడానికి ప్రత్యేకంగా కొందరిని నియమించుకుంటారు. వేల రూపాయలు జీతాలిచ్చి వీరిని అందుకోసమే వినియోగిస్తారు.

**హెూటల్ రూములన్నీ అడ్వాన్స్ :**
ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలలో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. కేవలం డబ్బులే కాదు... గెలిచి వచ్చిన కోడిని ఊరేగింపుగా తీసుకెళ్లి తన ఇంట్లో మనిషిగా చూసుకుంటారు. అలాంటి కోడిపందేల కోసం ఇప్పుడే అంతా సిద్ధమయింది. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తారు. అధికార పార్టీ నేతలు బరులను ఏర్పాటు చేయడంలో ముందుంటారు. పార్టీకి చెందిన అభిమానులు, కార్యకర్తలు ఆ బరుల వద్దకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జరిగే ఈ పందేలను చూసేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి మంత్రులు కూడా తరలి వస్తుంటారు. కోనసీమ కూడా కోడిపందేలకు ప్రసిద్ధి. ముందుగానే భీమవరం, నరసాపురం, రాజమండ్రి ప్రాంతాల్లో హెూటల్ రూమ్ లుకూడా ముందుగానే బుక్ చేసుకుని సంక్రాంతికి వెళ్లేందుకు ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకుంటున్నారు అనేక మంది. ఫ్లైట్ టిక్కెట్ లు కూడా ముందుగానే బుక్ అవుతున్నాయి.

**సోషల్ మీడియాలో:**
ఎక్కడ ఏ బరి ఉంది? అక్కడ ఏ సౌకర్యాలున్నాయన్న దానిపై సోషల్ మీడియాలో ఇప్పటికే ప్రచారం మొదలయింది. ఫుడ్ దగ్గర నుంచి అన్ని రకాలుగా వినోదాలను బరుల దగ్గర సిద్ధం చేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండగకు ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లే వారికి సులువుగా సమాచారం లభిస్తుంది. ఇప్పటికే భీమవరం, ఏలూరు వంటి నగరాల్లో ప్రధాన లాడ్జీలన్నీ ముందుగానే బుక్ అయిపోయాయి. పందెంరాయుళ్లు సంక్రాంతి మూడు రోజులు కోడిపందేలు చూస్తూ కాలక్షేపం చేస్తుంటారు. పందేలు కాస్తుంటారు. కొందరు అక్కడ దొరికే పసందైన ఫుడ్ ను తింటారు. మద్యంకూడా అక్కడే అందుబాటులో ఉండటంతో ఇక ముక్కతో పాటు మందు కూడా సేవించి ఫుల్లు ఎంజాయ్ చేస్తారు. పోలీసులు ఎప్పటిలాగానే ఈసారి కూడా కోడిపందేలపై ఆంక్షలున్నాయని చెబుతున్నా బరులు మాత్రం సిద్ధమవుతున్నాయి. ఇక వాటిని చూసి రావడమే మిగిలింది.

## డయాలసిస్ సెంటరు ఏర్పాటు పనుల్లో జాప్యం తగదు

### - పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు.
### - పనుల తీరుపై రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ఆగ్రహం

**పాలకొల్లు: ప్రభాతవార్త :**
పాలకొల్లు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న డయాలసిస్ సెంటరు పనుల జాప్యం తీరుపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి నెలాఖరు లోగా ప్రారంభించుకునేలా వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన మంగళవారం పాలకొల్లు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న డయాలసిస్ సెంటరు పనులను పరిశీలించి మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. పనిచేసే ప్రజా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,గత ప్రభుత్వంలో మాదిరి నిర్లక్ష్యాన్ని వదిలిపెట్టడంటూ సంబంధిత అధికారులు, ఏజెన్సీ పై మంత్రి మండిపడ్డారు.డయాలసిస్ రోగులు ఆసుపత్రికి వస్తేనే జబ్బు తగ్గిపోయే విధంగా కార్పొరేటు ఆసుపత్రి స్థాయికి దీటుగా డయాలసిస్ సెంటరులో సౌకర్యాలు ఏర్పాటులో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. పనులను మసిపూసి మారేడు కాయచేసేలా చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. గదిలో స్లాబ్ పైభాగంలో ఉన్న బూజును పరిశీలించిన మంత్రి సీరియస్ గా పనులు చేయండి బూజు దులపకుండా గోడకు మక్కుపెట్టే పనులు ఏలా చేస్తారని నిలదీశారు. ఐదు రోజుల్లో జరగాల్సిన పనిని నెల రోజులు దాటిన చేయక పోవడం ఏమిటంటూ ప్రశ్నించారు.మీ ఇంటి వద్ద పనులు ఏలా చేసుకుంటారో అలాగే చెయ్యండని,లేకపోతే వదిలి వెళ్లిపోండి అంటూ మంత్రి రామానాయుడు సీరియస్ అయ్యారు. పాలకొల్లు నియోజకవర్గం తోపాటు పరిసర గ్రామాలకు చెందిన డయాలసిస్ రోగులు అర్థ రాత్రులు సైతం ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, అమలాపురం వెళ్ళవలసి వస్తుందని దీనివలన ఆర్థిక ఇబ్బందులతో పాటు కష్టతరమవుతుందని అన్నారు. ఈ పరిస్థితిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగా డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేశారన్నారు. గత చంద్రబాబు హయాంలో వంద పడకల ఆసుపత్రికి రూ 12.60 కోట్లు మంజూరు కాగా గత ప్రభుత్వంలో చేపట్టిన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల్లోనూ ఆలస్యం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ప్రజా ఉపయోగం లేని పనుల నాణ్యత లోపాలను సరిదిద్దకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు, ఏజెన్సీని హెచ్చరించారు. గత ఐదేళ్ల పాలనలో నిరుపేద వర్గాలకు వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి దూరం చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం వైద్యంకు పెద్దపీట వేస్తూ పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధిని



అందిస్తుందని మంత్రి రామానాయుడు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి అన్ని రంగాల్లో నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వ నేతను ప్రజలు ఏప్పటికీ క్షమించరని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయనతో ఏపీఎంఎస్ఐడిసి డీఈఈ యం.శ్రీనివాస రెడ్డి , ఆసుపత్రి సూపర్డెంటు డా.ఓ.రవి కుమార్,వైద్యులు డా.వర్మ, డా.సంతోష్ కుమార్, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, బోనం నాని, కర్నేని గౌరునాయుడు, పొట్నూరి శ్రీనివాస రావు, ధనాని సూర్యప్రకాశ రావు, బిరుదుకోట సోమశేఖర్, చినిమిల్లి గణపతి రావు,బోనం మునుసూబు,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### - బ్యాంకర్లు నిర్దేశించిన మేర రుణ మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలి
### - బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, జనవరి, 7 : ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం బిసి., ఎస్సీ కార్పోరేషన్ల యాక్షన్ ప్లాన్ కింద స్వయం ఉపాధి పథకాల మంజూరులో బ్యాంకర్లు వారికి కేటాయించిన రుణ లక్ష్యాలను త్వరతగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం బ్యాంకర్ల సమావేశం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేందుకు కృషిచేస్తున్నదని, ఈ కార్యక్రమం లో భాగంగా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటులో సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో బి.సి., కార్పొరేషన్ 2024-25 యాక్షన్ ప్లాన్ ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన యువతకు ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకంలో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో 1901 స్వయం ఉపాధి పథకం యూనిట్లు ఏర్పాటుకు 36. 49 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అదేవిధంగా ఆర్ధికంగా వెనుకబడిన వర్గాలకు ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం ద్వారా 215 మంది యువతకు 4. 30 కోట్ల రూపాయలతో యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. బీసీ నిరుద్యోగ యువకులకు 38 జనరిక్ మెడికల్ షాపులను 3. 04 కోట్ల రూపాయలతో యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. యూనిట్ వ్యయంలో 50 శాతం బ్యాంకర్లు రుణాలుగా మంజూరు చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. అదేవిధంగా ఎస్.సి., కార్పొరేషన్ 2024-25 యాక్షన్ ప్లాన్ ద్వారా షెడ్యూల్డ్ తరగతులకు చెందిన యువతకు స్వయం ఉపాధి పథకంలో ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో 25. 91 కోట్ల రూపాయలతో 750 స్వయం ఉపాధి పథకం యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. ఈ పథకంలో లబ్ధిదారుడు 10 శాతం తన వాటాగా చెల్లించవలసి ఉంటుందని, బ్యాంకర్లు 50 శాతం రుణాలు అందిస్తారని, ప్రభుత్వం 40 శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపిడిఓ లు పరిశీలించి, అర్హులైన వారి దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించడం జరుగుతుందన్నారు. బ్యాంకర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను అనురించి రుణాలు మంజూరు చేసి నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## విశాఖ ఉక్కు అంధ్ర హక్కని మోడీతో చెప్పించాలి

**తణుకు జనవరి 7 ( ప్రభాత వార్త) :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సర్యం, తడబాటు, డొంక తిరుగుడు విధానాలకు పాల్పడటం ప్రజలను మోసగించడమేనని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. మంగళవారం తణుకు విచ్చేసిన ఆయన సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సర్కారు అధికారంలో ఉన్నప్పుడు ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు, విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకించిన కూటమి నేతలు ఇప్పుడు అదే బాటలో పయనిస్తూ ప్రత్యక్షంగా ఎనిమిది వేల కోట్లు, రెగ్యులేటరీ అథారిటీ పేరుతో మరో పదకొండు వేల కోట్లు ప్రజలపై మోయలేని భారం మోపడం దారుణమని విమర్శించారు. ఛార్జీల పెంపు రెగ్యులేటరీ అథారిటీ నిర్ణయమని పాలకులు చెప్పడాన్ని ఆయన తప్పు పడుతూ రెగ్యులేటరీ అథారిటీ సుప్రీం కాదని ప్రభుత్వం కనుసన్నల్లోనే నడుస్తుందని స్పష్టం చేశారు. గత విద్యుత్ ఒప్పందంలో అదాని 1750 వేల కోట్లను నాటి సర్కారు పెద్దలకు ముట్టచెప్పినట్లు వచ్చిన వార్తలపై కూటమి సర్కారు ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రక్కనే తమిళనాడు అదానీ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసిందని, మోడీపై భయంతోనే కూటమి దీనిపై పెదవి విప్పడం లేదని ముప్పాళ్ల నిప్పులు చెరిగారు. కూటమి సర్కారు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపైనా, పిల్ల దొంగలు పైనా చర్యలు తీసుకుంటున్నారని వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా వ్యవహరించిన అధికారులపైనా, అడ్డంగా దోచేసిన నాయకులపైనా చర్యలు లేకపోవడం ఆశ్చర్యంగా వుందని ముప్పాళ్ల పేర్కొన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదని తేమ, తాలు పేరుతో రెండు మూడు వందలు తెగ్గోస్తున్నారని ఇతర పంటలదీ అదే పరిస్థితి అని ఆయన ధ్వజమెత్తారు. ఇళ్ళు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు



సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న నివేశనా స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటుకు బదులుగా రెండు సెంట్లు,గ్రామాల్లో సెంటున్నరకు బదులు మూడు సెంట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ నెరవేర్చాలని కోరారు.

## హ్యాపీ వ్యాలీ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



**ఆగిరిపల్లి జనవరి 7 ప్రభాతవార్త :**
ఆగిరిపల్లి మండలం తాడేపల్లి లోని కేకేఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్ లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించటంజరిగినవి. ఈ సంక్రాంతి సంబరాలలోపల్లె వాతావరణం ఉట్టి పడేలా తీర్చిదిద్దారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని లు నిర్వహించిన రంగోలి ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భోగి మంటలు, హరిదాసు ఆలపించే హరినామ సంకీర్తనలు, భోగి మంటలు, బసవన్న ఆటలు, కోలాట నృత్యములు, విద్యార్థులచే ప్రత్యేక వేషధారణలు, బొమ్మల కొలువులు మొదలగు కార్యక్రమాలతో స్కూల్ అంతా పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఈ సంబరాలలో పాఠశాల చైర్మన్ కేకేఆర్, డీన్ రఘురాం, ప్రిన్సిపాల్ శ్రీదేవి మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొని మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి విద్యార్థులకు వివరించారు.



## జల శక్తి అభియాన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**పెనుమంట్ర, జనవరి-07, ప్రభాతవార్త:**
జల శక్తి అభియాన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ మరియు జల శక్తి అభియాన్ సెంట్రల్ మోడల్ అధికారి డాక్టర్ జితేంద్ర సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జలశక్తి అభియాన్ సెంట్రల్ టీం రెండవ రోజు పర్యటనలో భాగంగా జేఏఎస్ నోడల్ అధికారి డాక్టర్ జితేంద్ర సింగ్ తో పాటు సైంటిస్ట్ మౌనిక సింగ్, డ్వామా పి.డి డాక్టర్ సిహెచ్ అప్పారావు, ఇతర అధికారులు పెనుమంట్ర మండలం పోలమూరు గ్రామం, ఆచంట మండలం భీమలాపురం గ్రామాలలో పర్యటించి జేఏఎస్ కింద చేపట్టిన వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. క్షేత్రస్థాయి పరిశీలనలో తొలుత పెనుమంట్ర మండలంలో పోలమూరు గ్రామపంచాయతీలో పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతుల భూముల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన మామిడి, మునగ తోటలను పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి కొన్ని విషయాలపై చర్చించడం జరిగింది. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి వాటర్ స్కీమును పరిశీలించారు. ఆచంట మండలంలో భీమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో హార్టికల్చర్ లో భాగంగా 10 మంది చిన్న, సన్నకారు రైతులకు చెందిన 20 ఎకరాల్లో చేపట్టిన తైవాన్



జామ పంటకు సంబంధించి పనులను పరిశీలించారు. అనంతరం పంట సాగు చేస్తున్న 20 మంది రైతులతో ముఖాముఖి మాట్లాడి జేఏఎస్ పథకం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి వివిధ పనులను పరిశీలించి త్రాగునీటిని కూడా పరిశీలించి గ్రామ ప్రజలతో మాట్లాడటం జరిగింది. సెంట్రల్ టీం పర్యటనలో సైంటిస్ట్ మౌనిక సింగ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, పెనుమంట్ర మండలం ఎంపీడీవో శర్మ, ఏపిఓ బాపూజి, ఆచంట మండల ఎంపీడీవో, టి.బాబ్జి, ఏపీవో సుదర్శన్, సి.ఓ పోసి, జిల్లా అంబుడ్స్ మెన్ ఆదినారాయణ, ఆర్డబ్ల్యూఎస్ డి.ఈ కె.దాననంథ్, ఏఈ సాయి ప్రకాష్, తణుకు క్లస్టర్ ఏపీ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ లు, భీమలపురం సర్పంచ్ గుబ్బల మాధవరావు, ఉపాధి హామీ ఫిల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

## రోడ్లు కనిపించని పొగ మంచు

**చాట్రాయి,జనవరి7,ప్రభాతవార్త :**
గత వారం రోజుల నుండి ఒక్కసారిగా మంచు బాగా పెరిగిపోయింది. కనీసం రోడ్లు కూడా కనిపించకుండా మంచు కురుస్తుండడంతో ఉదయం వేళల్లో ప్రయాణాలు చేసే వారికి ప్రమాదకరంగా మారింది. ఉదయం 8 గంటల వరకు పొగ మంచు కురుస్తుండడంతో ప్రజలు ప్రయాణానికి ప్రాణ సంకటంగా మారింది. మంచు దిట్టంగా ఉండటం దీనికి తోడు చలి గాలులు కూడా వీస్తూ ఉండటంతో చలి కూడా బాగా పెరిగింది. సాయంత్రం ఐదు గంటలకే చలి గాలులు కూడా వీస్తున్నాయి. ఉదయం వేళలో కూడా 9 గంటల వరకు చలి తగ్గటం లేదని గత వారం రోజుల నుండి చలి తీవ్రత పెరిగిందని పలువురు అంటున్నారు. మంచు ఎక్కువగా కురవడం వల్ల మామిడికి కొంత ఇబ్బంది ఉందని



తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని అయితే పగటి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే ఈ మంచు వల్ల పెద్ద ఇబ్బంది ఉండదని మామిడి రైతులు అంటున్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు..

**లింగపాలెం జనవరి 7 ప్రభాతవార్త:**
మండలం కేంద్రమైన లింగపాలెం లో మంగళవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ నజీముల్లాషా మాట్లాడుతూ రైతుల ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులు వద్ద దరఖాస్తు పెట్టుకోవాలని తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తగరం హేమలత. మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు తాతిన.రాధాకృష్ణ. ఉప సర్పంచ్ చిలుకూరు సత్యనారాయణ రీసరి డిటి నాగబాబు వీఆర్వో లు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



## తణుకులో ఇళ్లమధ్య కొండచిలువ హల్‌చల్

**తణుకు, జనవరి 6(ప్రభాతవార్త):**
తణుకు మండలం పైడిపర్రులో భారీ కొండ చిలువ హల్‌చల్ చేసింది. పైడిపర్రు-మండపాక రోడ్డులోని ఇంద్ర డిస్టిలరీ ప్రాంతంలో రోడ్డుపై ప్రత్యక్షమైన సుమారు ఆరు అడుగుల కొండ చిలువ కలకలం రేపింది. స్థానికులు చాకచక్యంగా కొండచిలువను పట్టుకుని డబ్బాలో బంధించి ఫ్లూటెక్ ల్యాబ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సహకారంతో సురక్షితంగా ఉంచారు. పైడిపర్రు వీఆర్వో మొహిద్దీన్, అగ్నిమాపక కేంద్రం అధికారులు ఇచ్చిన సమాచారంతో ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని పాలకొల్లుకు చెందిన నెస్ట్ కన్జర్వేషన్ సొసైటీ ప్రతినిధి మనీష్ ఎంతో నేర్పుతో కొండచిలువను డబ్బా నుంచి బయటకు తీసి సంచిలో బంధించారు. ఫారెస్ట్ అధికారి ఆదేశాల మేరకు కొండచిలువను వెంకట్రామన్నగూడెం ఫారెస్ట్ ఏరియాలో వదిలివేయనున్నట్లు నరసాపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.రాంప్రసాద్ చెప్పారు.



## పెంటపాడు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో జనవరి 9న ప్లేస్మెంట్ డ్రైవ్

**తాడేపల్లిగూడెం: ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో పెంటపాడు డి.ఆర్.జి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు జనవరి 9వ తేదీన ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్ మంగళవారము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో టీంలీజ్ మరియు ముతూట్ ఫైనాన్స్ కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని, కావున 18-30 సంవత్సరాలు మధ్య వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ లింక్ ద్వారా " naipunyam.ap.gov.in " రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరని, ఇతర వివరములకు ప్రసన్న నెం.7013896277 నందు సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

## బియ్యం సేకరణ వేగవంతం చేయాలి జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం (పాలకోడేరు) జనవరి 7 ప్రభాతవార్త :**
బియ్యం సేకరణ వేగవంతం చేయాలి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.మంగళవారం పాలకోడేరు మండలం పెన్నాడ ఎఫ్ సి ఐ గిడ్డంగిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గిడ్డంగికి చేరుకున్న బియ్యం లోడులను జాప్యం లేకుండా త్వరితగతిన అన్లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివ రామ ప్రసాద్, డిపో మేనేజర్ ఆనంద్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్



జయశంకర్, ఏ ఎం టెక్నికల్ మహమ్మద్ ఇబ్రహీం, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తపూరు బూరుగుగూడెం రోడ్డుకు మోక్షం

## - గుంతలు పూడుస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

ప్రభాతవార్త చాట్రాయి :

గోతులు భయంగా ఉన్న చిత్తపూరు బూరుగుగూడెం రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. గత కొన్ని సంవత్సరాలుగా విపరీతమైన గుంతలతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా నేడు గుంతలు పూడుస్తూ ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క చోట గుంతలు విపరీతంగా ఉండటంతో ఇటీవల ఆ గోతుల్లో పడి పలువురు గాయాల పాలు అయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారులు రాగానే సంక్రాంతి లోపు లోనే గుంతలను పుడుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నెరవేరుతోంది. రోడ్డును సైతం వెడల్పు చేస్తూ గోతులు పూడుస్తుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంప అధికంగా చేరటంతో రోడ్లు మూసుకుపోయినట్లు అయిపోయాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఆర్.అండ్ బి అధికారులు ముళ్ళకంపను కూడా జెసిపితో తొలగిస్తున్నారు. దీంతో రోడ్లు కూడా



వెడల్పుగా కనబడుతున్నాయి. అయితే మండలంలో చాలా రోడ్లు ఇంకా గోతులు మయంగానే ఉండగా వాటిపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. చాట్రాయి నుండి నరసాపురం వెళ్లే ప్రధాన రహదారిలో కూడా గోతులు విపరీతంగా ఉన్నాయని నిత్యం రద్దీగా ఉన్న ఈ రోడ్డుపై కూడా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఈనెల 09వ తేదీన ఉపాధి పనులపై ప్రజావేదిక

పెనుమంట్ర, జనవరి-07, ప్రభాతవార్త: ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం 10.00 గంటలకు ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 10 గంటలకు పెనుమంట్ర మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బివిఎస్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి పనులకు సంబంధించి 2023 సంవత్సరం ఏప్రిల్ 01వ తేదీ నుండి మార్చి 31వ తేదీ 2024వ వరకు జరిగిన పనులు పై సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కనుక ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కన్వర్జేన్సీ డిపార్ట్మెంట్ సిబ్బంది తప్పక హాజరు కావాలని సూచించారు.

# రబీపంట పై సూచనలు ఇచ్చిన జిల్లా అధికారి.



అత్తిలి - జనవరి 7 ( ప్రభాత వార్త ):జిల్లా వ్యవసాయ అధికారి జడ్ .వెంకటేశ్వర రావు. అత్తిలి మండలం లోని గ్రామ వ్యవసాయ సహాయకులతో వ్యవసాయాధికారి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. . వ్యవసాయ సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను సాధించి రైతులకు అన్ని పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రబీ నాట్లు మొదలయినందుకు రబీ ఈ పంట వెంటనే చేయవలసింది ఆదేశించారు. పాలి గ్రామంలోని ఈ పంట యాప్ పై వ్యవసాయ సహాయకులు రైతులతో పరిశీలించారు. రైతులకు నాట్లు వేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. కాండం తొలిచే పురుగు గ్రుడ్లను ఆకు చివర పెడుతుంద ని నారు నాటేటప్పుడు కొసలు విరిచి నాటాల ని సూచించారు. మొత్తం భాస్వరం ఎరువును దమ్ములోనే వేయాలన్నారు. నారు తీసేటపుడు మొక్కలు లేతాకుపచ్చగా ఉంటెనే మూన త్వరగా తిరుగుతుందన్నారు. నాలుగు నుండిఆరుఆకులున్న నారును ఉపయోగిం చా ల న్నారు. నాటిన తర్వాత ప్రతి రెండుమీటర్లకు 20సెం.మీ .బాటలు తీయటం వలన పైరుకు గాలి, వెలుతురు బాగా సోకి చీడపీడాల ఉధృతి కొంతవరకు అదుపుచేయవచ్చ న్నారు.

# జిల్లా జంతు సంక్షేమ సంఘ డైరెక్టర్ గా అజయ్ .

అత్తిలి - జనవరి 7 ( ప్రభాత వార్త ):పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జంతు సంక్షేమ సంఘం జిల్లా డైరెక్టర్ గా అత్తిలికి చెందిన ఆల్తి అజయ్ కుమార్ నియామకం పట్ల అత్తిలి మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జంతువులు,పశువులు,ముఖ్యంగా నోరులేని మూగజీవావాల పట్ల ప్రజలు జాలి, కరుణ, దయ చూపించాలని,వాటి సంరక్షణ బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆల్తి అజ యకుమార్ అన్నారు.జిల్లా జంతు సంరక్షణ సంఘం డైరెక్టర్ గా భాధ్యతల నిచ్చిన శాసన సభ్యులు




రాధాకృష్ణ కు అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు.

### పాఠశాలకు రిటైర్డ్ ఎమ్ ఈ ఓ విరాళం .



అత్తిలి - జనవరి 7 ( ప్రభాత వార్త ): అత్తిలి లో గల జొన్నలవారి లొకాలిటీ ప్రాథమిక పాఠశాల కు పెయింట్లు నిమిత్తం రిటైర్డ్ మండల విద్యాధికారి సీతాల వెంకట నారాయణ 20 వేల రూపాయలు విరాళంగా అందచేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి. నాగమణి తెలిపారు . పాఠశాల కు రంగులు వెలిసిపోవటంతో అభివృద్ధికి సహకరించాలని కోరటం తో 20 వేలు అందచేసినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన వెంకట నారాయణ కు నాగమణి , ఉపాధ్యాయిని పివిఎస్ మహాలక్ష్మి , పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చేబ్రోలు లక్ష్మి , సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. .

## ఇండ్ల నిర్మాణాలు మార్చి నెల ఆఖరికి కి పూర్తి చేయాలి.... ఎంపీడీవో కే వాణి




లింగపాలెం ప్రభాతవార్త :


మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇల్లు నిర్మాణాలు మార్చి 31వ తేదీ లోపు పూర్తిచేయాలని లింగపాలెం ఎంపీడీవో కే వాణి కోరారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా సుమారు 300 ఇల్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని ప్రజాప్రతినిధులు చొరవతో మార్చి 31వ తేదీ లోపు పూర్తి చేయించినట్లయితే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. కోటీ 47 లక్షల రూపాయలతో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందని పంచాయతీరాజ్ జగన్నాథ రావు వివరించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని 99 శాతం కొనుగోలు చేయడం జరిగిందని, ఆయా రైతులకు 24గంటల్లో వారి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. రైతులు ఈ పంట నమోదును చేయించుకున్నట్లయితే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీని ప్రతి ఒక్కరూ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

### వాన్ బరీ కార్మికులు, యాజమాన్యానికి కురిదిన వేతన ఒప్పందం

తణుకు, జనవరి 7(ప్రభాతవార్త): ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు వాన్ బరి యాజమాన్యం, కార్మికుల మధ్య వేతన ఒప్పందం కుదిరిందని యూనియన్ అధ్యక్షులు, సీపీఎం జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్, యూనియన్ ప్రధాన కార్యదర్శి వల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఏలూరు జేసీయల్ కార్యాలయంలో జేసీయల్ సమక్షంలో ఇరువురు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్, వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఈ అగ్రిమెంట్ ఏప్రిల్ 1, 2024 నుండి 2026 మార్చి వరకు రెండు సంవత్సరాలు అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి కార్మికులకు మాత్రమే అగ్రిమెంట్ జరుగుతుందని ఈ సారి స్టాఫ్ అండ్ వర్కర్స్ కూడా ఈ ఒప్పందంలో ఉన్నారని తెలిపారు. ఈ ఒప్పందం విజయవంతం కావడానికి యాజమాన్యం నుండి డైరెక్టర్ జి.బాల ప్రభాకర్, జీఎం ఎంవీఎస్ఎస్ఎన్ మూర్తి, హెచ్ఆర్డీజీఎం టి.వెంకటేశ్వరరావు, కార్మికులకు యూనియన్ ధన్యవాదములు తెలిపింది. అగ్రిమెంట్ వివరాలు ప్రకారం సంవత్సరానికి వర్కర్స్ కేడర్‌కి రూ. 3100, ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎగ్జిక్యూటివ్స్ కేడర్‌కి రూ. 3500, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్ కేడర్‌కి రూ 4000 చొప్పున పెంపుదల జరిగిందన్నారు. వర్కర్స్‌కి ఓటి డబుల్, స్టాఫ్‌కి ఒకటిన్నర అమలు చేయడం జరిగిందని, టీఏ రెండు సంవత్సరాలకు రూ. 3000 పెరిగడంతోపాటు నైట్ షిఫ్ట్ అలవెన్స్ రూ. 90 పెరిగగా. వీడీఏ పాయింటికి గవర్నమెంట్ రేటు కంటే అదనంగా రూ. 7.50 పెంచుకోవడం జరిగిందని చెప్పారు. బోనస్ రూ.13000, ఎన్ఎంఆర్‌లను పర్మినెంట్ చేయడం, స్టాఫ్ అండ్ వర్కర్స్‌కి రూ. 3 లక్షలు ఇన్సూరెన్స్ అమలు వంటి ఈ అంశాలపై కార్మికులు, యాజమాన్యం అంగీకారం జరిగిందన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
తేది: 06-01-2025, ప్రదేశం:భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

### అయ్యప్ప దీక్షలో ఆరితేరిన శ్రీనివాస్.




అత్తిలి - జనవరి 7 ( ప్రభాత వార్త ): ఏ దీక్ష అయినా కఠినంగానే ఉంటాయి . అయ్యప్ప దీక్షలో 38 సంవత్సరాలు పునీతుడై 39 వ పడి యాత్ర కు బయలు దేరుతున్నారు అత్తిలి కి చెందిన గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు . అత్తిలి శివాలయం సమీపంలో గల అయ్యప్ప దీక్షామందిరం గురుస్వామి శ్రీనివాసరావు అయ్యప్ప దీక్ష చేపట్టిన వారి చేత ఇరుముడులు కట్టించి శబరిమలై యాత్రకు వెళ్ళుతున్నారు. 38 సంవత్సరాలు శబరి మలై వెళ్ళి 39 వ పడి యాత్రను చేపట్టారు. దీక్షా మందిరంలో గల అయ్యప్ప దీక్షాదారులకు ఉచిత బిక్ష ,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దీక్ష చేపట్టిన వారు ఒంటి పూట భోజనం , చన్నీటి స్నానం , నేలపై నిద్రించటం , నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని గురుస్వామి శ్రీనివాసరావు తెలిపారు. తన చేతులమీదుగా అనేకమందికి ఇరుముడులు కట్టే అదృష్టం స్వామి కల్పించినట్లు తెలిపారు. 39 వ యాత్రకు వెళుతున్న గురుస్వామి శ్రీనివాసరావు ను పలువురు అభినందించారు.

# బేతపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన జెసి.

భీమవరం జనవరి 7 ప్రభాతవార్త : విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, విద్యార్థి దశలో బాగా చదువుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం భీమవరం మండలం బేతపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించిచారు. విద్యార్థులతో మమేకమై గంటకు పైగా విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చుని ఉపాధ్యాయురాలు చెప్పుచున్న పాఠాలను ఆలకించారు. మధ్యాహ్న భోజనాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యార్థులతో కలిసి కింద కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు తయారు చేసిన వంటలు రుచికరముగా ఉండాలని, మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని, వంటశాలలో అపరిశుభ్రత లేకుండా చూడాలని వంట నిర్వాహకులనుఆదేశించారు. ఈ సందర్భంలో తహసిల్దార్ రావి



రాంబాబు, మండల సర్వేర్ జి.నాగబాబు, ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్స్ అధికారులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఏలూరు బ్రాంచ్ (0660), 22బి-6-9, కొత్తాపేటవారి వీధి, పవర్‌పేట, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా-534002
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
తేది: 04-01-2025, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

### కొమ్మర పాఠశాలకు 10 స్టడీ మెటీరియల్ పంపిణి .



అత్తిలి - జనవరి 7 ( ప్రభాత వార్త ):కొమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ మాథ్స్ మాస్టారు ఎం.వి. సుబ్బరాజు , రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం-ఎస్టియు రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ముఖ్య అతిథిగా అత్తిలి మండల విద్యాశాఖ అధికారులు యన్. రమేష్ గ,ఎం వి ఎల్ కే ప్రసాద్ మాట్లాడుతూ , రాబోయే పరీక్షలకు ఇప్పటినుంచి సన్నద్ధం కావాలని 100 శాతం విజయం సాధించాలని కోరారు. సబ్జెక్టుల్లో ఏమైనా సందేహాలు ఉన్న ఉపాధ్యాయులు అడిగి తెలుసుకోవాలని కోరారు. ఈ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని, పాఠశాలకు, కుటుంబానికి అత్యున్నత ప్రమాణాలతో మంచి పేరు తీసుకురావాలని కోరారు. కోమ్మర గ్రామ పెద్దలు బాలకృష్ణం రాజు విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జే.నాగేశ్వరరావు మాట్లాడుతూ రెగ్యులర్ పాఠ్యాంశాలు తోపాటు ఈ స్టడీ మెటీరియల్ లో అంశాలను చదువు కోవాలని కోరారు. దాతలు సుబ్బరాజు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల శాఖ అధ్యక్షులు ఏ.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి . జే ఎస్ యన్ ప్రసాద్, రాష్ట్ర నాయకులు డి ఎం జి ప్రసాద్, ఎస్టియు మండల శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.


### మామిడి రైతులందరూ తామర పురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



ఆగిరిపల్లి జనవరి 7 ప్రభాతవార్త: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తామర పురుగుల పెరుగుదలకు అనుకూలంగా ఉండడం వలన మామిడి రైతులందరూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారిని కే. జ్యోతి ప్రియాంక సూచించారు. ప్రస్తుతం మామిడి పూత , పిందె దశలో ఉన్నందువలన తామర పురుగులు ఎక్కువగా నష్టపరిచే అవకాశం ఉందని కృష్ణవరం, సురవరం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తామర పురుగు నివారణ చర్యలు పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతులందరూ తామర పురుగు నివారణ నివారణ కొరకు వేప నూనె 5 ఏం ఎల్ ఒక లీటరు మరియు ఇమిడా క్లోరోప్లేడ్ 0.3 ఎంఎల్ ఒక లీటరు లేదా టీఎల్ తిమిదోక్షాం 0.25 గ్రాములు / ఒక లీటరు లేదా డెమో క్రోయేట్ 2 ఎమ్మెల్ ఒక లీటరు లేదా హిప్రో నిల్ 2 ఎంల్ ఒక లీటరుకుకలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి కె. జ్యోతి ప్రియాంక, , గ్రామ వ్యవసాయ సహాయకులు , గ్రామ రైతులు పాల్గొన్నారు..


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
తేది: 06-01-2025, ప్రదేశం:భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

### రుణాల రికవరీలు జిల్లాలో ప్రథమ స్థానం. ఏపీఎం దయ్యాల రాజశేఖర్.



ఆగిరిపల్లి జనవరి 7 ప్రభాతవార్త: ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య సమావేశం ఏపిఎం దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి వెలుగు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య కార్యదర్శి శ్రీమతి సయ్యద్ భాషీరా అధ్యక్షత వహించిన ఈసీ కమిటీ సమావేశంలో ఏపీఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం రుణాల రికవరీలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని, బ్యాంకు లింకేజీ రుణాల మంజూరు లో కూడా జిల్లాలో ముందంజ స్థానంలో ఉందని, ఆగిరిపల్లి మండలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు వారు తయారు చేసుకునే ఉత్పత్తులకు మై స్టోర్ అనే యాప్ ద్వారా, అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి సంస్థల లాగా ఇంటి వద్దకే ద్వాక్రా ప్రొడక్ట్స్ సప్లై చేయటం జరుగుతుందని తెలియజేశారు.

# వట్లూరు అంబేద్కర్ గురుకుల పాఠశాల తనిఖీ



ఏలూరు ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె .రత్న ప్రసాద్ పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత మరియు విద్యార్థునుల వసతి గదుల పరిశుభ్రతపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ పరిశుభ్రత మెరుగుపరచాలని అలాగే వారి రక్షణ కోసం మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం విద్యార్థునులకు చట్టాల పైన అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుంచే చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని ఇది విద్యార్థునులకు మరింత రక్షణ కల్పిస్తుందని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లో లైన న్యాయసహాయం అవసరమైన 15100 సంప్రదించవచ్చని సూచించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు కె. శ్రీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏ వస్తువును కొన్న తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, వస్తులోపమైన, సేవలలో లోపమైన జిల్లా వినియోగదారుల ఫోరం ను సంప్రదించవచ్చని సూచించారు. ఏ వ్యక్తికైనా వస్తువులలో గాని సేవలలో గాని లోపం సంభవించిన రెండు సంవత్సరాల లోపు వినియోగదారుల ఫోరం ను ఆశ్రయించవచ్చని, ఒక తెల్ల కాగితంపై సమస్యను వినియోగదారుల ఫారంలో సమర్పించిన సంబంధిత వ్యక్తులకు లేదా సంస్థలకు నోటీసు ఇచ్చి తగిన న్యాయం చేస్తామని సూచించారు. న్యాయవాది కే సునీత మాట్లాడుతూ నేటి మహిళలు సమాజంలో మరింత ఆత్మ విశ్వాసముతో జీవించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనడానికి చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు మరియు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి. ఝాన్సీ, లైబ్రరీన్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



# మహిళ మెడలో చైన్ చోరి

చాట్రాయి, జనవరి 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన తాతినేని కృష్ణకుమారి మెడలో చైన్ బలవంతంగా లాకెళ్లిన వైనమిది. వివరాలు ప్రకారం తాతినేని కృష్ణకుమారి రోడ్డుమీద నిలబడి ఉండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన దొంగలు ఒక్కసారిగా మెడలో ఉన్న నాలుగు కాసుల నానుతాడును తెంపుకుని పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న చాట్రాయి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గజపతిరావు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ప్రజరోగ్య పరిరక్షణ కు కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## - ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు టౌన్, జనవరి 07,ప్రభాత వార్త :ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఇచ్చిన హామీల అమలుకు విశేష కృషిచేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎన్నడూలేని విధంగా పరుగులు పెడుతున్నాయి అన్నారు. ఇదేక్రమంలో ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. దశలవారీగా ప్రజా సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండడంతో ప్రజలు కూడా ఎమ్మెల్యే బడేటి చంటి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్ళేందుకు ప్రత్యేక అసక్తి కనపరుస్తున్నారు అని తెలియచేసారు. తాజాగా మంగళవారం ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతులందించేందుకు వచ్చిన ప్రజల తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా



తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి ధైర్యాన్నిచ్చారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించిందని అన్నారు. దానిలో భాగంగానే కేవలం ఎన్టీఆర్ వైద్యసేవలకే పరిమితం కాకుండా అవసరార్ధులకు వివిధ మార్గాల్లో వైద్యసేవల్ని అందిస్తూ వస్తున్నామన్నారు. ప్రజలు ఈ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి స్టడీ మెటీరియల్ వితరణ

చాట్రాయి, జనవరి 7, ప్రభాతవార్త : పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను చనుబండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 45 మంది విద్యార్థులకు చనుబండ మండల పరిషత్ మెయిన్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.రవికుమార్ విరాళంగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఎస్టియు యూనియన్ స్టడీ మెటీరియల్ ను ముద్రించగా రవికుమార్ సొంత పైకంతో కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని ఉద్దేశంతో అందరికీ అర్థమయ్యే



భాషలో ఎస్ టియు స్టడీ మెటీరియల్ తయారు చేసిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పదో తరగతిలో వచ్చిన మార్పులు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట అవుతుందని ఆయన చెప్పారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగితే ఉత్తమ మార్కులు సాధించేందుకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చనుబండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విన్నకోట విశ్వ భారతి, ఎస్ టి యు జిల్లా నాయకులు సత్తెనపల్లి రాము, జి అమరయ్య, పాఠశాల సహ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 'డ్రింకర్ సాయి' నా స్థానం నిలబెట్టింది



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్‌ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత డిసెంబర్ 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన డ్రింకర్ సాయి సినిమా యునానమస్‌గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. డ్రింకర్ సాయి సినిమా యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రత్యేకప్రదర్శనను మీడియా మిత్రుల కోసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ కిరణ్ తిరుమలశెట్టి మాట్లాడుతూ మా డ్రింకర్ సాయి సినిమాను ప్రేక్షకుల నుంచి ఆదరణ దక్కింది. ఫస్ట్ వీక్ సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేసుకుని మంచి కలెక్షన్స్ తో సెకండ్ వీక్ మూవీ రన్ అవుతోంది. నేను అనుకున్న పాయింట్ ప్రేక్షకులకు బాగా రీచ్ అయ్యింది. హీరో ధర్మ, హీరోయిన ఐశ్వర్య తో పాటు ప్రతి క్యారెక్టర్ ను ప్రేక్షకుల ఇష్టపడుతున్నారు. ఈ సినిమాతో దాదాపు 20 మంది కొత్త వాళ్లను ఇంట్రడ్యూస్ చేశాను. మా మూవీ రిజల్ట్ పట్ల ప్రొడ్యూసర్స్ హ్యాపీగా ఉన్నారు. థియేటర్స్‌లో చిన్న సినిమాల పరిస్థితి బాగా లేదు. కానీ మా మూవీకి వసూళ్లు బాగున్నాయంటూ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. డ్రింకర్ సాయి మూవీని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అన్నారు. ప్రొడ్యూసర్ బసవరాజు లహరిధర్ మాట్లాడుతూ, డ్రింకర్‌సాయి కమర్షియల్ గా మంచి సక్సెస్ సాధించింది. ఇప్పటిదాకా 5.75 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. ప్రేక్షకులకు మా మూవీ రీచ్ కావడంతో మీడియా మిత్రులు ఎంతో సపోర్ట్ చేశారు. మా సక్సెస్‌లో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అన్నారు. డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు వస్తున్న రెస్పాన్స్ సంతోషంగా ఉంది. మా డైరెక్టర్ చెప్పాలనుకున్న కాన్సెప్ట్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యింది. ఈ సినిమా రిజల్ట్ పట్ల మేమంతా సంతృప్తిగా ఉన్నాం. సెకండ్ వీక్ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. హీరోధర్మ మాట్లాడుతూ డ్రింకర్ సాయి సినిమాను ఆదరించడం ద్వారా చిత్ర పరిశ్రమలో యువ హీరోగా నాకో స్థానం కల్పించారు ప్రేక్షకులు.

# '1000 వర్డ్స్' ప్రెస్‌మీట్

అరవింద్ కృష్ణ, బిగ్ బాస్ ఫేమ్ దివి, మేఘన శ్రీనివాస్, వినయ్ కీలక పాత్రల్లో విల్లర్ట్ ప్రొడక్షన్ హౌస్ బ్యానర్‌లో '1000 వర్డ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాకు రమణ విల్లర్ట్ నిర్మాతగా వ్యవహరిస్తూనే డైరెక్షన్ చేశారు. కే రవి కృష్ణా రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా పని చేశారు. ఈ సినిమాకు డా.సంకల్ప్ కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందించగా.. శివ కృష్ణ సంగీతం అందించారు. సినిమాటోగ్రఫర్‌గా శివ రామ్ చరణ్ పని చేశారు. స్పెషల్‌గా ఈ మూవీని ప్రదర్శరించారు. ఈ చిత్రం స్పెషల్ ప్రీమియర్‌కు రేణూ దేశాయ్, ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చి రెడ్డి, మధుర శ్రీధర్, జ్యోతి పూర్వాజ్, సుకు పూర్వాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. స్పెషల్ షోను వీక్షి ంచిన అనంతరం..రేణూ దేశాయ్ మాట్లాడుతూ, రమణ ఫోటో గ్రాఫర్‌గా నాకు తెలుసు. ఆయన ఓ కథ చెప్పాడు. బాగానే అనిపించింది. కానీ ఎలా తీసి ఉంటారా? అని అనుకున్నాను. ఈ మూవీ చూశాక అద్భుతంగా అనిపించింది అన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1000 వర్డ్స్ అద్భుతమైన చిత్రం. అందరినీ కంటతడి పెట్టించారు. ఈ చిత్రానికి కచ్చితంగా అవార్డులు వస్తాయి. ప్రతీ ఒక్కరి హృదయాల్ని కుదిపేస్తుంది. చాలా రోజులకు ఓ చక్కటి సినిమాను చూశానని అనిపిస్తుంది అని అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ, 1000 వర్డ్స్ ప్రాజెక్టులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రమణతో ఓ సారి ఫోటో షూట్ చేశాను. మీరు ఎప్పుడైనా సినిమా చేస్తే నాకు చెప్పండి సర్ అని అన్నాను. నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, పాత్రను చక్కగానే పోషించానని అనుకుంటున్నాను అన్నారు.డైరెక్టర్, నిర్మాత రమణ విల్లర్ట్ మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా నేను ఓ మంచి సినిమాను చేయాలని తపిస్తూనే ఉన్నాను. నాకు కథలు రాయడం రాదు. నేను చాలా కథలు వింటూ వచ్చాను. అప్పుడే సంకల్ప్ ఈ కథతో వచ్చారు. ఓ తల్లి బిడ్డను కనేప్పుడు పడే బాధను చెప్పాలని, చూపించాలనే ఈ సినిమాను తీశాం.





జాన్వీ కపూర్ నయా లుక్

# 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

విక్టరీ వెంకటేష్, హిట్ మెషీన్ అనిల్ రావిపూడి, సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న సంక్రాంతికి వస్తున్నాం విడుదలైన మూడు పాటలు చార్ట్ బస్టర్స్‌గా మారడంతో థియేట్రికల్ ట్రైలర్ కోసం సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్‌లో భారీగా తరలివచ్చిన అభిమానులు, ప్రేక్షకులు సమక్షంలో ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో హీరో వెంకటేష్ స్టేజ్‌పై డ్యాన్స్ చేయడం అభిమానులు ఉర్రూతలూగించింది. ఓ ఇన్ఫ్లూయన్స్ వున్న వ్యక్తిని కిడ్నాప్ చేయడం చుట్టూ



కథ తిరుగుతుంది, దాని గురించి వార్తలు బయటికి వస్తే ప్రభుత్వమే కూలిపోతుంది. దీనిని నుంచి గట్టెక్కించగల ఎక్స్‌పర్ట్‌ని ప్రభుత్వం ఆశ్రయిస్తుంది. వెంకటేష్ ఎక్స్ పోలీసు, కంప్లీట్ ఫ్యామిలీ మ్యాన్. అతని భార్య భాగ్యం (ఐశ్వర్య రాజేష్)తో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతూ వుంటారు. వెంకటేష్ మాజీ ప్రియురాలు, పోలీసుగా ఉన్న మీనాక్షిచౌదరి కిడ్నాప్ కేసును ఛేదించడంలో సహాయం కోసం అతనిని సంప్రదించడంతో వారి ప్రశాంత జీవితానికి ఇబ్బంది కలుగుతుంది. వెంకటేష్ మిషన్‌ను చేపట్టడానికి అంగీకరిస్తాడు, అయితే భాగ్యం సపోర్ట్‌తో అతను ఆపరేషన్‌లో భాగం కావాలని పట్టుబటతాడు. దర్శకుడు అనిల్ రావిపూడి తన గత చిత్రం భగవంత్ కేసరిలో విలక్షణమైన ఎంటర్‌టైనర్‌తో ఆకట్టుకున్నాడు. సంక్రాంతికి వస్తున్నాంతో మరో సరికొత్త అనుభూతిని అందించారు. ట్రైలర్‌లో సూచించినట్లుగా ఈ చిత్రం ట్విస్ట్‌లు, థ్రిల్స్, యాక్షన్ డ్రామాను బ్లెండ్ చేస్తుంది. వెంకటేష్ ఎలక్ట్రిఫైయింగ్ పెర్ఫార్మెన్స్ అందించారు, కామెడీ, ఫ్యామిలీ డైనమిక్స్, హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లలో ఆదరగొట్టారు. ఐశ్వర్య రాజేష్ ఆదర్శ భార్యగా ఆకట్టుకుంది, మీనాక్షిచౌదరి వెంకటేష్ మాజీ ప్రేయసిగా, టఫ్ పోలీసుగా కథాంశానికి డెప్త్ జోడించారు. ఈ ట్రై యాంగిల్ రిలేషన్ కథకు ఆసక్తికరమైన డైనమిక్‌ని తెస్తుంది. ట్రైలర్ ఫన్, యాక్షన్, సస్పెన్స్, ఫ్యామిలీ డ్రామా పర్ఫెక్ట్ మిక్స్. సాంకేతికంగా, విజువల్స్ అద్భుతంగా వుంది, సమీర్ రెడ్డి అసాధారణమైన సినిమాటోగ్రఫీ, భీమ్స్ సిసిరోలియో పవర్ ఫుల్ స్కోర్‌తో కట్టిపడేశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎ.ఎస్.ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు, స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ. యాక్షన్ సన్నివేశాలకు రియల్ సతీష్ కొరియోగ్రఫీ అందించారు. సంక్రాంతికి వస్తున్నాం సంక్రాంతికి పర్ఫెక్ట్ ఛాయిస్, పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియన్స్ ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తుంది. ఈచిత్రం జనవరి14, 2025న సంక్రాంతికి విడుదల కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ చూస్తుం టే చాలా ఆనందంగా వుందన్నారు.

# 'కింగ్‌స్టన్' ఫస్ట్ లుక్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్, ట్యాలెంటెడ్ యాక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంటెంట్‌బేస్డ్ మూవీ కింగ్‌స్టన్‌లో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని స్టార్ హీరో శివకార్తికేయన్ లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. జీ స్టూడియోస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఉమేష్ కెఆర్ బన్సాల్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు ప్రత్యేకమైన, ఆకట్టుకునే కథలను అందించడంలో మా నిబద్ధతకు కింగ్‌స్టన్ నిదర్శనం. జివి ప్రకాష్‌కుమార్ అద్భుతమైన ప్రతిభ, విజన్ గల టీంతో, ఈ ఫాంటసీ అడ్వంచర్ సముద్రపు నేపథ్యాలు వీక్షకులను ఆకట్టుకునేలా వుంటుంది అన్నారు. కొత్త దర్శకుడు కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జివి ప్రకాష్, దివ్య భారతి లీడ్ రోల్స్ పోషించారు, ఇందులో 'మెర్కు తొడార్చి మలై' ఫేమ్ ఆంటోని, చేతన్, కుమారవేల్, సాబు మోహన్‌లతో పాటు పలువురు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ధివేక్ ఈచిత్రానికి డైలాగ్స్ రాశారు. ఎడిటింగ్ పనులను శాన్ లోకేష్ పర్యవేక్షిస్తుండగా, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్.మూర్తి పని చేస్తున్నారు. హారర్ అడ్వెంచర్ జానర్‌కి చెందిన ఈ చిత్రానికి దిలీప్ సుబ్బరాయన్ మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ లకు కొరియోగ్రఫీ చేశారు, దీనిని జీ స్టూడియోస్, పారలల్ యూనివర్స్ పెద్ద కాన్వాస్‌పై నిర్మించాయి. దినేష్ గుణ క్రియేటివ్ ప్రొడ్యూసర్ జివి ప్రకాష్ కుమార్ కింగ్‌స్టన్‌లో అనేక ప్రత్యేక అంశాలలో పాలుపంచుకున్నారు. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ బ్యానర్ పేరుతో ఈ సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఇది నటుడిగా అతని 25వ చిత్రం. ఇంకా, ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటైన జీ స్టూడియోస్‌తో అతని సహకారం అంచనాలను పెంచింది. ఈ సినిమా టీజర్‌ను జనవరి 9న విడుదల చేయనున్నట్టు నిర్మాతలు తెలియజేశారు.



# 'గేమ్ ఛేంజర్'లో బెస్ట్ క్యారెక్టర్ చేశా: అంజలి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా అంజలి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

**సంక్రాంతికి మీ రెండు చిత్రాలు వస్తున్నాయి? దాని గురించి చెప్పండి?**
ఏ యాక్టర్‌కి అయినా సరే సంక్రాంతికి సినిమా వస్తుందంటే ఆనందంగా ఉంటుంది. తెలుగులో గేమ్ చేంజర్, తమిళంలో విశాల్ చిత్రం రాబోతోంది. ఈ రెండు చిత్రాలకు మంచి రెస్పాన్స్ వస్తుందని ఆశిస్తున్నాను.

**గేమ్ ఛేంజర్‌లో మీ కారెక్టర్ గురించి చెప్పండి?**
గేమ్ చేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు.

**మీ పాత్ర కోసం మీరు చేసుకున్న ప్రిపరేషన్స్ ఏంటి?**
పార్వతి పాత్ర కోసం నేనేమీ ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వలేదు. నా పాత్రలో సస్పెన్స్, ట్విస్ట్ ఉంటుందని శంకర్ ఆల్రెడీ చెప్పారు. కాబట్టి ఇంకా నేను ఆ కారెక్టర్ గురించి ఎక్కువగా చెప్పకూడదు. అది థియేటర్‌లో ఆడియెన్స్ చూసినప్పుడు చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. సెట్స్ నుంచి వచ్చినా కూడా ఈ పాత్ర చాలా రోజులు నన్ను వెంటాడుతూనే వచ్చింది. నా కెరీర్‌లో ఇదే బెస్ట్ కారెక్టర్.

**మీ పాత్రకు నేషనల్ అవార్డు వస్తుందని అంతా అంటున్నారు?**
నేను కూడా కథ విన్నప్పుడు అలానే అనుకున్నాను. నాక్కూడా అలానే అనిపించింది. అంతా అంటున్నట్టుగా అదే నిజమైతే అంతకంటే గొప్ప విషయం, సక్సెస్ ఇంకేం ఉంటుంది. ఆ దేవుడి దయ వల్ల అది నిజం కావాలి.

**ఈ పాత్రను పోషించడంలో మీకు ఎదురైన సవాళ్లు ఏంటి?**
బయటే జరిగే సంఘటనలు, ఎదురైన అనుభవాల నుంచే ఏ యాక్టర్ అయినా కూడా తెరపై నటించేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ



ఈ సినిమాలోని కారెక్టర్, ఆ బ్యాక్ డ్రాప్ చాలా కొత్తది. నాకు ఇలాంటి ఘటనలు, మనుషులు ఎప్పుడూ ఎదురు కాలేదు. చాలా కొత్తగా అనిపించింది.

# ఏప్రిల్ 10న 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్, కోలీవుడ్ సూపర్ స్టార్ అజిత్ కుమార్‌తో వారి అప్ కమింగ్ మల్టీ లింగ్వెల్ వెంచర్ గుడ్ బ్యాడ్ అగ్లీని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హైప్రొఫైల్ ప్రాజెక్ట్ ఇప్పటికే పోస్టర్‌లతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మైత్రీ మూవీ మేకర్స్ తమిళ చిత్రసీమలోకి ప్రవేశిస్తున్నందున, ఈ స్టార్‌స్టడెడ్ ప్రాజెక్ట్ కోసం అంచనాలు భారీగా ఉన్నాయి, ఇది గ్రిప్పింగ్ యాక్షన్, ఆకట్టుకునే డ్రామా బ్లెండ్‌గా వుంటుంది. అజిత్‌ని క్రేజీ అవతార్‌లో చూడటానికి అభిమానులు ఎదురుచూస్తున్నారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 10, 2025న విడుదలవుతున్న ఈ చిత్రం వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, అజిత్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అదరగొట్టారు. చేతిలో తుపాకీతో సోఫాలో కూర్చున్న అతను, ఇంటెన్సిటీ, సస్పెన్స్‌తో కూడిన పెర్ఫార్మెన్స్ అందిస్తానని హామీ ఇచ్చారు. మార్క్ ఆంటోని విజయం తర్వాత, స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌లను రూపొందించడంలో నైపుణ్యం కలిగిన దర్శకుడు అధిక్ రవిచంద్రన్, అజిత్ కుమార్‌ను మల్టీ లేయర్డ్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ ఫీమేల్ లీడ్‌గా నటిస్తున్నారు.ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్ సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ హై బజెట్ తోనిర్మిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ భారతీయ చలనచిత్రంలో ఒక మైలు రాయి చిత్రంగా నిలుస్తుందని హామీ ఇచ్చింది. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సౌండ్ ట్రాక్ అందించగా, అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.ఎడిటింగ్‌ను విజయ్ వేలుకుట్టి నిర్వహిస్తుండగా, ప్రొడక్షన్ డిజైన్‌ను జి ఎం శేఖర్ పర్యవేక్షిస్తున్నారు. మేకర్స్ విడుదల తేదీని ప్రకటించినందున, త్వరలో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తారు. తారాగణం: అజిత్ కుమార్, త్రిష కృష్ణన్, ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్, సునీల్ సాంకేతిక సిబ్బంది, రచన, దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్ ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్, స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అనువర్ధన్/ రాజేష్‌కమర్సు.




# 'గాలి ఊయలలో' ఫస్ట్ సింగిల్

ఫాంటసీ హారర్ థ్రిల్లర్ విజువల్ మాస్టర్ పీస్ అగాతియా ఫస్ట్ సింగిల్ గాలి ఊయలలో రిలీజ్ చేశారు మేకర్స్. ఇది సంగీత, సినీ ప్రేమికులకు మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. మాస్ట్రో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ ట్రాక్ అద్భుతమైన విజువల్స్‌తో పాటు 2025లో బిగ్గెస్ట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని వాగ్దానంచేసే మెలోడీలను బ్లెండ్ చేసింది. గాలి ఊయలల్లో మిస్టరీ, ఎమోషన్స్ ఎసెన్స్‌ని అందిస్తోంది. ఇళయరాజా సిగ్నేచర్ పియానో పీస్‌తో ప్రారంభమైన ఈ పాట, మరుపురాని అనుభూతిని అందిస్తూ, ఒక సోల్ ఫుల్ మెలోడీగా అలరిస్తోంది. యువన్ శంకర్ రాజా, మెలోడీలలో మాస్టర్, శ్రోతలను లోతుగా ఆకట్టుకునే పాటని రూపొందించారు. శ్రీధర్ మాస్టర్ కొరియోగ్రఫీ, దీపక్ కుమార్ పాడి అందించిన ఉత్కంఠభరితమైన సినిమాటోగ్రఫీ ఈ పాటను విజువల్ ట్రీట్‌గా నిలిపాయి. దర్శకుడు, పాటల రచయిత పా.విజయ్ మాట్లాడుతూ ఈ పాట కేవలం మెలోడీ కాదు ఇది ఒక ప్రయాణం. ఇది ఇళయరాజామ బీథోవెన్‌ల ప్రతిభను కలిగి ఉండాలని నేను కోరుకున్నాను. నేను ఈ ఐడియాను యువన్‌కి అందించగా, అతను కేవలం 10 నిమిషాల్లో మ్యాజిక్ సృష్టించాడు. ఇది టైమ్‌లెస్ ట్యూన్‌లు, మోడ్రన్ సెన్సి బిలిటీల సమ్మేళనం అన్నారు. యువన్ శంకర్ రాజా తన అనుభవం గురించి చెబుతూ.. పా.విజయ్‌తో కలిసి పని చేయడం ఎప్పుడూ ప్రత్యేకమే. మేము కలిసి 300 పాటలకు పైగా పని చేసాము. గాలి ఊయలలో మా నాన్నగారి పియానో పీస్, బీథోవెన్ ట్యూన్‌ను చేర్చడం గురించి అతను చెప్పినప్పుడు, నేను థ్రిల్ అయ్యాను. ఇది నా అత్యుత్తమ మెలోడీలలో ఒకటి అని నేను నిజంగా నమ్ముతున్నాను అన్నారు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ డాక్టర్. ఇషారి కె.గణేష్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. అఘటియా ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, ప్రతి అంశం ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించేలా జాగ్రత్తగా రూపొందించబడింది. గాలి ఊయలలో ఈ ప్రాజెక్ట్ బిగ్ ఎసెట్ యువన్ అసాధారణమైన సంగీతం ప్రత్యేక ఆకర్షణ. ఈ పాట ఈ సినిమా నిర్మాణంలో ఉన్న అంకిత భావం, అభిరుచికి నిదర్శనం.



# 'హత్య' ఫస్ట్ లుక్ విడుదల

మహాకాళ్ పిక్చర్స్‌పై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ తెరకెక్కిస్తున్న 'హత్య' ఫస్ట్ లుక్ విడుదల ప్రస్తుతం థ్రిల్లర్ జానర్ చిత్రాలకు మంచి డిమాండ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 'మధ' అంటూ సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన శ్రీ విద్యా బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ మూవీతో రానున్నారు. ఈ సినిమాను మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రవి వర్మ కనిపిస్తున్న తీరు.. రక్తంతో కనిపిస్తున్న ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ థ్రిల్లర్ మూవీ రాబోతోన్నట్టుగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తే అర్థం అవుతోంది. ఈ చిత్రానికి అభిరాజ్ రాజేంద్రన్ నాయర్ సినిమాటోగ్రఫర్‌గా, నరేష్ కుమారన్ పి సంగీత దర్శకుడిగా పని చేస్తున్నారు. అనిల్ కుమార్ పి ఈచిత్రానికి ఎడిటర్‌గా, ఎస్ ప్రశాంత్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించి మరిన్ని అప్డేట్లు ఇవ్వనున్నట్టుగా టీం ప్రకటించింది. నటీనటులు: ధన్య బాలకృష్ణ, రవివర్మ, పూజా రామచంద్రన్ తదితరులు సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: శ్రీ విద్యా బసవా నిర్మాత: ఎస్ ప్రశాంత్ రెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అభిరాజ్ రాజేంద్రన్ నాయర్ సంగీత దర్శకుడు: నరేష్ కుమారన్ పి ఎడిటర్: అనిల్ కుమార్ పి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ శ్రీకాంత్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్: ఎస్ ప్రశాంత్ రెడ్డి సౌండ్ డిజైన్: సింక్ సినిమా సచిన్ సుధాకరన్, హరిహరన్ సౌండ్ మిక్స్: అరవింద్ మీనన్.



# మానసికంగా ఎదుగుదల లేని పిల్లలకు తల్లిగా..


రామలీల

కన్నబిడ్డలు అల్లరి చేస్తేనే ఒక్కోసారి చిరాకు పడతాం. అందులోనూ మానసికంగా ఎదుగుదల లేని వాళ్లను పెంచాలంటే.. మరింత కష్టం. ఇలా 220 మందిని గత 24 ఏళ్లుగా కంటికి రెప్పలా కాచుకుంటుంది ఓ మాతృమూర్తి. హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల, ఆవిడ గుర్చి తెలుసుకుందాం..

బిడ్డ పడే ఆవేదనే కాదు... ఓ తల్లి పడే కష్టమూ మరో తల్లికే తెలుస్తుంది అనే అనుభవపూర్వకంగా తెలుసుకున్నాకే... మానసిక దివ్యాంగులకోసం కేంద్రాన్ని నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నా. మాది హనుమకొండ 16వ ఏట డాక్టర్ హరినాద్ నాకు పెళ్లయ్యింది. మాకు పాప అర్చన తరవాత అబ్బాయిలు మంజునాథ్, సాయికృష్ణ పుట్టారు. చిన్నోళ్లు ఇద్దరూ మానసిక దివ్యాంగులు.

**మా పిల్లల్ని చేర్చుకోమన్నారు...** మా వారి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో ఉండాల్సి వస్తుంది. మానసిక దివ్యాంగులైన పిల్లలు ఉన్నారనే కారణంతో మాకెవరూ ఇల్లు అద్దెకు ఇచ్చేవారు కాదు. ఒక దశలో ఆరు నెలల్లో ఐదు ఇళ్లు మారాల్సి వచ్చింది. వీరి భవిష్యత్తు తలచుకుని ఎన్ని రాత్రుళ్లు ఏడుస్తూ కూర్చునేదాన్నో. ఈ బాధల నుంచి మనసు మళ్లించుకోవడానికి చదువుపై దృష్టి సారించా. ఎల్ఎల్బీ పూర్తి చేశా. అప్పుడే పిల్లల్ని హైదరాబాద్ లోని ఓ సంస్థలో చేరుద్దామని తీసుకెళ్తే చేర్చుకోలేదు. దాంతో ఎలాగైనా నా బిడ్డల్ని మామూలు వ్యక్తులుగా తీర్చిదిద్దాలని, రాజమహేంద్రవరం ఏలూరులో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా.. క్షేత్రస్థాయి పర్యటనలో ఓరోజు ఊరికి దూరంగా ఉన్న ఓ గుడిసె దగ్గరకు వెళ్లా. అక్కడ ఓ మహిళ మానసికంగా ఎదుగుదల లేని తన కూతురుతో నివసిస్తోంది. తనతో మాట్లాడితే... ఆ పాపని ఎక్కడైనా వదిలేస్తే తప్ప కొడుకులు, భర్త ఇంట్లోకి రానివ్వనన్నారని బాధపడింది. ఆ సంఘటన నా ఆలోచనా దిశనే మార్చేసింది. ఆ తల్లి కష్టం మరెవరికీ రాకూడదనే ఉద్దేశంతో 2001లో హనుమకొండలో మా అమ్మ మల్లికాంబ పేరు మీద ఓ మనోవికాస కేంద్రాన్ని స్థాపించాను. మానసిక ఎదుగుదల లేని నా కుమారులతో పాటూ మరో ఇద్దరితో ఈ ప్రస్థానం మొదలైంది. ఈ కేంద్రం ఏర్పాటుకు నా స్నేహితురాలు భాగ్యలక్ష్మి ృ, అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌సాయం చేశారు.



**ఇంటింటికీ వెళ్లి...**మొదట ఎక్కడెక్కడ మానసిక దివ్యాంగులు ఉన్నారో గుర్తించి మా కేంద్రానికి పంపించమని అడిగాం. వాళ్లని తీసుకురావడానికి వెళ్తే కాలనీవాళ్లు మా వ్యానుని రానిచ్చేవారు కాదు. మా దగ్గరున్న వాళ్లలో చాలామంది బస్టాండులు, రైల్వేస్టేషన్లలో వదిలేసిన వారే. అలాంటివారందరికీ ఇక్కడ మేం ఆత్మీయ స్పర్శ అందిస్తాం. ప్రస్తుతం మా దగ్గర 220 మంది చిన్నారులు ఆశ్రయం పొందుతున్నారు. మానసిక పరిపక్వత లేకపోవడంతో ఈ పిల్లలు ఎప్పుడు ఏం చేస్తారో తెలియని పరిస్థితి. ఊరికే ఏడుస్తారు.. కొడతారు. కాలకృత్యాలూ తీర్చుకోలేరు. ఇలాంటి వారిని సంరక్షి ంచాలంటే చూసే వారికి అమ్మలాంటి మనసుండాలి. మా దగ్గర ఉన్న 45 మంది సిబ్బంది అంతా అలాంటివారే. మానసిక దివ్యాంగులైన వారి బిడ్డలూ ఇక్కడే ఉన్నారు.

**రామోజీ ఫౌండేషన్‌తో...** ఇంతమంది పిల్లల నిర్వహణ ఆషామాషీ కాదు. వీరందరికీ ఆహారం కోసమే ప్రతి నెలా సుమారు రూ.6లక్షల వరకూ ఖర్చవుతోంది. దాతలు చేయూతనిస్తున్న ఒక్కోసారి ఆర్థిక కష్టాలు తప్పవు. అయినా సరే, గత 24 ఏళ్లుగా సంస్థను మనోధైర్యంతో ముందుకు వెళ్తున్నాం. మా రేకుల షెడ్డులో ఉన్న సంస్థతో వర్షాలకు పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు. శాశ్వత భవన నిర్మాణానికి రామోజీ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఇప్పుడు... నేను లేకపోయినా పిల్లలంతా మా సంస్థ నీడలో చల్లగా ఉండగలరనే ధైర్యం వచ్చింది. ఈ కేంద్రం నిర్వహణలో మా నాన్న సదానందరావు తోడ్పాటు ఉంది. □

## తిరుప్పావై

### 24వ పాశురము



అని ఇవ్వులకమళందాయ్ !
అడిల్పోత్తి,
చ్చెన్దంగు తైంటిలంగై శెత్తాయ్ !
తిఱల్ పోత్తి,
పొన్ఱ చ్చగడ ముత్తైతాయ్!
పుకళ్‌పోత్తి,
కున్రు కుడిలా వెఱిందాయ్ !
కళల్‌పోత్తి,
కున్రు కుడైయా వెడుత్తాయ్ !
గుణమ్‌పోత్తి
వెన్రుపగై కెడుక్కుమ్ నిన్‌కైయిల్
వేల్పోత్తి,
ఎన్రెన్రున్ శేవగమే యేత్తి ప్పఱై
కొళ్వాన్,
ఇన్రు యామ్ వన్దోం ఇరంగేలో
రెమ్బావాయ్

బలిచక్రవర్తి దగ్గరనుండి మూడరుగుల దానము స్వీకరించి కొలిచిన నీ పాదములకు మంగళం. రామాన తారములో దక్షి ణదిశ యందు అందమైన లంకానగరమును ధ్వంసమొనర్చిన నీ బలమునకు మంగళము.కృష్ణావతారములో శకటరూపములో నున్న రాక్ష సుని కాలితోతన్ని వాని ప్రాణములు తీసిన కీర్తికి మంగళము, అదే అవతారములో దూడరూపమున నున్న రాక్షసుణ్ణి కాళ్ళతో పట్టుకొని వడిసెలలో రాయివలె విసిరి వెలగ చెట్టు రూపముననున్న మరొక రాక్షసుణ్ణి చంపిన నీ పాదములకు మంగళం.గోవర్ధనపర్వతమును ఎత్తి అందరిని రక్షి ంచిన నీ గుణమునకు మంగళము. శత్రువుల నందరిని చంపిన నీ చేతిలోని వేలా యుధమునకు మంగళము.నీ వీరచరితమును స్తుతిస్తున్నాము. ఖిపరఖి యను సాధనమును పొందుటకు వచ్చినాము. అనుగ్రహింపుము. ఫలం శుభప్రదమైన జీవితం"

## విరిగిన పాలను ఇలా వాడచ్చు!



వాతావరణం వేడిగా ఉన్నప్పుడే కాదు.. పాలు కాచాక ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టకుండా బయట ఉంచడం వల్ల కూడా అవి విరిగిపోతాయి. అలాగని విరిగిన ప్రతిసారీ వాటిని యటపడే యలేం.. కలాకండ్, పన్నీర్.. వంటివీ తరచూ చేసుకోలేం. అందుకే ఈసారి ఇలా ట్రై వేయమంటున్నారు నిపుణులు. బేకింగ్ మిశ్రమాన్ని కలిపే కోసం పెరుగు, బటర్, క్రీమ్ ఉపయోగించడం సహజమే. అయితే వీటికి బదులుగా విరిగిన పాలననూ వినియోగించు కోవచ్చు నిపుణులు. ముఖ్యంగా బ్రెడ్, ప్యాంకాక్స్, కేక్స్, వంటి బేకింగ్ మిశ్రమాల తయారీలో ఈ పాలను ఉపయోగిస్తే మరింత రుచికరంగా, పర్‌ఫెక్ట్‌గా వస్తాయంటు న్నారు. .. ఈ వాతావరణం చాలామందికి చర్మం పొడిబారుతుంటుంది. పొలుసులుగా ఊడిపోతుంది. ఇలాంటప్పుడు విరిగిన పాల మిశ్రమాన్ని చర్మానికి అప్లై చేసుకొని కాసేపు మర్దన చేసుకోవాలి. పావుగంట తర్వాత నీటితో కడిగేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఈ చిట్కా చర్మానికి మెరుపునూ అందిస్తుంది... విరిగిన పాలలో క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది మొక్కలు ఏపుగా పెరిగేలా చేస్తుంది. అందుకే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లలో, ముఖ్యంగా టొమాటో చెట్ల మొదళ్లలో వేస్తే ఆశించిన ఫలితం వస్తుంది. చికెన్, మటన్, చేపలు.. వీటిలోని పెరుగు మాంసాహార వంటకాల తయారీలో, మజ్జిగను వాడుతుంటాం. అయితే వీటికి బదులుగా విరిగిన పాలతోనూ ఈ మాంసాన్ని మ్యారినేట్ చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. వంటకాల రుచిని పెంచుకోవచ్చం టున్నారు. .. కాయగూరలు, పండ్లతో తయారుచేసుకునే సలాడ్ డ్రెస్సింగ్ కోసం ఈ విరిగిన పాలను ఉపయోగించుకో వచ్చు! వాటి రుచి పెరుగుతుంది. కోడిగుడ్డులో ఆమ్లెట్, పొరటు.. ప్లాస్టిక్ తయరుచేసేటప్పుడు ముందుగా గుడ్లను బీట్ చేసుకుంటాం. ఈ విధంగా కొన్ని విరిగిన పాలను వేసి బీట్ చేస్తే.. అవి మరింత రుచిగా వస్తాయ!స్మూతీస్ తయారీ లోనూ విరిగిన పాలను వాడడం వల్ల వాటి చిక్కదనం, రుచి.. రెండూ పెరుగుతాయం టున్నారు నిపుణులు. □



## చొంగ కార్చడానికి కారణం ఇదే..



**6 నుంచీ 12 నెలల వయసున్న పిల్లలు చొంగకారుస్తుంటారు.** దానికి తల్లే కారణం అంటుంటారు. పెద్దవాళ్లు గర్భంతో ఉన్నప్పుడు ఆమె ఏదో తినడం మర్చిపోయింది. అందుకే పిల్లాడు చొంగకారుస్తున్నాడు అని చెబుతుం టారు. వినడానికి విచిత్రంగా ఉంది కదా. ఇది తగ్గాలంటే కారం పెట్టాలి. తల్లి తినాలనుకుని వదిలేసింది మేన మామకు పెట్టండి లాంటి సలహాలూ ఇస్తుం టారు. నిజానికి పిల్లల్లో కార్బో హైడ్రేట్స్ జీర్ణం చేసుకునే శక్తి వచ్చింది అని చెప్పడానికి ఇదొక సూచన. వాళ్ళ కూర్చోగలిగి, వస్తువులు నోట్లో పెట్టుకుంటే అప్పటి నుంచీ వాళ్లకు కార్బోహైడ్రేట్స్ (ఉగ్గు) పెట్టొచ్చునట. □

## సమోసా మేకర్



ఎప్పుడైనా ఓసారి తినడానికి సమోసా చిరుతిండిలా బావుంటుంది కదా! కానీ, దాన్ని కచ్చితమైన ఆకారంలో చేయాలంటే కాస్త కష్టం. అందుకే, ఇంట్లోనే ఆరోగ్యంగా ఉన్నారు ఈ 'ఎలక్ట్రిక్ సమోసా మేకర'న్ను తీసుకొచ్చారు. దీన్లో నాన్‌స్టిక్ కోటింగ్ ఉండి, సమోసాలూ పర్ఫెక్ట్ వస్తాయి. పిల్లలకు అప్పటికప్పుడు వేడివేడిగా చేసి పెట్టొచ్చు. □


## అందంగా మెప్పించాయ్ !

అందానికి కొత్త, పాత ఏముంది ఆదో నిరంతర ప్రక్రియ అనుకుంటాం కదా! కానీ ఏటా ట్రెండ్ అయ్యే వాటిలో 'బ్యూట్' అంశాలూ బోలెడు. అలా ఈ ఏడాది మేకప్, స్కిన్ కేర్ అంశాల్లో చాలానే మన మనసు దోచాయి. అవేంటో చూద్దామా?

నిర్జీవమైన, కళ తప్పిన చర్మం ఏం బాగుంటుంది? దానికి పైపైన ఎన్ని మెరుగులద్దినా ఏదో లోటు కనిపిస్తూనే ఉంటుంది. ఇది అర్థం చేసుకున్న అమ్మాయిలు ఈ ఏడాది స్కిన్కేర్ రొటీన్కి ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. అయితే వీరిలో కూడా ఎవరిని ఆకర్షించారో తెలుసా? కొరియన్ ఉత్పత్తులు. అంతేకాదు, ఒకదాని తరవాత ఒకటి రాస్తూ పోయే వరుస ఉత్పత్తులను కాదని తక్కువలో ఎక్కువ ప్రయోజనం అందేలా జాగ్రత్తపడ్డారు. అందంగా కనిపిస్తే చాలు అనుకోలేదండోయ్... జంతువులకు హాని కలిగించొద్దు, అతిగా రసాయనాలు వాడొద్దు అనుకున్నారు. అందుకే ఎక్కువగా ఆర్గానిక్, వీగన్ ఉత్పత్తులనే ఎంపిక చేశారు. ఫలానా సంస్థ మంచిది... అందరూ దీనిని వాడుతున్నారు. లాంటివేమీ పట్టించు కోలేదు. 'నా చర్మానికి ఏం కావాలి' అనేదే చూసుకున్నారు. ముఖ్యంగా వృద్ధాప్యఛాయలు దరిచేర కుండా ఏవో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నదానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. మేకప్ విషయంలోనూ ఈ ప్రభావం కనిపిస్తుంది. దానిలోనూ బోలెడు ట్రెండయ్యాయి.




**గ్లాస్ స్కిన్ ...** మేకప్ వేసుకున్నా కనిపించొద్దు. ఆరోగ్యంగా మెరుస్తున్న చర్మంలాగే అనిపించాలి అనుకున్న వారంతా మనసు పడింది దీనిపైనే పెళ్లికూతుళ్లతోపాటు ఆలియాభట్ సహా ఎంతోమంది తారలూ దీన్ని ప్రయత్నించినవారే. సీరమ్, మాయిశ్చరైజర్లతో చర్మానికి తేమను అందించాక, లైట్వెయిట్ ఫౌండేషన్ రాయాలి. చివరగా కాస్త హైలైట్ చేయడమే! సహజంగా మెరిసిపోతున్నట్లు కనిపించడంతో ప్రపంచవ్యాప్తంగా చాలామంది ప్రయత్నించారు.



**ఎరుపే కావాలి ...** మినిమల్ మేకప్ మంత్రం పఠించినా... పెదవుల విషయానికి వచ్చేసరికి దాన్ని పక్కన పెట్టేశారు. ముదురు రంగులకే ఓటేశారు ఎక్కువ శాతం అమ్మాయిలు. ఎలాగూ మేకప్ లేని లుక్కే కదా... అది మరింత హైలైట్ అవ్వాలంటే లిప్ స్టిక్ అయినా బోల్డ్ ఉండాలి అనుకున్నారట. అందుకే డార్క్ రంగులు దానిలోనూ వివిధ షేడ్లలో రెడ్కే ప్రాధాన్యమిచ్చారు. మొత్తం మేకప్‌కి లిపిస్టిక్ చాలు అంటూ ఇన్‌ఫ్లుయెన్సర్లు చేసిన వీడియోలు అమ్మాయిలను ఆకర్షించాయి. బ్లష్, ఐషాడో, కాంటరింగ్లకీ వాడొచ్చు... ఇది మోనోక్రోమ్ మేకప్ అనడంతో 'రెడ్' కాస్తా వైరలైంది.





**కళ్లకు లేత రంగులు ...** గతంలో బోల్డ్, స్మోకీ ఐ మేకప్కు ప్రాధాన్యముండేది. ఈసారి వాటన్నింటికీ విరామం చెప్పేసి లేత రంగులకే ప్రాధాన్యమిచ్చారు. రెప్పలకు సాఫ్ట్, న్యూడ్ రంగులు... రెప్పలపై సన్నని ఐ లైనర్ అంతే! ప్రత్యేకత కావాలంటే కాస్త షిమ్మర్ అద్దడమే. తాజా లుక్ని తెచ్చిపెడుతూ ఏ సందర్భానికైనా సరిపోయిందీ లుక్. ఇంకేం సాఫ్ట్ ఐ మేకప్, సన్ కిస్ ఐస్ అంటూ యువత దీన్ని అనుసరించింది.



**కెంపులద్దిన బుగ్గలు ...** సిగ్గు మొగ్గలేసినా, కాస్త ఎండపొడ తగిలినా అమ్మాయిల బుగ్గలు ఎరుపెక్కుతాయి కదూ! అప్పుడొచ్చె అందమే వేరు. అందుకే మేకప్ వేయని అమ్మాయి లైనా ప్రత్యే కంగా కనిపించాలి అనుకున్నప్పుడు బుగ్గలకు కాస్త బ్లష్ని అద్దుతారు. ఈసారి వీళ్లని ఆకర్షించిందేంటో తెలుసా? గులాబీ రంగు... లిక్విడ్, పౌడర్ బ్రషర్స్‌ని కలిపి మరీ ఈ రంగు సృష్టించారట. కనుబొమలూ సన్నగా విల్లులా ఉన్నవి. కాదు... సహజం గా ఒత్తుగా ఉండేవాటినే మెచ్చారు. మస్కారా లేని కనురెప్పల్నే ఇష్టపడ్డారు. □

## డబ్బు వేస్ట్ చేస్తున్నారా ?

**అందం, ఆరోగ్యం, ఫిటినెస్, అనుబంధాలు..** ఇలా చాలా విషయాల్లో పాశ్చాత్య దేశాల సంస్కృతులను ట్రెండ్స్‌గా పాటిస్తున్న రోజులివి. ఆర్థిక విషయాలూ ఇందుకు మినహాయింపు కాదు. అయితే వీటి వల్ల ప్రయోజనాలే కాదు.. పలు నష్టాలు ఉన్నాయంటోంది ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లుయెన్సర్ నేహా నగర్, ముఖ్యంగా డబ్బు విషయంలో ఆయా దేశాల వారు పాటించే అలవాట్లను ఫాలో అవడం వల్ల ఆదాయానికి మించి ఖర్చులు పెరిగే ప్రమాదమే ఎక్కువ. అందుకే వీటిపై అవగాహన కల్పిస్తూ ఇటీవలే ఆమె పోస్ట్ చేసిన ఓ ఇన్‌స్టా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అవసరమను కుంటేనే..!మారుతోన్న కాలానికి తగ్గట్టుగా జీవనశైలిలో కూడా పలు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రయోజనాలే చాలామంది షాపింగ్‌లకు అధిక ప్రాధాన్య మిస్తున్నారు. ట్రెండ్ పేరుతో అవసరం ఉన్నా. లేకపోయినా.. ఆయా దుస్తులు, యాక్సెసరీస్పై ఎక్కువ డబ్బు వెచ్చిస్తున్నారు. అలాగే ఇతర దేశస్థులు వాడే కిచెన్ ఆర్గనైజర్లు ఆయా వీడియోలు, ఫొటోల్లో చూసి తమకూ వీటి అవసరం ఉంటుందని కొనేస్తుంటారు. నిజానికి వీటి వల్ల ఇంట్లో, వార్డ్రోబ్‌లలో స్థలం వృదా అవడంతో పాటు ఆయా ప్రదేశాలు చిందరవందరగా కనిపిస్తాయి. అంతకన్నా ముఖ్యంగా ఇవి కొనడానికి వేల కొద్దీ డబ్బు వృథా! కాబట్టి ఇక్కడ ఆకర్షణ కంటే అవసరానికే ఎక్కువ ప్రాధాన్య మివ్వమంటోంది నేహా. ఇంటికి బాగా అవసరమున్న వాటిని.. అది కూడా ఇంట్లో ఉన్న వాటిని బట్టి కొనడం మేలని చెబుతోందామె. అనవసర ఖర్చులు తగ్గుతాయంటోంది. □



**సొంతంగా తయారు చేసి...** సృజనాత్మకంగా గృహోపకరణాలు, సబ్బులు, కొవ్వొత్తులు అంటూ పలు ఉత్పత్తుల తయారీ తెలిసున్నా కూడా ఆన్లైన్ విక్రయాలతో వ్యాపారవేత్తలుగా మారొచ్చు. ప్రస్తుతకాలంలో దీన్ని లీదీ కెరియర్గా మార్చుకున్న మహిళలెందరో స్వీయశక్తితో ఎదుగుతున్నారు. చదువుకున్నప్పుడు అభిరుచిగా ఉండే చిత్రకళ, గ్రీటింగ్స్ తయారీ వంటివి కూడా ఉపాధి అవకాశాలే. మనసుకూ తృప్తినిస్తాయి. సమయం కూడా చేతిలోనే ఉంటుంది. అలాగే మీరు పాకశాస్త్ర నిపుణులే కానక్కర్లేదు. మీ ప్రాంత రుచులను చెప్పగలిగే నైపుణ్యం ఉంటే చాలు. యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి అందులో వంటల వీడియోలు, పోషక విలువలు వంటివన్నీ చెప్పొచ్చు. భాషలో స్పష్టత ఉంటే చాలు.

## ఇంటి నుంచే చేయొచ్చు !



పాపను స్కూల్లో చేర్చిన పృటి నుంచి రాణి కు ఇంట్లో బోర్ కొడు తోంది. పెళ్లికాక ముందు తమ చేసిన ఉద్యోగంలోకి తిరిగి వెళ్లాలనుకున్నా అవకాశాలు దొరకలేదు. ఇక ఇంటి నుంచే ఏదైనాచేయాలనుకుంటోంది. సామర్థం, నైపుణ్యాలుసహా ఏ రంగంలో ఆసక్తి ఉందో స్వీయపరిశీలనతో గుర్తించగలిగితే దాంతోనే స్వీయ ఉపాధి పొందొచ్చు. అలాగే ఇంటి నుంచే పనిచేసే అవకాశాలను అందించడానికి ఆయా సంస్థలు కూడా ముందుకొస్తున్నాయి. మరి కెరియర్ నిపుణుల సలహా ఏంటో కూడా చూద్దాం. నాలెడ్జ్, అను భవాలు, పాషన్ సహా మనసుకు నచ్చినవాటిని గ్లోబల్ ఆడియన్స్ తో పంచుకోవాలంటే ఈ వేదిక చక్కగా ఉపయోగపడుతుంది. గృహిణి లేదా వర్క్ గ్యాప్ తీసుకున్న వారెవరైనా కూడా ఇందులో తమ సృజనాత్మకతను ప్రదర్శించొచ్చు. ఏదైనా రాయాలనే ఆలోచన ఉండీ, సమయంలేనివారికి ఈ వేదిక ఉపయోగపడుతుంది.


**పాఠాలు చెప్పి...** ప్రస్తుతం సామాజికమాధ్యమాల్లో తమకు తెలిసిన రంగంలో శిక్షణతరగతులు నిర్వహించడం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ కెరియర్పై ఆసక్తి ఉంటే ఆన్లైన్ ట్యూటరింగ్ ప్రారంభించొచ్చు. ఏ సబ్జెక్టు ఎంచుకున్నారో అందులో ముందుగా పూర్తి నైపుణ్యాలను సాధించాలి. బోధనారంగంలో ఆసక్తి ఉన్నవారికి ఇదొక అద్భుతమైన వేదిక కంప్యూటర్తోపాటు ప్రాథమిక వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలను పెంచుకోవాలి. అలాగే నాట్యం, సంగీతం అంటూ ఏది తెలిసినా దాన్ని ఇతరులకు నేర్పించగలిగితే చాలు. □

## రంగ వల్లి



టి.యస్. దమయంతి
సనత్‌నగర్

20 నుండి 20 సరిచుక్క




19 చుక్కలు
5 వరుసలు
5 వరకు
సరిచుక్క



ఎం. ధనలక్ష్మి, కల్లూరుపల్లి , నెల్లూరు



15 చుక్కలు
8 వచ్చే వరకు
మధ్య చుక్క



జె. శివాని,
హైదరాబాద్

### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.e mail: cheli@vaartha.com

Government of India

# భారతదేశ ఆర్థిక వృద్ధి ఇంజిన్‌గా ఆంధ్రప్రదేశ్




రూ॥ 2 లక్షల కోట్ల పైగా విలువైన

ఇంధనం, రైల్వే, రోడ్లు, ఫార్మాస్యూటికల్స్ & ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు దేశానికి అంకితం చేయనున్న

గౌరవ భారత ప్రధాన మంత్రి

## శ్రీ నరేంద్ర మోదీ

బుధవారం, 8 జనవరి, 2025 | సా. గం॥ 17:30 | విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

### శంకుస్థాపన

ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్, పూడిమడక
ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణానికి కేంద్రంగా ఏర్పరుచుకుంటూ, సుస్థిర పరిశ్రమల వృద్ధిని ప్రోత్సహించడం

సౌత్ కోస్ట్ రైల్వే (ఎస్‌సీఓఆర్) ప్రధాన కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాలకు కేంద్రీకృత పరిపాలనతో మెరుగైన రైల్వే ఇన్‌ఫ్రా

రైల్వే లైన్ల డబ్లింగ్ - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 465 కి.మీ.
రైల్వే లైన్ల నిర్మాణం - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 48 కి.మీ.
రోడ్డు విస్తరణ 2-లేన్ & 4-లేన్ - 7 ప్రాజెక్ట్‌లు - మొత్తం 294 కి.మీ.
గ్రీన్‌ఫీల్డ్ బైపాస్ నిర్మాణం - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 26 కి.మీ.
ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ అనుసంధానానికి ప్రోత్సాహం

నక్కపల్లి, అనకాపల్లి వద్ద బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధి
సరసమైన, అధిక నాణ్యత గల మందులను అందించడం మరియు ఈ రంగంలో భారతదేశాన్ని స్వావలంబనగా మార్చడం

కృష్ణపట్నం ఇండస్ట్రియల్ ఏరియా - క్రిస్ సిటీ
ఉపాధి అవకాశాలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం

### ప్రారంభోత్సవం

రోడ్డు విస్తరణ 2-లేన్ & 4-లేన్ - 5 ప్రాజెక్ట్‌లు - మొత్తం 210 కి.మీ.
గ్రీన్‌ఫీల్డ్ బైపాస్ నిర్మాణం - 2 ప్రాజెక్ట్‌లు - మొత్తం 24 కి.మీ.

### దేశానికి అంకితం

రైల్వే లైన్ల డబ్లింగ్ - 3 ప్రాజెక్ట్‌లు - మొత్తం 323 కి.మీ.

బలమైన ప్రాంతీయ అనుసంధానం | సామాజిక ఆర్థిక అభివృద్ధి పెంపొందించడం | యువతకు ఉపాధి కల్పన

### గౌరవప్రదమైన వీరి సమక్షంలో

**శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్**
గవర్నర్, ఆంధ్రప్రదేశ్

**శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు**
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ కె. పవన్ కళ్యాణ్**
ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

**శ్రీ నితిన్ జైరామ్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి

**శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా**
కేంద్ర రసాయనాలు, ఎరువులు, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

**శ్రీ మనోహర్ లాల్**
కేంద్ర విద్యుత్, హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రి

**శ్రీ పీయూష్ గోయల్**
కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి

**శ్రీ ప్రహ్లాద్ జోషి**
కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రి

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, సమాచార, బ్రాడ్‌కాస్టింగ్, ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

**డా. చంద్ర శేఖర్ పెమ్మసాని**
కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార ప్రసారాల శాఖ సహాయ మంత్రి

**శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ**
కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి

DD NEWS DD న్యూస్ లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.